దిక్రైమ్ న్యూస్

Crime News

తెలుగు దినపత్రిక

గురువారం, ఏప్రిల్ 17, 2025 | సంపుటి - 20 | సంచిక 195 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


# వక్ఫ్ రాజ్యాంగ బద్దతపై సుప్రీం విచారణ

**స్టే ఇవ్వడానికి సుప్రీం ధర్మాసనం నిరాకరణ**

**విచారణ నేటికి వాయిదా వేసిన ధర్మాసనం**

న్యూఢిల్లీ : వక్ఫ్ సవరణ చట్టం-2025 రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్లపై బుధవారం విచారణ జరిగింది. వక్ఫ్ చట్టంపై స్టే విధించేందుకు సుప్రీం నిరాకరించింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ముగ్గురుసభ్యుల ధర్మాసనం వాటిని విచారించింది. వక్ఫ్ చట్టరూపాన్ని ఆర్టికల్ 26 నిరోధించదని, ఆ రాజ్యాంగ నిబంధన సార్వత్రికమైందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. అందరికీ వర్తించే ఈ నిబంధన లౌకికమైన స్వభావాన్ని కలిగిఉందని చెప్పింది. అలాగే కేంద్రానికి పలు ప్రశ్నలు సంధించింది. ఈ మేరకు నోటీసులు జారీ చేసింది. వందల ఏళ్లనాటి ఆస్తులకు పత్రాలు ఎక్కడి నుంచి వస్తాయని ప్రశ్నించింది. వక్ఫ్ చట్టంపై ఆందోళనల్లో హింస చోటుచేసుకోవడం 2లో

## వర్సిటీ భూములపై

కంచగచ్చబౌలి భూములపై సుప్రీంసీరియస్

# సర్కార్‌కు ఎదురుదెబ్బ

**సుప్రీం మార్గదర్శకాలు విస్మరించి చెట్ల నరికివేతపై ఆగ్రహం**

**ఆ భూముల్లోనే తాత్కాలిక జైలు నిర్మించి అధికారులను వేస్తాం**

**నాలుగు వారాల్లో పునరుద్ధరణ నివేదిక సమర్పించాలని ఆదేశం**

**స్టేటస్‌కో కొనసాగుతుందని వెల్లడి...విచారణ మే 15కు వాయిదా**



న్యూఢిల్లీ : కంచ గచ్చిబౌలి భూముల అంశంపై సుప్రీంకోర్టులో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. చెట్ల నరికివేతపై రేవంత్ సర్కార్‌పై సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. చెట్లు కొట్టేసే ముందు అనుమతులు తీసుకున్నారో లేదో స్పష్టంగా చెప్పాలని జస్టిస్ బీఆర్ గవాయి నిలదీశారు. సీఎస్‌ను కాపాడాలని అనుకుంటే.. వంద ఎకరాలను ఎలా పునరుద్ధిస్తారో చెప్పాలని అన్నారు. దీనిపై నాలుగు వారాల్లో ప్రణాళిక సిద్ధం చేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి విచారణను మే 15వ తేదీకి వాయిదా వేశారు. అప్పటి వరకు స్టేటస్ కో కొనసాగుతుందని అన్నారు. కంచ గచ్చిబౌలి భూముల అంశంపై జస్టిస్ బీఆర్ గవాయి నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా చెట్లు కొట్టివేసే ముందు అనుమతులు తీసుకున్నారో లేదో స్పష్టంగా చెప్పాలని జస్టిస్ బీఆర్ గవాయి ప్రశ్నించారు. దీనికి ప్రభుత్వ తరపున లాయర్ స్పందిస్తూ జామాయిల్ తరహా చెట్లు-, పొదలను అనుమతి తీసుకునే తొలగించామని తెలిపారు. అందుకు చెట్ల నరికివేతపై సమర్థించుకోవద్దని జస్టిస్ బీఆర్ గవాయి ఆగ్రహం వ్యక్తం చేశారు. 1996లో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం అనుమతులు తీసుకున్నారో లేదో చెప్పాలన్నారు. వారంతపు సెలవుల్లో మూడు రోజుల్లో చెట్లు కొట్టాల్సిన తొందర ఎందుకొచ్చి ందని ప్రశ్నించారు. మీరు చెట్లు కొట్టడం వల్ల అక్కడ జంతువుల మీద కుక్కలు దాడి చేస్తున్నాయని.. పర్యావరణ పరిరక్షణలో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అవసరమైతే 2400 ఎకరాల్లో ఒక్క చెట్టు కూడా కొట్టకుండా ఆదేశాలివ్వాల్సి వస్తుందని తెలిపారు. మిగతా 2లో



## గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్ జ్యూరీ సమావేశం

**ఛైర్‌పర్సన్‌గా జయసుధ నియామకం**

**వ్యక్తిగత క్యాటగిరిలో 1172 నామినేషన్స్**

**ఈ నెల 21 నుండి స్క్రీనింగ్ చేయనున్న జ్యూరీ సభ్యులు.**

హైదరాబాద్, ఏప్రిల్ 16: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్‌ంకు అందిన నామినేషన్లను నిష్పక్షపాతంగా పరిశీలించాలని జ్యూరీ సభ్యులకు ఎఫ్ డి సి ఛైర్మన్ దిల్ రాజు కోరారు. బుధవారం ఎఫ్ డి సి సమావేశ మందిరంలో జ్యూరీ ఛైర్మన్ సినీనటి జయసుధ అధ్యక్షతన గద్దర్ అవార్డ్స్ జ్యూరీ సమావేశం జరిగింది. ప్రభుత్వం అప్పగించిన బాధ్యతను ఛాలెంజ్ గా తీసుకుని ఈ ఎంపిక ప్రక్రియను పూర్తి చేయ నున్న ట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఎఫ్ డి సి ఛైర్మన్ దిల్ రాజు మాట్లాడుతూ తెలుగు చలనచిత్ర రంగానికి జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చే విధంగా వ్యవహరించాలని జ్యూరీ సభ్యులను కోరారు. జ్యూరిలో నిష్ణాతులైన వారిని ప్రభుత్వం నియమించినట్లు తెలిపారు. 14 ఏండ్ల తర్వాత ప్రభుత్వం చలన చిత్ర అవార్డ్స్ ను ఇస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా చలన చిత్ర అవార్డ్స్ కు ఇంత స్పందన రాలేదని చెప్పారు. మిగతా 2లో

## ఉర్దూ దేశీయ భాషే

**దానిని తిరస్కరించే అధికారం లేదు**

**ఓ కేసులో సుప్రీం కోర్టు స్పష్టీకరణ**

2

న్యూఢిల్లీ : సైన్‌బోర్డులకు ఉర్దూ భాషను వాడడాన్ని సుప్రీంకోర్టు సమర్థించింది. మహారాష్ట్రలోని ఓ మున్సిపల్ కౌన్సిల్‌కు ఉర్దూ భాషలో రాసిన సైన్ బోర్డు ఉండడాన్ని కోర్టు అంగీకరించింది. జస్టిస్ సుధాన్షు దూలియా, కే వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు కీలక తీర్పు ఇచ్చింది.



# చురుకుగా ధాన్యం కొనుగోళ్లు

**ఊపిరిపీల్చుకుంటున్న రైతులు**

**జిల్లాల్లో పక్కాగా ధాన్యం సేకరణ**

హైదరాబాద్ : ధాన్యం కొనుగోళ్లపై విపక్ష బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని రాష్ట్రప్రభుత్వం తిప్పికొట్టడమే గాకుండా గణాంకాలతో ధాన్యం సేకరణపై స్పష్టతను ఇచ్చింది. గతంలో లాగా ప్రచార హడావిడి చేయడం లేదు. కెసిఆర్ హయాంలో ఊరూరా కొనుగోళ్లు అంటూ ఊదరగొట్టినా కొనుగోళ్లు అంతంతమాత్రమే. ఈ నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టతను ఇచ్చారు. పౌరసరఫరాలశాఖ ధాన్యం సేకరణ దిశగా చురుకుగా ఏర్పాట్లు మొదలుపెట్టింది. గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రారంభిస్తున్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో రంగం సిద్ధం చేశారు. గతంలో కెసిఆర్ పాలర పాలనలో కేంద్రంతో వివాదం ఏర్పడడంతో పాటు కొనుగోళ్ల వ్యవహారమంతా గందరగో ళంగా మారడంతో ధాన్యం రైతులు తీవ్ర అయోమ యానికి గురయ్యారు. ఎట్టకేలకు రేవంత్ ప్రభుత్వం కొనుగోళ్లను ప్రారంభించామని 2లో



2

## అక్రమ వసలదారులకు ట్రంప్ బంపర్ ఆఫర్

**స్వీయ బిష్కరణ పథకం అందచేస్తామని ప్రకటన**

**విమాన ఖర్చులతో పాటు, దారి బత్తెం ఇస్తామని వెల్లడి**

వాషింగ్టన్ : అక్రమ వలసదారులను దేశం నుంచి పంపించేందుకు ఇన్నాళ్లూ కఠిన నిబంధనలు అమలు చేస్తూ వచ్చిన అమెరికా ప్రభుత్వం.. తాజాగా వారికి ఓ బంపర్‌ఆఫర్ ఇచ్చింది. ఎవరైతే స్వచ్ఛందంగా అమెరికా వీడి తమ స్వదేశానికి వెళ్లిపోతారో.. వారికి విమాన టికెట్లతో పాటూ కొంత ఆర్థిక సాయం కూడా చేయబోతున్నట్లు ప్రకటించింది.

## భూ సమస్యలు లేని తెలంగాణే లక్ష్యంగా భూభారతి

**నేటి నుంచి పైలట్ మండలాల్లో రెవెన్యూ సదస్సులు**

**ప్రత్యేక ఫార్మాట్‌లో దరఖాస్తు**

**మద్దూర్ మండలంలో ప్రారంభించనున్న**

**రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



హైదరాబాద్ : భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా భూభారతి చట్టాన్నితీసుకు వచ్చామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసం బంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టం ప్రయోజనాలు సామాన్య ప్రజలకు చేరినప్పుడే దానికి సార్ధకత ఏర్పడుతుం దన్నారు. భూభారతి అవగా హన సదస్సులపై గురువారం నాడు ఈ సందర్భంగా మంత్రి సమీక్షించారు. 2లో



# రాష్ట్రాన్ని నిలబెట్టండి.. దేశం నిలబడుతుంది

**ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ప్రత్యేక దృష్టి సారించండి**

**గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల అప్పుల కుప్ప**

**అమరావతి, పోలవరం, బనకచర్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్**

**16వ ఆర్థిక సంఘం ప్రతినిధులతో చంద్రబాబు భేటీ**

అమరావతి : రాష్ట్ర పునర్నిర్మాణా నికి అండగా నిలవాలని 16వ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్, సభ్యులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. ఈరోజు చేసే ప్రతి సాయం అది భారత్‌ను నిలబెడుతుందని అన్నారు. రాష్ట్రాన్ని ప్రత్యేకంగా చూసి ఆర్థిక సాయం అందించాలని... స్వర్ణాంధ్ర 2047 ప్రణాళికకు ఊతం ఇవ్వాలన్నారు. బుధవారం సచివాలయంలో ఆర్థిక సంఘం సభ్యులతో సీఎం సమావేశ మయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యటనకు వచ్చిన 16వ ఆర్థిక సంఘం అధికారులకు సచివాలయం మొదటి బ్లాక్ వద్ద సీఎం చంద్రబాబు స్వయంగా స్వాగతం పలికారు. ఇక, సచివాలయంలోని మొదటి బ్లాక్ లో ప్రభుత్వం ఏర్పాటు- చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను ఆర్థిక సంఘం ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించారు. రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు లాంటి అంశాలపై ఎగ్జిబిషన్ ఏర్పాటు- చేశారు. 2లో

# కూలిస్తే కూలిపోయే ప్రభుత్వం కాదు



**మోడీకి భూములపై తప్పడు సమాచారం**

**స్మితా సబర్వాల్ వ్యవహారంపై చట్టప్రకాం వెళతాం: శ్రీధర్ బాబు**

హైదరాబాద్ : కూలిస్తే కూలిపోయే ప్రభుత్వం కాదని, మోడీకి భూములపై తప్పుడు సమాచారం ఇచ్చారని, స్మితా సబర్వాల్ వ్యవహారంపై చట్టప్రకాం వెళతామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో సుప్రీంకోర్టు ఆదేశాలను తప్పకుండా పాటిస్తామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. కంచ గచ్చిబౌలి భూములు ప్రభుత్వానివేనని సుప్రీంకోర్టే చెప్పిందన్నారు. గతంలోనే తాము సుప్రీం ఆదేశాలకు కట్టుబడి ఉంటామని చెప్పామన్నారు. అయితే ఈ విషయంలో విపక్ష బిఆర్ఎస్, బిజెపిలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని అన్నారు. బుధవారం ఆయన మీడియా తో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. రాష్ట్ర భాజపా నేతలు ఇచ్చిన తప్పుడు సమాచారంతోనే ఈ భూములపై ప్రధాని మోదీ మాట్లాడారు. 2లో

# వర్సిటీ భూములపై సర్కార్‌కు చెంపదెబ్బ

సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఊరుకోమని జస్టిస్ గవాయి హెచ్చరించారు. భూముల మార్టిగేజ్‌తో తమకు సంబంధం లేదని.. చెట్ల నరికివేత గురించే తాము మాట్లాడుతున్నామని చెప్పారు. కంచ గచ్చిబౌలిలో అడవులు లేవని వాదిస్తే.. అదే ప్రాంతంలో జైలు కట్టి అందులోనే అధికారులను పెట్టాల్సి ఉంటుందని జస్టిస్ బీఆర్ గవాయి హెచ్చరించారు. చెట్లు కొట్టేసే ముందు అనుమతి ఉందా లేదా అన్నదే ముఖ్యమని తెలిపారు. అనుమతులు లేకుండా చెట్లు- కొట్టేసినందుకు సీఎస్ సహా అధికారులు జైలుకు వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించారు. సీఎస్‌ను కాపాడాలనుకుంటే.. వంద ఎకరాలను ఎలా పునరుద్ధిస్తారో చెప్పాలన్నారు. పునరుద్ధరణ ఎలా చేస్తారు? ఎంతకాలంలో చేస్తారు? జంతు జాలాన్ని ఎలా సంరక్షిస్తారో స్పష్టంగా చెప్పాలని ఆదేశించారు. దీనిపై నాలుగు వారాల్లో ప్రణాళిక ఫైల్ చేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణలో వాల్టా చట్టం అమలులో ఉందని, దాని ప్రకారం స్వయం అనుమతులుగా ప్రభుత్వం వ్యవహరించిందని అమికస్ క్యూరీ సుప్రీంకు వివరించారు. పర్యావరణాన్ని కాపాడటానికి మేము ఇక్కడ ఉన్నాం. అధికారుల అనుమతి లేకుండా ఎన్ని చెట్లను నరికివేశారో అనే ఆందోళన మాత్రమే ఉంది. చెట్లను ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలి. మేము బుల్డోజర్ ఉనికి, 100 ఎకరాల అడవిని తొలగించడం గురించి మాత్రమే ఆందోళన చెందుతున్నాం. మీరు నిర్మించాలనుకుంటే, మీరు అనుమతులు తీసుకొని ఉండాలి అని జస్టిస్ అన్నారు. 2004 నుంచి ఈ భూముల వ్యవహారం, కోర్టుల్లో ఉన్న పరిస్థితి, తర్వాత చుట్టుపక్కల జరిగిన అభివృద్ధి, ఐటి పార్కు, ఇతర ప్రాజెక్టులకు సంబంధించిన వివారలను కోర్టుకు చెప్పారు. అయితే వంద ఎకరాల్లో జరిగిన నష్టాన్ని ఎలా పూడ్చాలన్న విషయం పైనే మేము దృష్టి సారించాలని అంటున్నామని జస్టిస్ గవాయ్ అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ఏమైనా చేస్తాం.ఆ భూముల్లో ఉన్న జంతుజాలాన్ని ఎలా సంరక్షిస్తారో చెప్పాల న్నారు. ఆర్టికల్ 142 కింద పర్యావరణ పరిరక్షణ కోసం ఏమైనా చేస్తాం. పునరుద్ధ రణను అడ్డుకునే ప్రయత్నం చేస్తే, మీ అధికారులను తాత్కాలికంగా జైలుకు పంపిస్తాం అని కఠినంగానే అన్నారు. 100 ఎకరాల్లో జరిగిన నష్టం కారణంగా ప్రభావితమైన వన్యప్రాణులను రక్షించేందుకు అవసరమైన తక్షణ చర్యలను పరిశీలించి, అమలులోకి తీసుకురావాలని తెలంగాణ వన్యప్రాణి సంరక్షణాధికారిని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. పునరుద్ధరణ ఎలా చేస్తారు, ఎంత కాలంలో చేస్తారు, జంతు జలాన్ని ఎలా సంరక్షిస్తారో స్పష్టంగా చెప్పాలని తెలంగాణ ప్రభుత్వాన్ని సుప్రీం ఆదేశించింది. ప్రణాళిక ఫైల్ చేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది ధర్మాసనం. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో స్టేటస్ కో కొనసాగించాలని ఆదేశాల్లో పేర్కొంది. తదుపరి విచారణను మే 15కు సుప్రీం కోర్టు వాయిదా వేసింది.

# వక్ఫ్ రాజ్యాంగ బద్ధతపై సుప్రీం విచారణ

బాధాకరమని వ్యాఖ్యానించింది. పిటిషనర్ల తరపు న్యాయవాది కపిల్ సిబల్ అత్యున్నత న్యాయస్థానంలో వాదనలు వినిపించారు. ఈ చట్టం జాతీయస్థాయి పరిణామాలను కలిగి ఉందని, ఈ పిటిషన్లను హైకోర్టుకు రిఫర్ చేయొద్దని మరో సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ కోరారు. వక్ఫ్ బై యూజర్ అనేది ఎప్పటినుంచో అమల్లో ఉన్న పద్ధతి అని మరో న్యాయవాది హుజేఫా అహ్మదీ వెల్లడించారు. మరోపక్క.. ప్రభుత్వం ఏర్పాటు- చేసిన సంయుక్త పార్లమెంటరీ కమిటీ వక్ఫ్ బిల్లుపై విస్తృత చర్చ జరిపిందని కేంద్రం కోర్టుకు వెల్లడించింది. అనంతరం కోర్టు విచారణను రేపటికి వాయిదా వేసింది. ఇటీవల పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం ఏప్రిల్ 8 నుంచి అమల్లోకి వచ్చింది. ఇటీవల మోదీ సర్కారు ఆమోదించిన వక్ఫ్ బిల్లు చట్టభద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ల పై సుప్రీం కోర్టు విచారణ ప్రారంభించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ విచారణ చేపట్టింది. వక్ఫ్ బిల్లు చట్టభద్ధతను సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో 10 పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లు దాఖలు చేసిన వారిలో ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ, కాంగ్రెస్ ఎంపీ మహమ్మద్ జావేద్, టీఎంసి ఎంపీ మహువా మొయిత్ర, ఎస్పీ ఎంపీ జియా ఉర్ రెహమాన్, అర్జేడి ఎంపీ మనోజ్ కుమార్ ఝు, ఆప్ ఎమ్మెల్యే అమనాతుల్లా ఖాన్, మణిపూర్ ఎమ్మెల్యే షేక్ నూరుల్ హాసన్, వైసీపీ, డిఎంకె, టీవికే అధినేత విజయ్, సిపిఐ సహా కొన్ని ముస్లిం సంఘాలు ఉన్నాయి. ఇక, పిటీషనర్ల తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ వాదనలు వినిపించారు. మరోవైపు వక్ఫ్ బోర్డు సవరణ చట్టంను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ల విచారణకు ముందు తమ వాదనలు కూడా వినాలని పలు రాష్ట్రాలు సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశాయి. పిటిషన్లు దాఖలు చేసిన రాష్ట్రాల్లో అస్సాం, రాజస్థాన్, ఛత్తీస్‌ఘఢ్, ఉత్తరాఖండ్, హర్యానా, మహారాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయి. వీరంతా ఈ చట్టాన్ని సమర్థిస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇక, కపిల్ సిబాల్ వాదనల ప్రకారం పార్లమెంటు చట్టం ద్వారా మత విశ్వాసంలో కీలకమైన అంతర్భాగ అంశాలలో తలదూర్చారని కపిల్ సిబాల్ అత్యున్నత న్యాయంస్థానం ముందుకు తీసుకెళ్లారు. ఆర్టికల్ 25, 26లకు వ్యతిరేకంగా వక్ఫ్ సవరణ చట్టం ఉందని కపిల్ సిబాల్ అన్నారు.

# అక్రమ వసలదారులకు ట్రంప్ బంపర్ ఆఫర్



ఈ మేరకు ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఓ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. అమెరికా నుంచి బయటికి పంపించడంపై దృష్టి సారించినట్లు చెప్పారు. అమెరికాలోని వలసదారులపై డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ దేశం విడిచివెళ్లేవారికి విమాన ఛార్జీలు, స్టైఫండ్‌ను అందిస్తున్నట్లు- చెప్పారు. ఈ సందర్భంగా యాంకర్ ట్రంప్‌కు ఓ వీడియో చూపించారు. ఓ వ్యక్తి 20 ఏళ్ల క్రితం చట్టవిరుద్ధంగా అమెరికాకు వచ్చాడని, ప్రస్తుతం అతికి పిల్లలు కూడా ఉన్నారని ఆ వీడియో సారాంశం. తాను ఓటు వేయలేకపోయినా, తాను ట్రంప్‌కు మద్ధతు ఇచ్చేవాడినని ఆ వ్యక్తి తెలిపారు. ఈ వీడియో చూసిన ట్రంప్.. ఇలాంటి వ్యక్తిని తమ దేశంలో ఉంచుకోవాలని అనుకున్నట్లు- చెప్పారు. ఇలాంటి వారి వల్ల ఎలాంటి ప్రమాదం ఉండదని కూడా చెప్పారు. వలసదారులను దేశం నుంచి పంపించడమే తమ ప్రథమ లక్ష్యమని, అయితే వారు ఉండడానికి అర్హులని తేలితే.. తిరిగి వెనక్కి తీసుకురావడానికి కూడా అనుమతి ఇస్తామని హామీ ఇచ్చారు. స్వీయ బహిష్కరణకు తుది ఉత్తర్వులు పొంది కూడా 30 రోజులు దాటి అమెరికాలో నివసిస్తున్న వారికి రోజుకు 998 డాలర్లు జరిమానాగా విధిస్తామని అమెరికా ప్రభుత్వం హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా స్వీయ బహిష్కరణ వల్ల కలిగే ప్రయోజనాలను అధికారులు వివరించారు. స్వతహాగా దేశాన్ని విడిచిపెట్టి వెళ్లడం వెళ్లాలనేకునే వారికి సాయం అందిస్తామని చెప్పారు. తమ దేశాలకు వెళ్లే క్రమంలో చార్జీలను భరించలేకపోతే.. సబ్సిడీ విమాన సర్వీసుకు కూడా అర్హులవుతారని అధికారులు పేర్కొన్నారు.

# తెలంగాణలో రాగల మూడ్రోజులు వర్షాలు

### ఈదురుగాలులతో వానలు పడే అవకాశం

హైదరాబాద్ : తెలంగాణలో మరో మూడు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. అదే సమయంలో రాబోయే మూడురోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు పెరిగే ఛాన్స్ ఉందని చెప్పింది. జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో అక్కడక్కడ గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వానలు పడుతాయని తెలిపింది. కొన్ని జిల్లాల్లో బుధవారం ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. కొన్ని జిల్లాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్లు, మరికొన్ని జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. రానున్న రెండు రోజులు పలు జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతోపాటు- ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే సూచనలున్నాయని పేర్కొంది. రాగల మూడు రోజులు అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందంది. నైరుతి బంగాళాఖాతం, దాని పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టం నుంచి 1.5 కి.మీ.ఎత్తులో కొనసాగిన ఉపరితల ఆవర్తనం.. బలహీన పడిందని వాతావరణ కేంద్రం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపింది. బుధవారం సైతం హైదరాబాద్ మహానగరంలో ఉదయం నుంచి ఎండలు మండిపోయాయి. మధ్యాహ్నం వరకు ఇదే పరిస్థితి ఉన్న సంగతి తెలిసిందే. ఇక వాతావరణంలో తేమ శాతం బాగా తగ్గిపోయింది. ఇక నీటి ఎద్దడి సైతం ప్రజలను తీవ్ర ఇబ్బందికి గురి చేస్తోంది. గురువారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో వానలు పడే సూచనలున్నాయని చెప్పింది. శుక్రవారం భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది.

# ఉర్దూ దేశీయ భాషే

ఉర్దూ, మరాఠీ భాషకు రాజ్యాంగం ప్రకారం ఒకే రకమైన హోదా ఉన్నట్లు కోర్టు పేర్కొన్నది. కేవలం మరాఠీ మాత్రమే వాడాలన్న వాదనను సుప్రీంకోర్టు తిరస్కరించింది. వర్షతై సంజయ్ బగడే అనే వ్యక్తి దాఖలు చేసిన పిటీ-షన్‌ను కోర్టు కొట్టివేసింది. పాటూరు పట్టణంలో ఆయన మాజీ కౌన్సిలర్. పాటూరు మున్సిపల్ కౌన్సిల్ నేమ్‌బోర్డును ఉర్దూలో రాయడాన్ని ఆయన కోర్టులో సవాల్ చేశారు. ఉర్దూ భాష పుట్టింది ఇండియాలోనే అని, కానీ ఆ భాష ముస్లింలకు సొంతమైందని కోర్టు పేర్కొన్నది. హిందువులకు హిందీ భాషను, ముస్లింలకు ఉర్దూ భాషను బ్రిటీ-ష్ పాలకులు అంటగట్టారని కోర్టు తెలిపింది. అయితే ఉర్దూ భాష గురించి చర్చించే సందర్భం ఇది కాదు అని, కానీ హిందీ, ఉర్దూ భాషలు మిక్స్ అయ్యాయని, హిందీ భాష ఎక్కువ శాతం సంస్కృత భాషగా.. ఉర్దూ భాష పర్షియన్ భాషగా గుర్తింపు తెచ్చుకున్నాయని ధర్మాసనం అభిప్రాయపడింది. కానీ బ్రిటీష్ పాలకులు మతం ఆధారంగా రెండు భాషలను విభజించినట్లు అత్యున్నత న్యాయస్థానం పేర్కొన్నది. ఇప్పుడు హిందీ భాషను హిందువుల భాషగా, ఉర్దూ భాషను ముస్లింల భాషగా అర్థం చేసుకుంటున్నారని కోర్టు తెలిపంది. చాలా దయనీయమైన పరిస్థితి ఎదురైందని, వాస్తవానికి ఐకమత్యం నుంచి విభజన ఏర్పడిందని కోర్టు పేర్కొన్నది. ఉర్దూ భాషకు ఇండియాలో ఆనవాళ్లు ఉన్నాయని, ఒక మతానికి ఆ భాషను ఆపాదించలేమని కోర్టు తెలిపింది. ఉర్దూ భాషను ఓ ఏలియన్‌గా భారతీయులు చూస్తున్నారని, కానీ ఇది నిజం కాదు అని, మరాఠీ.. హిందీ భాషల తరహాలోనే ఉర్దూ భాష కూడా ఇండో-ఆర్యన్ లాంగ్వేజే అని కోర్టు తెలిపింది. ఉర్దూ భాష ఈ నేలపైనే పుట్టినట్లు కోర్టు చెప్పింది. ఆ భాష ఇక్కడే అభివృద్ధి చెంది, వర్ధిల్లినట్లు కోర్టు పేర్కొన్నది. శతాబ్ధాల నుంచి ఆ భాష మరింత పదునెక్కిందని, ఎంతో మంది కవులకు చాలా ఇష్టమైన భాషగా మారినట్లు- కోర్టు వెల్లడించింది. మహారాష్ట్ర లోకల్ అథారిటీ లాంగ్వేజ్ యాక్టు 2022 ప్రకారం ఉర్దూ భాషను వాడరాదు అని పిటీ-షనర్ కోర్టులో వాదించారు. కానీ ఆ చట్టం ప్రకారం ఉర్దూను నిషేధిత భాషగా చూడలేమని సుప్రీంకోర్టు చెప్పింది. రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్ ప్రకారం మరాఠీ, ఉర్దూ భాషలు ఒక్కటే అని కోర్టు పేర్కొన్నది.

# రాష్ట్రాన్ని నిలబెట్టండి.. దేశం నిలబడుతుంది

రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు వివరిస్తూ వీడియో ప్రదర్శించి ఆర్థిక సంఘం బృందానికి వివరించారు ఈ సందర్భంగా ప్రత్యేకంగా రాష్ట్రాన్ని ఆదుకోవాలని కోరారు. నేడు మీరు సాయం చేసి నిలబెడితే... రేపు దేశం సాధించే



విజయాల్లో కీలకంగా ఉంటామని చెప్పుకొచ్చారు. రాష్ట్ర పరిస్థితిని అర్థం చేసుకుని అండగా నిలవాలని 16వ ఆర్థిక సంఘాన్ని సీఎం కోరారు. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన 93 కేంద్ర పథకాల్లో 72 తిరిగి ప్రారంభించామని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్ర పురోగతిపై ఫోటో ఎగ్జిబిషన్‌ను ఆర్థిక సంఘం ప్రతినిధులకు వివరించారు. రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు వివరిస్తూ వీడియో ప్రదర్శన ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వాట్సాప్ గవర్నెన్స్‌కు ఆర్థిక సంఘం ప్రశంసలు కురిపించింది. దీనిపై ప్రధానికి వివరించారా అని 16 ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగారియా ఆరా తీసినట్లు తెలుస్తోంది. ఫోటో ఎగ్జిబిషన్‌లో ప్రధానంగా పోలవరం ప్రాజెక్ట్, బనకచర్ల ప్రాజెక్ట్ అంశాలను ఉంచారు. అలాగే అమరావతి నిర్మాణంపై వీడియో ప్రజంటేషన్‌ను 16వ ఆర్థిక సంఘానికి చూపించారు. ఆపై రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం ఏ విధంగా దిగజారింది, ఏ విధంగా రాష్ట్రానికి 16వ సంఘం సాయం చేయాల్సి ఉంది అనే విషయాన్ని సీఎం వివరించారు. అలాగే కేంద్రం ఇచ్చే సాయం మరింత పెంచేలా సిఫార్సులు చేయాలని కోరారు. రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలను వారికి సీఎం వివరించినట్లు తెలుస్తోంది. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, అందాల్సిన ప్రత్యేక సాయం వంటి అంశాలపై కూడా ఫైనాన్స్ కమిషన్ సభ్యులకు, చైర్మన్‌కు స్పెషన్ ప్రజంటేషన్ ఇచ్చారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అప్పులు, వడ్డీలపై 16వ ఆర్థిక సంఘానికి వివరణ ఇచ్చారు. రాష్ట్ర విభజన వల్ల వచ్చిన నష్టం.. కేంద్ర సాయంపై ప్రధానంగా సీఎం చంద్రబాబు వివరించారు... ప్రస్తుతం ఉన్న పరిస్థితిలో ఏపీని ఆర్థికంగా ఆదుకోవాల్సిన పరిస్థితిపై సీఎం చంద్రబాబు ప్రెజెంటేషన్ ఇచ్చారు.. గ్రామీణాభివృద్ధి.. పంచాయితీ రాజ్.. మున్సిపల్ శాఖలకు సంబంధించి కేంద్ర ఆర్థిక సంఘం నిధులు సిఫార్సు చేయాల్సిందిగా సీఎం కోరారు.కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం చేస్తోన్న సాయంతో కొంతముందుకు వెళుతున్నా.. గతంలో చేసిన అప్పులు, వాటికి అవుతున్న వడ్డీలతో ప్రగతి రథం ముందుకు కదలడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, అందాల్సిన ప్రత్యేక సాయం వంటి అంశాలపై ఫైనాన్స్ కమిషన్ బృందానికి ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఇక, రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలు, స్వర్ణాంధ్ర విజన్-2047, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, పెట్టుబడులకు ఉన్న అనుకూలతలు, రాష్ట్ర ప్రభుత్వ పాలసీలు సీఎం చంద్రబాబు వివరించారు.. విభజన అనంతరం రాష్ట్రం ఎదుర్కొన్న ఆర్థిక కష్టాలు, తదనంతర పరిణామాలను వివరించారు. గత ఐదేళ్ల కాలంలో ఆర్థికంగా జరిగిన విధ్వంసం కారణంగా నేడు ఎదుర్కొంటున్న సవాళ్ల నేపథ్యంలో కేంద్రం అదనపు సాయం చేయాలని కోరారు సీఎం చంద్రబాబు నాయుడు.. ఈ సమావేశంలో సీఎం చంద్రబాబుతో పాటు డిప్యూటీ-సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారాయణ, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, మంత్రి లోకేష్ ఈ పాల్గొన్నారు.

# భూ సమస్యలు లేని తెలంగాణే లక్ష్యంగా భూభారతి

ఈ చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు, పకడ్బందీగా అమలు చేయాలన్న లక్ష్యంతో రేపటినుంచి (17వ తేదీ) రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో అవగాహన సదస్సులను ఏర్పాటు చేశామని అలాగే భూభారతి పైలట్ ప్రాజెక్ట్ అమలు చేసే నాలుగు మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. నారాయణ్‌పేట జిల్లా మద్దూర్ మండలంలోని కాజాపురం గ్రామంలో భూభారతి పైలట్ ప్రాజెక్ట్‌ను తానే స్వయంగా ప్రారంభించనున్నట్లు మంత్రి పొంగులేటి వెల్లడించారు. ఆతర్వాత వికారాబాద్ జిల్లా పూడూరు గ్రామంలో జరిగే అవగాహనా సదస్సులో పాల్గొంటానని చెప్పారు. 18వ తేదీన ములుగు జిల్లా వెంకటాపురంలో ఉదయం జరిగే రెవెన్యూ సదస్సులోనూ, తర్వాత ఆదిలాబాద్ జిల్లాలోనూ జరిగే సదస్సులో పాల్గొంటానని మంత్రి పొంగులేటి తెలిపారు. రాష్ట్రంలోని నారాయణ్‌పేట్ జిల్లా మద్దూర్ మండలంతోపాటు , ఖమ్మం జిల్లా నేలకొండపల్లి, కామారెడ్డి జిల్లా లింగంపేట, ములుగు జిల్లా వెంకటాపూర్ మండలాల్లో ప్రయోగాత్మకంగా ఈచట్టాన్ని ప్రారంభిస్తున్నామని వెల్లడించారు. ప్రయోగాత్మకంగా భూభారతిని అమలు చేసే ఈ నాలుగు మండలాల్లో భూ సమస్యలపై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి వాటికి రశీదులను అందజేస్తారు. ఇందుకోసం ఒక ప్రత్యేక ఫార్మెట్ లో తయారుచేసిన దరఖాస్తులను రెవెన్యూ సదస్సు ముందురోజే ప్రజలకు ఇవ్వడం జరుగుతుంది. ఎలాంటి భూసమస్యలు ఉన్నాయి, ఎన్ని ఫిర్యాదులు వస్తున్నాయి, వాటి ఏవిధంగా పరిష్కరించాలి, రానున్న రోజులలో చేపట్టాల్సిన చర్యలు, భూభారతి పోర్టల్‌పై ప్రజాస్పందనను చూసి భవిష్యత్తులో ఏవిధంగా ముందుకు వెళ్లాలనే విషయంపై చర్యలు తీసుకుంటామన్నారు. కోర్టు పరిధిలో ఉన్న భూముల మినహా ప్రతి దరఖాస్తును మే 1వ తేదీ నుంచి పరిష్కరిస్తామని తెలిపారు. వచ్చిన దరఖాస్తులను ఏరోజుకారోజు కంప్యూటర్ లో నమోదు చేసి ఆయా సంబంధిత అధికారులకు పంపించడం జరుగుతుందన్నారు. ఒకవైపు నాలుగు మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తూ మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో భూభారతి చట్టంపై అవగాహనా సదస్సులు నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ అవగాహన సదస్సులకు సంబంధించి కలెక్టర్లు ప్రతిరోజూ ప్రతి మండలంలో రెండు కార్యక్రమాలలో పాల్గొనేవిధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని ఇప్పటికే ఆదేశాలు ఇవ్వడం జరిగింది. మండల కేంద్రాల్లో తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్ రెవెన్యూ ఇనస్పెక్టర్ , సర్వేయర్ తదితర అధికారులతో బృందాలుగా ఏర్పడి సదస్సులు నిర్వహించాలని సూచించారు. ఈ అవగాహనా సదస్సులు పూర్తైన తర్వాత ఆ నాలుగు మండలాలలో నిర్వహించిన మాదిరిగానే రాష్ట్ర వ్యాప్తంగా హైదరాబాద్ మినహా అన్ని మండలాల్లో నిర్వహిస్తామని వెల్లడించారు.

# చురుకుగా ధాన్యం కొనుగోళ్లు

మద్దతు ధరలకే కొంటామని ప్రకటించడమే కాకుండా ఆ దిశగా యంత్రాంగమంతా ఏర్పాట్లు చేయాలంటూ ఆదేశించింది. దీంతో అధికారులు ఇప్పటికే రూపొందించిన ప్రణాళిక ఆధారంగా ఏర్పాట్లు మొదలుపెట్టారు. ఈ మేరకు పలు జిల్లాల్లో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ సాఫీగా సాగుతోంది. మరోవారం రోజుల్లోగా కోతలు మొదలుకానుండడమే కాకుండా ధాన్యమంతా చేతికి అంద బోతోంది. ప్రస్తుతం కొనుగోలు చేసే ధాన్యాన్ని నిల్వ వ్యవహారం కూడా అధికారులకు కత్తిమీద సాములా మారబోతోందం టున్నారు. కాగా సరిహద్దు రాష్ట్రాల నుంచి అక్రమంగా జిల్లాలోకి ధాన్యం రాకుండా అడ్డుకునేందుకు ఏర్పాటు చేస్తున్నారు. ప్రతీసారి ధాన్యాన్ని ఉంచేందుకు అవసరమయ్యే గోనే సంచుల కొరత తీవ్రమవుతున్న సంగతి తెలిసిందే. పంట కొనుగోలుకు అనుగుణంగా గోనెసంచులు అందుబాటులో లేకపోతుండడం ఇబ్బందులకు కారణమవుతోంది. కొనుగోళ్ళు ప్రారంభమైన కొద్దిరోజులకే గోనెసంచుల నిల్వలు అయిపోతున్న కారణంగా అధికారులు ఈ సంచుల కోసం నానా తంటాలు పడుతున్నారు. కాగా గోనే సంచులు సైతం బహిరంగ మార్కెట్‌లో అందుబాటులో ఉండడం లేదు. ప్రస్తుతం గోనే సంచుల వినియోగం కూడా తగ్గుముఖం పట్టడంతో వీటి ఉత్పత్తి పెద్దగా జరగడం లేదంటున్నారు. కేవలం ధాన్యంకోసం మాత్రం గోనె సంచుల అవసరం ఏర్పడుతోంది. ప్రతీఏటా పంటలను నిల్వ చేసేందుకు అవసరమయ్యే గిడ్డంగుల సౌకర్యం కొరతగా మారుతోంది. పంటల నిల్వ సామర్థ్యానికి అనుగుణంగా గిడ్డంగులు అందు బాటులో లేకపోతుండడం ఇక్కట్లకు కారణమవు తోందంటున్నారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో సంబంధిత అధికారులు అందుకు సన్నద్ధమవుతున్నారు. పూర్తిస్థాయిలో వరికోతలు ప్రారంభం కాకముందే సెంటర్ల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

# గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్ జ్యూరీ సమావేశం

తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ డా. ఎస్. హరీష్ మాట్లాడుతూ సినీ నటి జయసుధ ఛైర్మన్ గా 15 మందితో గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్ జ్యూరిని ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గద్దర్ అవార్డ్స్ కు అన్ని కేటగిరీ లకు కలిపి 1,248 నామినేషన్లు అందినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ నెల 21 వ తేదీ నుండి నామినేషన్ల స్క్రీనింగ్ ప్రక్రియ జరుగుతుందని చెప్పారు. ఈ గద్దర్ అవార్డులకు గాను వివిధ క్యాటగిరిల ఎంట్రీ లకు గాను వచ్చిన నామినేషన్ల స్క్రీనింగ్ ప్రక్రియ గురించి సభ్యులు చర్చించారు. ఈ పురస్కారాలకు వ్యక్తిగత క్యాటగిరి లో 1172, ఫీచర్ ఫిలిం, బాలల చిత్రాలు, డెబిట్ చిత్రాలు, డాక్యుమెంటరీ/లఘుచిత్రాలు, ఫిల్మ్ క్రిటిక్స్, పుస్తకాలు తదితర క్యాటగిరిలలో 76 దరఖాస్తులు వచ్చినట్టు జ్యూరి తెలిపింది.

# కూలిస్తే కూలిపోయే ప్రభుత్వం కాదు

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిర్వీర్యం చేయాలని కుట్రలు చేస్తున్నారు. కూలగొడితే కూలిపోయే ప్రభుత్వం కాదు మాదని శ్రీధర్‌బాబు అన్నారు.నకిలీ వీడియోస్, ఫొటోలు అన్ని వ్యవస్థలను ప్రభావితం చేస్తున్నాయి. భూముల విషయం కోర్టుల పరిధిలో ఉన్నందున ఏమీ మాట్లాడలేం అన్నారు. ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ చేసిన పోస్టుపై చట్టప్రకారం ముందుకు వెళ్తామన్నారు. నెమళ్లు జనావాసాల్లోకి రావడం సర్వసాధారణం. ఆ భూముల్లో కూడా ఇలాగే వచ్చాయి అన్నారు. భాజపా, భారాస కలిసే కుట్ర పన్నుతున్నట్లు భావిస్తున్నాం.

## సుప్రీం తీర్పును స్వాగతించిన బిఆర్ఎస్

హైదరాబాద్ : కంచె గచ్చిబౌలి భూములపై సుప్రీంకోర్టు ఆదేశాలను భారత రాష్ట్ర సమితి స్వాగతం తెలిపింది.ఇది ప్రభుత్వానికి గుణపాఠం కావాలని అన్నారు. కంచ గచ్చిబౌలిలో ధ్వంసం చేసిన అడవులను పునరుద్ధరించాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను స్వాగతిస్తున్నట్లు పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు రాష్ట్ర చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్‌కు వన్యప్రాణులను కాపాడాలంటూ ఆదేశాలు ఇవ్వడం గొప్ప విజయమని పేర్కొన్నారు.. వన్యప్రాణుల పట్ల, పర్యావరణ పరిరక్షణకు పాటుపడే ప్రతి ఒక్కరికి దక్కిన విజయం అంటూ పేర్కొన్నారు. గొంతులేని మూగజీవాల కోసం, చెట్ల కోసం, పర్యావరణం కోసం అండగా నిలబడిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులకు ధన్యవాదాలు తెలిపారు.సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన కేంద్ర సాధికారిక కమిటీ ఇచ్చిన సిఫార్సులను కూడా భారత రాష్ట్ర సమితి స్వాగతిస్తున్నదని పేర్కొన్నారు. కంచ గచ్చిబౌలిని ప్రైవేట్ పార్టీకి తాకట్టు పెట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వ వ్యవహారంలో ఆర్థిక అవకతవకలు జరిగే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తం చేసిన కేంద్ర సాధికారిక కమిటీ- మా పార్టీ వాదనను బలపరుస్తున్నదని తెలిపారు. కంచ గచ్చిబౌలి భూముల తాకట్టు- విషయంలో పదివేల కోట్ల రూపాయల అవినీతికి రేవంత్ రెడ్డి పాల్పడ్డారని చేసిన ఆరోపణలను పునరుద్ఘాటించారు. అడవుల పట్ల, వన్యప్రాణుల పట్ల రేవంత్ రెడ్డి నెంబర్ వన్ విలన్‌గా మారాడని విమర్శించారు. పర్యావరణ విధ్వంసానికి... పర్యావరణ హత్యకు పాల్పడి తప్పించుకోలేరనే కనీస సోయి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇకనైనా వస్తుందని ఆశాభావం వ్యక్తం చేసారు సీఎం రేవంత్ రెడ్డి తనను తాను మోసం చేసుకున్న విషయాన్ని అర్థం చేసుకుని పర్యావరణ విధ్వంసం ఆపాలని కోరారు.

# దేశాన్ని లూటీ చేసిన నెహ్రూ కుటుంబం

### దేశాన్ని అవినీతమయంగా చేశారు

### కాంగ్రెస్ హయాంలోనే నేషనల్ హెరాల్డ్ కేసు

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపాటు



న్యూఢిల్లీ : నెహ్రూ కుటుంబం దేశాన్ని లూటీ చేసిందని.. అంతేకానీ.. దేశానికి ఆ కుటుంబం ఏం చేయలేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఆ క్రమంలో దేశాన్ని అవినీతిమయంగా మార్చిన విషయం మనం చూస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే నేషనల్ హెరాల్డ్ కేసు వచ్చిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీతోపాటు- ఆ పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై మంత్రి జి.కిషన్ రెడ్డి మరోసారి నిప్పులు చెరిగారు. బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ హయాంలో బొగ్గు, హెలికాప్టర్, బోఫోర్స్ కుంభకోణాలు లాంటివి ఎన్నో జరిగాయన్నారు. ఆ క్రమంలో జరిగిన మరో పెద్ద కుంభకోణమే నేషనల్ హెరాల్డ్ అని ఆయన పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు నేషనల్ హెరాల్డ్ స్థాపిస్తే.. దానిని దొడ్డి దారిన సోనియా, రాహుల్ గాంధీలకు చెందిన రియల్ ఎస్టేట్ కంపెనీకి తరలించారని విమర్శించారు. ఈ వ్యవహారంపై దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ధర్నా చేయడం సిగ్గు మాలిన చర్య అని ఈ సందర్భంగా ఆయన అభివర్ణించారు. 2012లో నేషనల్ హెరాల్డ్ ఆస్తులపై దర్యాప్తు జరపాలంటూ సుబ్రమణ్య స్వామి పిటిషన్ వేశారన్నారు. అందులోభాగంగా సోనియాగాంధీ, రాహుల్ గాంధీలపై ఆయన కేసు వేశారని తెలిపారు . అయినా.. కాంగ్రెస్ పార్టీ ఎందుకు ధర్నాలు చేస్తుందని ఆయన సందేహం వ్యక్తం చేశారు. వీరికి భయపడి కేసులు వెనక్కి తీసుకోవాలా? అని పార్టీని సూటిగా ఆయన ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై దేశంలో అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సైతం దర్యాప్తు జరపాలని చెప్పిందని గుర్తు చేశారు. చేసిన తప్పులకు చెంపలు వేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలకు ఆయన సూచించారు. ప్రజలను తప్పుదారి పట్టించడంతోపాటు ఈడి కార్యాలయాల ముందు ధర్నా చేయడం మానుకోవాలని వారికి హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ చేసిన కుంభకోణాలను ప్రజలు ఇంకా మరిచిపోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ధర్నా చేయడమంటే ప్రజాస్వామ్యాన్ని, సుప్రీంకోర్టు, హైకోర్టును తప్పుపట్టడమేనని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కేసులు ఎందుకు వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులను ఆయన డిమాండ్ చేశారు. చట్టానికి వీరేమైనా చుట్టాలా అంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. ఎందుకు ధర్నా చేస్తున్నారంటూ మండిపడ్డారు. తప్పు జరగలేదని కాంగ్రెస్ పార్టీ భూకయిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కేసు కొట్టేయాలంటూ సుప్రీంకోర్టు,హైకోర్టు ఎందుకు వెళ్ళారని ఆయన ప్రశ్నించారు. ఇలా వెళ్లడం రాజ్యాంగబద్ధమైన సంస్థలను అవహేళన చేయడమేనని పేర్కొన్నారు. సోనియా, రాహుల్ గాంధీలు దేశం కోసం చేసిన పనులు కావన్నారు. వీరు బహిరంగ అవినీతికి పాల్పడ్డారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. మరోవైపు నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్ పేర్లను ఛార్జిషీట్‌లో ఈడీ పెట్టింది. ఈ కేసును ఏప్రిల్ 25వ తేదీన విచారణ జరపనున్నట్లు- ప్రత్యేక కోర్టు స్పష్టం చేసింది. అయితే ఇదే కేసులో ప్రియాంక గాంధీ భర్త, వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రాను ఈడీ ప్రశ్నించిన కొన్ని గంటలకే సోనియా, రాహుల్ గాంధీ పేర్లను ఛార్జిషీట్‌లో ఈడీ చేర్చడం గమనార్హం.

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో ఉద్రిక్తత

### స్టేజీపైనే పరస్పరం విమర్శలు చేసుకున్న మంత్రి, వేముల

నిజామాబాద్ : నిజామాబాద్ జిల్లా భీంగల్ లో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణిలో ఉద్రిక్తత నెలకొంది.స్టేజ్ పైనే మంత్రి జూపల్లి కృష్ణారావు,బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఒకరినొకరు వాగ్వాదానికి దిగారు. జూపల్లి మాట్లాడుతుండగా డౌన్ డౌన్ అంటూ బీఆర్ఎస్ కార్యకర్తలు నినాదాలు చేశారు. దీంతో కాంగ్రెస్,బీఆర్ఎస్ కార్యకర్తలు బాహాబాహికి దిగారు. మంత్రి జూపల్లి స్టేజ్ పై కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ చేస్తుండగా తులం బంగారం ఏమైందని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ప్రశ్నించారు. వెంటనే మంత్రి జూపల్లి కల్గజేసుకుని 10 ఏళ్లలో మీరు మూడెకరాల భూమి ఇచ్చారా?. నిరుద్యోగ భృతి ఇచ్చారా? గతంలో చేసిన ముఖ్యమంత్రుల అప్పు,10 ఎళ్లలో కేసీఆర్ చేసిన అప్పు సమానం. మేము వచ్చి 16 నెలలే అయింది ఇచ్చిన హామీలు అన్ని అమలు చేస్తాం అని మంత్రి జూపల్లి బదులిచ్చారు. దీంతో ఇరువురి మధ్య వాగ్వాదం తలెత్తడంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ వర్గాలు బాహాబాహికి దిగారు. పోలీసులు కల్గజేసుకుని ఇరు వర్గాలను చెదరగొట్టారు. తోపులాట జరగడంతో ఉద్రిక్తత నెలకొంది. దీంతో పోలీసులు స్వల్ప లాఠీచార్జ్ చేయడంతో పలువురికి స్వల్ప గాయాలయ్యాయి.

## మద్యం కేసులో విజయసాయికి సిట్ నోటీసులు

### నేడు హాజరవుతున్నట్లు వెల్లడించిన మాజీ ఎంపి

విజయవాడ : మద్యం కేసులో విచారణకు హాజరు కావాలంటూ ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ మాజీ ఎంపీ విజయసాయి రెడ్డికి నోటీసులు జారీ చేసింది.. విజయవాడలో ఉన్న సిట్ కార్యాలయానికి ఈనెల 18వ తేదీన విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొంది. ఇప్పటికే ఈ కేసులో విచారణకు రావాలని కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డికి సిట్ నోటీసులు జారీ చేసినా.. ఆయన విచారణకు హాజరు కాలేదు.. తాజాగా విజయసాయి రెడ్డికి సిట్ నోటీసులు జారీ అయ్యాయి.. అయితే, మద్యం కుంభకోణంలో రేపు ఉదయం 10 గంటలకు విచారణకు హాజరవుతున్నారు మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి.. అంటే నోటీసుల్లో పేర్కొన్న దానికంటే ఒకరోజు ముందుగానే విచారణకు వెళ్లబోతున్నారు.. ఈ మేరకు సిట్ అధికారులకు సమాచారం ఇచ్చారు సాయిరెడ్డి.. తొలుత ఈ నెల 18న విచారణకు రావాలని నోటీ-సులు ఇచ్చారు సిట్ అధికారులు.. అయితే తనకు ముందుగా నిర్ణయించిన కార్యక్రమం ఉండటంతో 17వ తేదీన విచారణకు వస్తున్నానని సమాచారం పంపించారు విజయ సాయిరెడ్డి.. ఇక, 17వ తేదీన విచారణకు రావాలని, తాము రెడీ అని విజయసాయికి సిట్ సమాచారం పంపింది.

## సిఎం విజయన్, కుమార్తె వీణలకు నోటీసులు

తిరువనంతపురం : ఎక్సోలాజిక్ మంత్లీ పేమెంట్ కేసుకు సంబంధించి కేరళ సీఎం విజయన్, అతని కుమార్తె వీణా విజయన్ కు కేరళ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేస్తూ జర్నలిస్ట్ అజయన్ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యం ఆధారంగా నోటీసులిచ్చింది. ఈ పిటిషన్ ను ఇంకా కోర్టు ఫైల్ లోకి స్వీకరించనప్పటికీ అంతకుముందే కేసులో ప్రమేయం ఉన్న అన్ని పార్టీలకు నోటీసులు పంపాలని హైకోర్టు ఆదేశించింది. ఇతర ప్రతివాదులుగా అధికారులను చేర్చింది. ఆదాయపు పన్ను శాఖ నివేదిక ఆధారంగా ఈ విషయంపై సీబీఐ దర్యాప్తు జరపాలని అజయన్ పిటిషన్‌లో డిమాండ్ చేశారు. ఈ కేసులో విజిలెన్స్ దర్యాప్తు కోరుతూ గతంలో దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు ఇప్పటికే కొట్టివేసింది. ఆదాయపు పన్ను పరిష్కార బోర్డు నివేదికలో పేర్కొన్న పేర్లను సమర్పించాలని కూడా కోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.ఈ కేసు వేసవి సెలవుల తర్వాత మే 27న మళ్లీ హైకోర్టు విచారించనుంది.

# ఎటిఎంలాగా నేషనల్ హెరాల్డ్ ఆస్తుల వినియోగం

### కాంగ్రెస్ నేతలపై మండిపడ్డ బిజెపి నేత రవిశంకర్

న్యూఢిల్లీ : నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అభియోగపత్రం నమోదు చేసింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దేశ వ్యాప్తంగా ఈడీ కార్యాలయాల ఎదుట నిరసనలు చేపట్టారు. మోడీ కుట్రలతో ఇడి కేసులు నమోదు చేయిస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు ఎఐసిసి కార్యాలయంతో పాటు, పలు రాష్ట్రాల్లో కాంగ్రెస్ శ్రేణులు నిరసనలకు దిగారు. దీనిపై భాజపా స్పందిస్తూ.. చారిత్రక నేపథ్యం గల నేషనల్ హెరాల్డ్ వార్తాపత్రికను కాంగ్రెస్ అగ్రనేతలు తమ ప్రైవేటు ఏటీఎంగా వాడుకున్నారని ఆరోపించింది. కాంగ్రెస్ పార్టీకి నిరసన తెలిపే హక్కు ఉంది కానీ.. ప్రభుత్వ ఆస్తులను దుర్వినియోగం చేసి నేషనల్ హెరాల్డ్‌కు ఇచ్చే హక్కు లేదని భాజపా సీనియర్ నేత రవిశంకర్ ప్రసాద్ అన్నారు. దేశ రాజధానిలోని బహదూర్ షా జాఫర్ మార్గ్ నుంచి ముంబయి, లఖ్‌నవూ, భోపాల్, పట్నా వరకు దేశవ్యాప్తంగా ఉన్న విలువైన ప్రజాఆస్తులను యంగ్ ఇండియా లిమిటెడ్ ద్వారా గాంధీ కుటుంబం చేతుల్లోకి బదిలీ చేయడానికి ఈ కార్పొరేట్ కుట్ర పన్నారని ఆరోపించారు. 'అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్' కు సంబంధించిన 99శాతంషేర్లను కేవలం రూ.50 లక్షలకు బదలాయించుకొని, రూ.రెండు వేల కోట్ల విలువ చేసే ఆస్తుల్ని గాంధీ కుటుంబం తప్పుడు మార్గాన కైవసం చేసుకుందని ఆరోపించారు. స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న ప్రజల గొంతును బలోపేతం చేయడానికి ఏర్పాటు చేసిన ఈ వార్తా పత్రికను గాంధీ కుటుంబం తమ ప్రైవేట్ ఏటీఎంగా వాడుకున్నారని దుయ్యబట్టారు. ఈ కేసును కొట్టివేయించడానికి సోనియాగాంధీ, రాహుల్ ఎన్ని ప్రయత్నాలు చేసినా అవన్నీ విఫలమయ్యాయని..చట్టం తన పని తాను చేసుకుపోతుందన్నారు. అక్రమాలకు పాల్పడినవారు తప్పించుకోవడానికి ఇది కాంగ్రెస్ పాలన కాదని..ప్రధాని నరేంద్ర మోదీ నడిపిస్తున్న దేశమని అన్నారు. ఇక్కడ రాజ్యాంగానికి ఎవరూ అతీతులు కాదని పేర్కొన్నారు. నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అభియోగపత్రం నమోదు చేసింది. సోనియాను మొదటి నిందితురాలి (ఏ-1)గా, రాహుల్‌ను ఏ-2గా దీనిలో పేర్కొంది. న్యాయరీత్యా విచారణ చేసే హక్కు కోణంలో న్యాయమూర్తి దీనిని పరిశీలించి, తదుపరి విచారణను ఈనెల 25కి వాయిదా వేశారు. కేసు డైరీలను తమ పరిశీలన కోసం సమర్పించాలని ఈడీ తరఫు న్యాయవాదిని ఆదేశించారు. కాంగ్రెస్ నేతలు శ్యాం పిట్రోడా, సుమన్ దుబె తదితరులను కూడా ఈ కేసులో నిందితులుగా ఈడీ పేర్కొంది.

## లా కమిషన్ చైర్మన్ జస్టిస్ దినేశ్ బాధ్యతల స్వీకరణ

న్యూఢిల్లీ : 23వ లా కమిషన్ చైర్‌పర్సన్‌గా నియమితులయిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ దినేశ్ మహేశ్వరి బాధ్యతలు స్వీకరించారు. ఆయనతో పాటు- న్యాయవాది హితేశ్ జైన్, ప్రొఫెసర్ డీపీ వర్మ.. కమిషన్‌లో సభ్యులుగా నియమితులయ్యారు. ఏప్రిల్ 15, 2025 నాడు వాళు ఛార్జ్ తీసుకున్నారు. ఆగస్టు 31, 2027న వాళ్ల పదవీ కాలం పూర్తి అవుతుంది. కేంద్ర న్యాయ మంత్రిత్వా శాఖ .. దినేశ్ మహేశ్వరి నియామకంపై ట్వీట్ చేసింది.రాజస్థాన్‌లో సుమారు రెండు దశాబ్దాల పాటు- లాయర్‌గా జస్టిస్ మహేశ్వరి ప్రాక్టీసు చేశారు. ఆ తర్వాత 2004లో ఆయన రాజస్థాన్ హైకోర్టు బెంచ్‌కు పదోన్నత పొందారు. అలహాబాద్ హైకోర్టులో జడ్జిగా చేశారు. మేఘాలయా హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా, కర్నాటక హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా కూడా చేశారు. 2019 జనవరిలో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఆయన పదోన్నతి పొందారు. 2023 మేలో రి-టైర్ అయ్యే వరకు ఆయన సుప్రీంకోర్టులో జడ్జిగా చేశారు. లా కమిషన్ సభ్యుడిగా నియమితులైన హితేశ్ జైన్.. పరినం లా అసోసియేట్స్‌లో మేనేజింగ్ పార్ట్నర్‌గా ఉన్నారు. ముంబై ప్రదేశ్ బీజేపీలో వైస్ ప్రెసిడెంట్‌గా చేస్తున్నారు. రెండు దశాబ్దాల నుంచి ఆయన లాయర్‌గా ప్రాక్టీస్ చేస్తున్నాడు. సివిల్, క్రిమినల్, కమర్షియల్, రాజ్యాంగ అంశాల్లో అనుభవం ఉన్నది. మహారాష్ట్ర తరపున ముంబై హైకోర్టులో, సుప్రీంకోర్టులో స్పెషల్ కౌన్సిల్‌గా హాజరయ్యారు. 22వ భారత లా కమిషన్‌లో ప్రొఫెసర్ వర్మ పూర్తి స్థాయి సభ్యుడిగా చేశారు. న్యాయ విద్య బోధనలో ఆయనకు నాలుగు దశాబ్దాల అనుభవం ఉన్నది. పబ్లిక్ ఇంటర్నేషనల్ లా, మానవ హక్కుల చట్టాల్లో ఆయన విశేష అనుభవం ఉన్నది. నేషనల్ జుడిషియల్ అకాడమిలో 2017 నుంచి 2020 వరకు అదనపు డైరెక్టర్‌గా చేశారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలో లా కమిషన్ నాన్-స్టాటు-÷-యటరీ బాడీగా పనిచేస్తుంది. దేశ చట్టాలపై ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తుంది. సవరించాల్సిన చట్టాలను, రద్దు చేయాల్సిన చట్టాల గురించి లా కమిషన్ తన నిర్ణయాలను వెల్లడిస్తుంటు-ంది. న్యాయం అందరికి అందే రీతిలో, న్యాయ విభాగంలో పరిపాలన సక్రమంగా సాగే రీతిలో లా కమిషన్ వ్యవహరిస్తుంది.

## లావణ్య ఇంటిముందు రాజ్‌తరుణ్ పేరెంట్స్ ఆందోళన

### తమ కుమారుడి ఇల్లు తమకు ఇవ్వాలని డిమాండ్

హైదరాబాద్ : రాజ్ తరుణ్ లావణ్య వివాదం మళ్లీ మొదలైంది. బుధవారం రాజ్ తరుణ్ తల్లిదండ్రులు కోకాపేటలోని లావణ్య ఇంటి ముందు ఆందోళనకు దిగారు. లావణ్య ఉంటున్న ఇల్లు రాజ్ తరుణ్ ది అని.. తన కొడుకు కష్టపడి కట్టుకున్న ఇల్లు అని అన్నారు. లావణ్య తమ ఇంట్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతోందని ఆరోపించారు. సొంత ఇల్లు ఉండి తాము బయట ఎందుకు ఉండాలని నిలదీశారు. తాము నడవలేని స్థితిలో ఉన్నామని.. తమ ఇల్లు తమకు కావాలని న్యాయం చేయాలని కోరుతున్నారు. అయితే ఇది తన ఇల్లు అని..ఈ ఇంట్లో 15 ఏళ్లుగా ఉంటున్నానని లావణ్య చెబుతున్నారు. రాజ్ తరుణ్ తల్లిదండ్రులు 15 మందిని తీసుకొచ్చి తనపై దాడి చేయించారని లావణ్య ఆరోపిస్తున్నారు. తన ఇంటి ముందు సీసీ కెమెరాలు ధ్వంసం చేశారని చెప్పారు. ఈ విషయం కోర్టులో ఉందని..అక్కడే తేల్చుకుంటానని లావణ్య అన్నారు. ఒక్క చాన్స్ ఇస్తే కాళ్లు పట్టుకొని రాజ్ తరుణ్ ను క్షమించమని అడుగుతానని చెప్పింది. రాజ్ తరుణ్ పేరెంట్స్ కి కూడా క్షమాపణలు చెప్తానంది. మస్తాన్ సాయి తనను డ్రగ్స్ కేసులో ఇరికించాడని, చెప్పుడు మాటలు విని ఆవేశంలో రాజ్ తరుణ్ పై కేసు పెట్టానని పశ్చాత్తాపం వ్యక్తం చేసింది. మస్తాన్ రాయి తనతోపాటు- పలువురు యువతులతో అసభ్యంగా ప్రవర్తించాడని, న్యూడ్ వీడియోలు, ఫొటోలు తీసి బెదిరించాడని ఆరోపించింది. వివాదాలకు ఇక ఫుల్ స్టాప్ పెట్టాలని అనుకుంటున్నానని, తన పోరాటం ఇకపై మస్తాన్ సాయిపైనే ఉంటుందని చెప్పింది. తనను చంపేందుకు చాలా మంది కుట్రలు చేస్తున్నారని, తాను బతికి ఉంటానో.. లేదో.. కూడా తెలియదని, బతికి ఉండగానే రాజ్ తరుణ్ తనకు సారీ చెప్పేందుకు అవకాశం ఇవ్వాలని కోరింది.మళ్లీ ఇవాళ రాజ్ తరుణ్ పేరెంట్స్ తో గొడవకు దిగడం ఆసక్తికరంగా మారింది.

## గ్రూప్-1 పరీక్షలో భారీ స్కామ్

### సిబిఐ విచారణ జరిపించాలి: పాడి డిమాండ్

హైదరాబాద్ : గ్రూప్-1 పరీక్షలో భారీ స్కామ్ జరిగిందని బీఆర్ఎస్ నేత, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. మొత్తం 21,093 మంది మెయిన్స్ పరీక్ష రాస్తే.. 21,103 మందికి ఫలితాలు ఎలా ఇచ్చారని అన్నారు. ఆ 10 మంది అదనంగా ఎలా వచ్చారని ప్రశ్నించారు. పరీక్ష రాసిన వాళ్ళకంటే ఎక్కువ మందికి రిజల్ట్ ఇస్తారని నిలదీశారు. ఉర్దూ మీడియంలో మొదటగా 9 మంది అని చెప్పి.. తర్వాత 10 అంటున్నారు.. ఒక్కరు ఎలా పెరిగారని క్వశ్చన్ చేశారు. యూపీఎస్సీలో ప్రిలిమ్స్‌కు, మెయిన్స్ కు ఒకటే హాల్ టికెట్ ఉంటుందని.. మరీ ఇక్కడ ప్రిలిమ్స్, మెయిన్స్‌కు ఎందుకు వేర్వేరుగా హాల్ టికెట్ నెంబర్లు ఇచ్చారన్నారు. కమిషన్లు తీసుకోని ఫలితాలు ఇచ్చారని ఆరోపించారు. 438 సిరీస్‌లో ఉన్న వారందరికీ ఒకే మార్కులు ఎలా వస్తాయన్నారు. కాంగ్రెస్ నేత రాములు నాయక్ కోడలికి మల్టీ జోన్‌లో ఫస్ట్ ర్యాంక్ వచ్చింది. తన కోడలు పరీక్షల కోసం 18 గంటలు చదివిందని రాములు నాయక్ చెప్పారు. ఆయన కోడలు మాత్రం రోజు 5 గంటలు చదివానని చెప్పింది. ఇద్దరిలో ఎవరు చెప్పేది నిజమని ప్రశ్నించారు. కోటి ఉమెన్స్ కాలేజ్‌లో అమ్మాయిలు మాత్రమే పరీక్షా రాశారని.. ఈ సెంటర్లో పక్కా స్కామ్ జరిగిందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని విభాగాల్లో ఫెయిల్ అయ్యిందని.. స్కాములు చేస్తోందని అన్నారు.

## గచ్చిబౌలి భూములపై వీడియో షేర్

సీనియర్ అధికారి స్మితాకు పోలీసుల నోటీసులు

హైదరాబాద్,ఏప్రిల్16(ఆర్ఎన్ఎ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ స్మితా సబర్వాల్‌కి రాష్ట్ర పోలీసుల నుంచి నోటీసు అందింది. దీనికి కారణం స్మితా సబర్వాల్ సామాజిక మాధ్యమాల్లో కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాల అడవి ధ్వంసానికి సంబంధించిన ఓ ఏఐ రూపొందించిన చిత్రం షేర్ చేయడమే. ఈ చిత్రం మార్చి 31న 'సోషల్ మీడియా హ్యాండిల్ నుంచి షేర్ చేయబడింది. ఇది మష్రూమ్ రాక్ వద్ద బుల్‌డోజర్లు, వాటిని చూస్తున్న నెమలి, జింక లాంటి జంతువులతో జిబ్లి స్టైల్‌లో రూపొందించబడినదిగా ఉంది. హైదరాబాద్ విశ్వవిద్యాలయం పరిధిలో ఉన్న కంచ గచ్చిబౌలి ప్రాంతాన్ని చిత్రంలో చూపించారు. ఈ విషయమై గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ హబీబుల్లా ఖాన్ మాట్లాడుతూ.. భారతీయ నాగరిక సురక్షా సంహిత లోని సెక్షన్ 179 ప్రకారం స్మితా సబర్వాల్‌కు నోటీసు జారీ చేసినట్లు- తెలిపారు. అయితే, నోటీసులో పేర్కొన్న విషయాలను ఇప్పుడే బయటపెట్టలేమని స్పష్టం చేశారు. సెక్షన్ 179 ప్రకారం కేసును దర్యాప్తు చేస్తున్న పోలీసు అధికారి, సంబంధిత వ్యక్తులను స్టేట్‌మెంట్ ఇవ్వాలంటూ స్టేషన్‌కు హాజరయ్యేలా పిలిచే అధికారం కలిగి ఉంటాడు. ఈ నిబంధనల ఆధారంగానే స్మితాకు నోటీసు పంపినట్లు- తెలుస్తోంది. పర్యావరణ పరిరక్షణకు సంబంధించి ప్రజా చైతన్యాన్ని కలిగించే భాగంలో ఉన్న ఒక అధికారికి నోటీసు రావడం పట్ల అధికారులపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏఐ చిత్రాన్ని షేర్ చేయడం వల్ల నేరపూరిత చర్యలకు దిగడమేంటన్న ప్రశ్నలు కూడా తెరపైకి వచ్చాయి.

## సీఈసీ, ఈసీల నియామకంపై విచారణ

### మే 14న విచారణ వాయిదా

న్యూఢిల్లీ : సీఈసీ, ఈసీల నియామక చట్టాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై మే 14వ తేదీన విచారణ చేపట్టనున్నట్లు- సుప్రీంకోర్టు బుధవారం వెల్లడించింది. ఓ పిటిషన్ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్.. ఈ విషయంలో త్వరగా విచారణ జరపాలని సర్వోన్నత న్యాయస్థానానికి ఆయన విజ్ఞప్తి చేశారు. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్లపై వచ్చే నెలలో విచారణ జరపనుంది. అదేరోజు భూసేకరణతో పాటు- అనేక ఇతర కీలకమైన కేసులను ఈ రోజు ధర్మాసనం విచారిస్తుందని జస్టిస్ సూర్యకాంత్ తెలిపారు. కాగా, కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్ల నియామక కమిటీ- నుంచి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని తొలగిస్తూ 2023లో కేంద్రం చట్టాన్ని తీసుకువచ్చింది. ఈ చట్టాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి.

## జేడీ వాన్స్ భారత్ పర్యటన ఖరారు

### 18 నుంచి 24 వరకు సతీసమేతంగా పర్యటన

న్యూఢిల్లీ : అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారత్ పర్యటన ఖరారైంది. సతీమణి ఉషా వాన్స్‌తో కలిసి ఇటలీ, భారత్‌లను సందర్శించనున్నారు. ఈ నెల 18 నుంచి 24 వరకు ఈ పర్యటన కొనసాగనుంది. అమెరికా ఉపాధ్యక్ష కార్యాలయం ఈమేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. ఉపాధ్యక్ష పదవి చేపట్టిన అనంతరం జేడీ వాన్స్ భారత్‌కు రావడం ఇదే మొదటిసారి. ఆయన సతీమణి ఉష తెలుగమ్మాయి అనే విషయం తెలిసిందే. ఇటలీ, భారత్ పర్యటనల్లో భాగంగా ఆయా దేశాల నేతలతో వాణిజ్య, భౌగోళిక రాజకీయ అంశాలపై జేడీ వాన్స్ చర్చలు జరుపుతారని అమెరికా ఉపాధ్యక్ష కార్యాలయం వెల్లడించింది. భారత పర్యటనలో భాగంగా వాన్స్ కుటు-ంబం ఢిల్లీ, జైపుర్, ఆగ్రాలను సందర్శించనుంది. ఆయా చారిత్రక ప్రదేశాల్లో నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొననుంది. అదేవిధంగా ప్రధాని నరేంద్ర మోదీతో జేడీ వాన్స్ భేటీ- కానున్నారు. భారత్- అమెరికా వాణిజ్య చర్చల వేళ ఆయన పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. ఉషా చిలుకూరి అమెరికాలో పుట్టి పెరిగిన తెలుగమ్మాయి. ఆమె పూర్వీకులది ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా పామర్రుకి దగ్గర్లోని ఓ కుగ్రామం. తల్లిదండ్రులు రాధాకృష్ణ, లక్ష్మి 1970ల్లోనే అమెరికాకు వలస వెళ్లారు. వీళ్ల ముగ్గురు సంతానంలో ఉష ఒకరు. ఈ క్రమంలోనే ఒకరినొకరు ఇష్టపడి.. 2014లో హిందూ సంప్రదాయం ప్రకారం వివాహం చేసుకున్నారు. వీరికి ముగ్గురు సంతానం. భర్త విజయంలో ఉష కీలక పాత్ర పోషించారు. అమెరికా సెకండ్ లేడీ హోదాలో తన పూర్వీకుల దేశానికి రావడం ఆమెకు ఇదే తొలిసారి.

## సోనియా,రాహుల్‌లపై ఇడి కేసు

### నేడు ఇడికార్యాలయం ముందు ధర్నా: పిసిసి

హైదరాబాద్ : సోనియా, రాహుల్‌లపై ఇడి కేసులకు నిరసనగాటీ-పీసీసీ ఆధ్వర్యంలో గురువారం ఈడీ కార్యాలయం వద్ద ధర్నా చేయనున్నట్లు చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ వెల్లడించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ వైఖరిని నిరసిస్తూ.. రేపు ఉదయం 10 గంటలకు ఈడీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ ధర్నాకు దిగనున్నట్లు- తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ..ఈడీ ఛార్జిషీట్లలో సోనియా, రాహుల్ పేర్లను కక్ష పూరితంగా చేర్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ కక్ష సాధింపులను నిరసిస్తూ ధర్నా ఉంటు-ందని మహేశ్‌కుమార్ గౌడ్ చెప్పారు. కాగా, నేషనల్ హెరాల్డ్ కేసుకు సంబంధించిన మనిలాండరింగ్ కేసులో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీలపై ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ మంగళవారం చార్జిషీటు- దాఖలు చేసింది. కాంగ్రెస్ ఓవర్ సీస్ యూనిట్ చీఫ్ శామ్ పిట్రోడా, సుమన్ దూబేతో సహా మరికొందరు ముఖ్యనేతల పేర్లను కూడా చార్జిషీటు-లో పేర్కొంది. సోనియా, రాహుల్, ఇతర నాయకులు, యంగ్ ఇండియన్ అనే ప్రైవేటు- కంపెనీతో సహా పలువురు ప్రముఖ రాజకీయ నాయకులు మనీలాండరింగ్ కు పాల్పడ్డారని, నేరపూరిత కుట్ర పన్నారని ఫిర్యాదులో ఈడీ ఆరోపించింది.

# సంపాదకీయం

## చైనా తెగువను చూసి నేర్చుకోవాలి !

అమెరికా ఆశలు గల్లంతవుతున్నాయి. అక్కడికి వెళ్లి ఉద్యోగాలు చేస్తామన్న భరోసా లేకుండా పోయింది. మనం అమెరికాతో ఎంత సన్నిహితంగా ఉన్నా ట్రంప్ మాత్రం మనలను శత్రువులుగానే చూస్తున్నారు. విదేశాల్లో సైతం మాంద్యం ఆవరించింది. ట్రంప్ సుంకాల పుణ్యమా అని అమెరికాతో పాటు ప్రపంచంలో ధరలు పెరుగుతున్నాయి. ద్రవ్యోల్బణం దాడి చేస్తోంది. ట్రంప్‌ను ఎదుర్కోవడంలో చైనా చూపిన తెగువ అభినందనీయం. అలాంటి ధైర్యం మనం చేయలేకపోతున్నాం. చైనా ప్రభుత్వం ఎగుమతుల కోసం కొత్త నియంత్రణ వ్యవస్థ, విధానాలను రూపొందిస్తోందని, కార్ల నుంచి క్షిపణుల దాకా అన్నింటి తయారీకి అవసరమయ్యే అయస్కాంతాల ఎగుమతుల్ని నిలిపేసినట్లు, అనేక చైనా ఓడరేవుల్లో షిప్‌మెంట్స్ ఉన్నట్లు ది న్యూయార్క్ టైమ్స్ నివేదిక తెలిపింది. నివేదికల ప్రకారం, కొత్త నియంత్రణ వ్యవస్థ అమలు లోకి వచ్చిన తర్వాత అమెరికన్ మిలిటరీ కాంట్రాక్టర్లతో సహా అన్ని కంపెనీలకు వస్తువులు చేరకుండా శాశ్వతంగా నిరోధించవచ్చని తెలుస్తోంది. అమెరికా చాలా వరకు చైనా దిగుమతుల పై ఆధారపడింది. దీంతో చైనా ట్రంప్ సుంకాలకు ప్రతీకారం తీర్చుకోవడం ప్రారంభించింది. చైనా ప్రపంచంలోనే రేర్ ఎర్త్ ఎలిమెంట్స్‌లో దాదాపుగా 90 శాతం ఉత్పత్తిని కలిగి ఉంది. ఇది రక్షణ, ఎలక్ట్రిక్ వాహనాలు,ఎనర్జీ అండ్ ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల్లో ఉపయోగిస్తారు. రేర్ ఎర్త్ మూలకాల్లో 17ఉన్నాయి. సమారియం, గాడోలినియం, టెర్బియం, డిస్ప్రోసియం, లుటేటియం, స్కాండియం, యట్రియం సంబంధిత వస్తువులతో సహా ఏడు వర్గాల మధ్యస్థ, భారీ అరుదైన ఎర్త్‌లను ఎగుమతి నియంత్రణ జాబితాలో ఉంచారు. ట్రంప్ సుంకాలు విధించానే చైనా బెంబేలెత్తి పోలేదు. ధీటుగా ప్రతీకార సుంకాలు విధించింది. అమెరికాకు అవసరమైన అనేక వస్తువుల ఎగుమతులను నిషేధించింది. దీంతో ఇప్పుడు ట్రంప్ గిలగిల కొట్టుకుంటున్నాడు. అలాంటి ధైర్యం మనం కూడా చేయాలి. కీలెరిగి వాత పెట్టాలి. ట్రంప్ బెదిరింపులకు లొంగకుండా దౌత్యపరంగా హెచ్చరికలు చేయాలి. మనదేశం నుంచి కూడా అనేక రకాల వస్తువులను అమెరికా కొనుగోలు చేస్తోంది. అందులో అత్యంత ముఖ్యమైనవేవో ఉంటాయి. వాటి విషయంలో మనం కూడా చైనా లాగా మంకుపట్టాలి. అప్పుడు ట్రంప్ దిగివస్తాడు. అక్కడి భారతీయులకు కూడా ఇది ముఖ్యం. ఎందుకంటే దేశంలో ఇప్పటికే ఆహార ద్రవ్యోల్బణం తీవ్రంగా ఉంది. అమెరికా సుంకాలు విధిస్తే మన విదేశీ మారక నిల్వలు పడిపోతాయి. ఇప్పటికే దేశీయంగా మన యువత నిరుద్యోగం ఎదుర్కొంటోంది. ఎలాగూ అమెరికాలో ఉద్యోగావకాశాలు తగ్గాయి. యూరప్ దేశాల్లోనూ ఇదే దుస్థితి ఉంది. మనతిండి మనం తింటూ..మన పనులను మనం చేసుకుంటే స్వయం శక్తిని అవలంబించుకోవాలి. అదేపనిగా అమెరికా లాంటి దేశాలపై ఆధారపడకుండా చూసుకోవాలి. దేశంలో ప్రస్తుత పరిస్థితులును చర్చించాలి. ఆర్థికంగా అనేక విషయాలు చర్చించాల్సి ఉంది. ప్రధానంగా పెట్రో, గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయి. జిఎస్టీ పేరుతో ప్రజల నడ్డి విరుస్తున్నారు. నిరుద్యోగం ఇంతని చెప్పడానికి లేదు. ఉద్యోగాల కల్పన, ఉద్యోగాల భర్తీ, ఉపాధి అవకాశాలు అసలు లేకుండా పోయాయి. యువత సర్టిఫికెట్లు పట్టుకుని విదేశాలకు చెక్కేస్తున్నారు. ఈ దేశంలో బతకలేమని కూలీలు గల్ఫ్ దేశాలకు వెళుతున్నారు. రైతులకు మద్దతు ధరలు ధైర్యం దక్కడం లేదు. బియ్యం ధరలు అమాంతంగా పెరిగాయి. ఉప్పులు,పప్పులు మొదలు నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగాయి. గృహసంబంధ సిమెంట్, ఇసుక, ఇనుము తదితర వస్తువుల ధరలు విపరీతంగా పెంచేస్తున్నారు. సామాన్యులు ఇల్లు కొనుక్కుని బతికే అవకాశం లేకుండా చేశారు. బ్ఆయంకుల రుణాలు కూడా తీల్చి పిప్పి చేస్తున్నాయి. కేవలం ప్రభుత్వం కట్టించే ఇళ్లపై ఆధారపడేలా చేస్తున్నారు. ఇదంతా కూడా అభివృద్ధికి నమూనా ఎలా అవుతుందన్నది చర్చించాలి. ప్రధాని మోడీ చెబుతున్న వికసిత్ భారత్ కళ్లముందే వెక్కిరిస్తోంది. బేటీపడావో..బేటీ బచావో నినాదంగా మారింది. అమ్మాయిలు చదువుకునే పరిస్థితి లేదు. వారికి కనీస రక్షణా లేదు. కనీసం బాలికా విద్యకు అవసరమైన రుణాలకు కూడా వెసలుబాటు లేదు. వ్యవసాయాన్ని సాంకేతికతను జోడించడంతో దేశీయంగా ఉపాధి రంగాన్ని పరుగులు పెట్టించాలి. నిజానికి వ్యవసాయ రంగం అతిపెద్ద పరిశ్రమగా పాలకులు గుర్తించడం లేదు. దీనిని గుర్తించి అనుబంధ పరిశ్రమలు చేపడితే దేశంలో సగం నిరుద్యోగం పోతుంది. అలాగే దేశీయంగా పంటలకు ప్రాధాన్యం పెరుగుతుంది. నగదు రహిత ఆరోగ్య సేవలు పొందే విధంగా బీమా పథకం అమలు, పబ్లిక్ హెల్త్ సెంటర్లలో అన్ని పరీక్షలు, మందులు ఉచితంగా అందించే స్థాయికి వైద్యరంగం బలపడాలి. మహిళలు, యువత, నిరుపేదలు, రైతులు సంక్షేమమే లక్ష్యంగా దేశంలో విధానాలు మారాలి. ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను సత్వరమే భర్తీ చేయాలి. స్టార్టప్‌లను ప్రోత్సహించడానికి చర్యలు తీసుకోవాలి. దేశాన్ని గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా మార్చి ఉపాధి అవకాశాలు పెంచు తామని బిజెపి చేసిన హామీలు అమలు చేసుకోవడానికిదే సరైన తరుణం. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు మద్దతుగా ముద్ర రుణాలను సరళీకరించాలి. ఈ క్రమంలో వ్యవసాయ ఎగుమతులు పెంచుకోవాలి. మనవద్ద పండుతున్న మిర్చి, పత్తి, పసుపు, అల్లం వంటి వాణిజ్య పంటలను ప్రపంచ దేశాలకు విరివిగా ఎగుమతి చేయడం ద్వారా ఆదాయాలను సమకూర్చు కోవాలి. ఇటీవల ఆక్వా ఎగగుమతులపై ట్రంప్ ప్రభావం పడింది. దానిపై దృష్టి సారించాలి. చైనా లాగా మానవవనరులను ఉపయోగించి వస్తూత్పత్తిని పెంచుకోవాలి. ప్రపంచ దేశాలపై ఆధారపడే విధానం పోవాలి. అప్పుడే దేశం ఆర్థికంగా బలోపతేం కాగలదు. నిరుద్యోగం సమిసి పోగలదు. చైనా తరహాలో కఠినంగా సాగితేనే ఇది సాధ్యమని గుర్తించాలి.

# ట్రంప్ సుంకాల ప్రభావంపై ఆలోచించాలి



### దేశీయంగా సన్నద్ధతను సంతరించాలి

### మేధావులు,రాజకీయ, ఆర్థికవేత్తలతో చర్చించాలి

న్యూఢిల్లీ : ట్రంప్ అమెరికా అధ్యక్షుడయ్యాక మన పరిస్థితి ఎలా ఉందో బేరీజు వేసుకునే సమయం వచ్చింది. నిరుద్యోగ భారతాన్ని ఇంకెంతో కాలం నెట్టుకు రావడం సాధ్యం కాదని మోడీ గుర్తించాలి. ఈ క్రమంలో అమెరికా ప్రభావంపై దేశీయంగా చర్చించాలి. మేధావులు, ఆర్థికవేత్తలు, విదేశీ నిపుణలతో పాటు రాజకీయనేతలో వరుసగా చర్చలు చేయాలి. ఇందులో సిగ్గుపడాల్సిన పనిలేదు. విపక్ష పార్టీలు నిజాలు అడిగినంతనే బిజెపి అగ్గిమీద గుగ్గిలం కావడం కూడా సరికాదు. పదేళ్ల పదవీ కాలంలో నిరుద్యోగులను అగాధంలోకి నెట్టిన మోడీ బృందానికి సహజంగానే విమర్శలను జీర్ణించుకునే స్థాయి లేదు. ఉద్యోగ కల్పనలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విఫలమయ్యారని గణాంకాలే వెల్లడిస్తున్నా ఒప్పుకునే ధైర్యం చేయడం లేదు. దీనికితోడు ఉన్నప్రభుత్వరంగ సంస్థలను నిస్సిగ్గుగా అమ్ముతున్నా.. గట్టిగా నిలదీసే నేతలు బిజెపిలో కూడా లేరు. అంతెందుకు పార్లమెంటులో ఏ సమస్యపైనా చర్చించే ధైర్యం కూడా మోడీ చేయడం లేదు.సత్యాలను కూడా అంగీకరించలేని స్థితికి ఆ పార్టీ చేరింది. విలువలతో కూడాని రాజకీయాలు నెరిపే బిజెపికి ఇప్పుడు అసత్యాలు మాట్లడడమే అలవాటుగా చేసుకుంది. కార్పోరేట్ల సలహాలతో వారు చెప్పిన రీతిలోనే పాలన సాగుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. తాము చెప్పిందే వేదం అన్న రీతిలో పాలన సాగిస్తున్న తీరు సరికాదు. చంద్రబాబు లాంటి వారు ఇప్పటికైనా స్పందించాలి. మోడీ విధానాలకు తందానా అనకుండా అంతర్గగత చర్చలకు పట్టుబట్టాలి. అన్నీ ఘనతలు సాధించామని, భారత్ ఉజ్వలంగా ఉందని గొప్పలకు పోవడం మానుకోవాలి. ఆర్థిక ఉపద్రవం ముంచుకు వస్తున్న వేళ జాగ్రత్తలు తీసుకోవడంలో తప్పులేదు. దేశంలో నిరుద్యోగం 46 ఏళ్ల గరిష్ఠానికి చేరింది. సమస్యలపై గొంతుచించుకుని అరిచినా వినిపించుకునే స్థాయిని మోడీ దాటిపోయారు. నిరుద్యోగం పెరిగిందని, ఏటా రెండుకోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని నిలదీస్తున్నా సమాధానం ఇచ్చే ధైర్యం మోడీకి లేదు. అసలు తమను పట్టించుకున్న పాపాన పోవడం లేదని అన్ని వర్గాలు వాదిస్తున్నా పట్టించుకోవడం లేదు. ఎన్నికల ముందు, పార్లమెంటు సమావేశాల సందర్భంగా నీతి వాక్యాలు చెప్పడం తప్ప సమస్యల కోణంలో చూడడం లేదు. కేంద్రంలో తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఏయే రంగాల్లో ఎలాంటి సానుకూల మార్పులు తీసుకు వచ్చిందీ చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసు కోవడం లేదు. రాష్ట్రాలకు ఒరగబెట్టిందీ ఏమీ లేకున్నా గణాంకాలతో వివరించేందుకు పదేపదే ప్రయత్నాలు చేయడంతప్ప మరేమీ లేదు. జిఎస్టీ లక్షలాదిమంది ఉద్యోగ, ఉపాధి అవకాశాలను దెబ్బతీసింది. చాయ్ అమ్మానని గొప్పలు చెప్పే ప్రధాని మోడీ,గ్రామాల్లో చాయ్ అమ్మేవాళ్లకు కూడా కష్టకాలం తీసుకుని వచ్చారు. ఎంతోమంది ఆర్థిక వేత్తలు, ఆర్థిక నిపుణులు ప్రస్తుత విపరిణామాలను ఏకరువు పెట్టినా పట్టించుకోవడం లేదు. పలు స్వతంత్ర నివేదికలు ఇప్పటికే ఈ విషయాన్ని కుండబద్దలు కొట్టాయి. నిజానికి ఇది ప్రతి నిరుద్యోగి చేస్తున్న ఆక్రందన. దేశంలో ఉద్యోగాలు రావు. వస్తూత్పత్తి పెరిగినా అనుబంధ రంగాలు బలపడలేదు. వ్యవసాయం దివాళా తీసింది. పండించిన పంటలకు మద్దతు ధరలు రావడం లేదు. వ్యవసాయా నుబంధ పరిశ్రమలు పెట్టి నిరుద్యోగాన్ని రూపుమాపకుండా ఉపన్యాసాలతో కాలం వెళ్ల దీసారు. ఉద్యోగాలు కల్పిస్తానని, మేకిన్ ఇండియా అంటూ ఊదరగొట్టిన మోదీ వైఫల్యాన్ని కాలంగడుపుతున్నారు. దేశంలో నిరుద్యోగ సమస్య తీర్చే ప్రయత్నాలు జరిగివుంటే పరిస్థితి ఎందుకింత దారుణంగా ఉంటుంది. దీనికితోడు రూపాయి విలువ పడిపోతూ, ద్రవ్యోల్బణం పెరుగుతూ పోతుందే తప్ప అభివృద్ధి గణాంకాలు ముందుకు సాగడం లేదు. దేశవ్యాప్తంగా ఉపాధి అవకాశాలు ఎలా సన్నగిల్లాయో లెక్కలుచూస్తే తెలుస్తుంది. దేశంలోని పట్టణ ప్రాంతాల్లో 7.8శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 5.3శాతం చొప్పున నిరుద్యోగిత ఉందని, సగటున 6శాతం పైనేనని గణాంకాలు తెలుపుతున్నాయి. నల్లధనాన్ని తవ్వితీయ డమనే ప్రకటిత లక్ష్యాన్ని సాధించకపోగా, నలుపును తెల్లగా మార్చి, చక్కగా ఉన్న భారత ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేసింది. మనది మిశ్రమ ఆర్థిక వ్యవస్థ. దీనిని గుర్తించి పన్నులను హేతుబద్ధీ కరించాలి. పోపుల డబ్బాలో కూడబెట్టుకున్న దానికి సైతం జిఎస్టీ కట్టే దరిద్రం దాపురించింది. కోట్లాది ఉద్యోగ ఉపాధి అవకాశాలు సృష్టిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తరువాత కొంతకాలం అవే మాటలతో మేకిన్ ఇండియా పాట కూడా పాడారు. ఆర్థిక వ్యవస్థ నాశనం చేసి ఇప్పుడు ఆత్మనిర్భర భారత్ జపం చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. గత 45 ఏళ్లలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితి దాపురించలేదు. దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందుతున్నా అది అసమతుల్యంగా ఉండడం వల్ల తగినన్ని ఉద్యోగాల సృష్టి జరగక లక్షలాది మంది నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. ఎప్పుడూ లేనంత నిరుద్యోగం ఇప్పుడు ఉన్నదనీ, కోట్లాది ఉద్యోగాలు సృష్టిస్తామన్న మోదీ హామీ అమలు కాలేదు. ఈ క్రమంలో అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో విస్తృత చర్చ జరగాల్సి ఉంది.

## ధాన్యం సేకరణలో పొరుగు కూలీలు

### ఏటా తరలివస్తున్న వేలాదిమంది

నిజామాబాద్ : జిల్లాలో ధాన్యం సేకరణకు రెండు నెలల సమయం పట్టనుంది. ప్రతి సీజన్‌లో నెలరోజుల ముందుగానే కొనుగోలుపై నిర్ణయం తీసుకుని ఏర్పాట్లు చేసేవారు. ధాన్యం కేంద్రాల గుర్తింపుతో పాటు మౌలిక వసతులను అన్ని గ్రామాల పరిధిలో సమకూర్చేవారు. కొనుగోలుకు అవసరమైన గన్ని బ్యాగులు ముందే సిద్ధం చేసి ధాన్యం సేకరించేవారు. వెంట వెంటనే వాహనాలను సమకూర్చి ధాన్యాన్ని మిల్లులకు తరలించేవారు. ధాన్యం సేకరణలో కూలీలు కూడా బాగా అవసరం ఉంది. ధాన్యం సేకరణ కోసం సుమారు 12వేల మంది కూలీల అవసరం ఉంటుందని అంచనా. కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు వెంటనే ధాన్యం తరలించేందుకు సిద్ధమవుతున్నారు. కొనుగోలు కు అవసరమైన గన్నిబ్యాగులు, కూలీలు, వాహనాలపై దృష్టిపెట్టి ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. బీహార్, మహారాష్ట్ర నుంచి కూలీలు వచ్చి పనిచేస్తున్నారు. ప్రతి సంవత్సరం ధాన్యం సేకరణ సమయంలో బీహార్, మహారాష్ట్ర నుంచి కూలీలను రప్పించి ధాన్యం సేకరిస్తున్నారు. ఈ దఫా కూడా సహకార సొసైటీల ద్వారానే ప్రయత్నాలు చేస్తున్నారు. జిల్లాలో ధాన్యం సేకరణ తర్వాత తరలించేందుకు వాహనాల అవసరం ఎక్కువగా ఉంది. అలాగే లారీలను అందుబాటులో ఉంచాలని కోరారు. వారి నుంచి లారీల వివరాలను కూడా తీసుకున్నారు. ఇవి సరిపోకపోతే గ్రామాల పరిధిలో ట్రాక్టర్‌లు, డీసీఎంలకు అవకాశం ఇచ్చి ధాన్యం తరలించాలని నిర్ణయించారు. తరలింపునకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు జిల్లాతో పాటు ఇతర జిల్లాల వాహనాలను కూడా అవసరమైతే వినియోగించుకునేందుకు సిద్ధమవుతున్నారు. యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడంతో పనులు కొనసాగిస్తున్నారు. కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ధాన్యం సేకరిస్తున్నారు. ప్రస్తుతం జిల్లాలో ఎక్కువ గ్రామాల్లో రైతులు వరి కోతలు మొదలుపెట్టినందున కొనుగోలు కేంద్రాలు ప్రారంభించగానే ధాన్యం ఎక్కువగా వచ్చే అవకాశం ఉండడంతో ముందస్తుగా ఏర్పాట్లు చేసి కొనుగోలు ప్రారంభించేందుకు ఏర్పాట్లను చేస్తున్నారు. సమయం తక్కువగా ఉన్న ఏ ఇబ్బందులు లేకుండా కొనుగోలు జరిగేవిధంగా ఈ ఏర్పాట్లను చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో ప్రతి సీజన్‌లో రికార్డు స్థాయిలో ధాన్యం సేకరించినందున మొదట కొన్ని రోజులు చిన్న చిన్న సమస్యలు ఏర్పడిన వాటిని పరిష్కరించుకుంటూ ధాన్యం సేకరణ పూర్తిచేస్తామని వారు తెలిపారు. సమయం తక్కువ ఇచ్చిన గన్నిబ్యాగులు, ఇతర ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నామని వారు తెలిపారు.

## తిరుమలలో విఐపిలకే ప్రాధాన్యం

### సామాన్యులకు దక్కని దర్శనభాగ్యం

తిరుమల : తిరుమలలో వేసవి రద్దీ కొనసాగుతోంది. కంపార్ట్‌మెంట్లో నిండి బయటకు క్యూలు కడుతున్నారు. ఏటా ఇదే తంతు సాగుతోంది. విఐపిలు పదేపదే రావడంతో వారికోసం దర్శనాలను నిలిపివేస్తున్నారు. వారి రాకను నియంత్రిస్తామన్న హామీ నెరవేరడం లేదు.తిరుమల శ్రీవారిని సామాన్యులు మాత్రమే దర్శించుకునేలా ఆంక్షలు విధించాలని భక్తులుకోరుతున్నారు. రద్దీ ఉన్న సమయాల్లోనూ విఐపిలు రావడం వల్ల తీవ్రిబ్బందులు కలుగుతున్నాయని, సామాన్యులకు దర్శనం కలగడం లేదని భక్తులు ఆవేదన చెందుతున్నారు. భక్తులు తమ ఆపదల మొక్కులు తీర్చుకోవడానికి వస్తారని అలాంటి సమయంలో ఆంక్షలు విధించడం సరికాదన్నారు. అయినా దేవుడికి భక్తుడికి మధ్య అధికారుల పెత్తనం ఏంటని భక్తులు ప్రశ్నిస్తున్నారు. తిరుమలలో ముందు భక్తులకు సత్వర దర్శనం కలిగేలా విఐపిలను నియంత్రించాలని అన్నారు. ఆ నిబంధనేదో ముందు ప్రజాప్రతినిధులకు విధించాలని అంటున్నారు. తిరుమల ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పుణ్యక్షేత్రం. కావడంతో దేశ విదేశాల నుంచి భక్తులు శ్రీవారిని దర్శించుకుంటారు.

## శ్రీశైలం దారిలో వన్యప్రాణుల రక్షణ

### వాహనాలపై నిషేధంతో సత్ఫలితాలు


శ్రీశైలం : నల్లమల అటవీ ప్రాంతమైన హైదరాబాద్- శ్రీశైలం జాతీయ రహదారిపై రాత్రివేళ ప్రయాణలను నిషేధించిన తరవాత సత్ఫలితాలు ఇస్తున్నాయని స్థానికులు అంటున్నారు. వాహనాల వేగం నిరోధించాలని అన్నారు. ఇక్కడ వాహనాల వేగం కారణంగా అటవీ జంతువులు వాటి కింద పడి చనిపోవడంతో ఈ చర్య తీసుకున్నారు. దీంతోపాటు రాత్రివేళ ఈ మార్గంలో వాహనాల రాకపోకలపై నిషేధం విధించారు. అటవీ ప్రాంతంలో జాతీయ రహదారిపై వేగంగా వెళుతున్న వాహనాల వల్ల పలు వన్యప్రాణులు మరణించిన నేపథ్యంలో కొత్తగా వాహనాల వేగనియంత్రణకు చర్యలు తీసుకోవాలని సర్కారు నిర్ణయించింది. ఇటీవల స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు, వైద్యులు, ఇంజనీర్లతో జరిపిన వన్యప్రాణుల సర్వేలో వెల్లడైన వాస్తవాలతో ఇకనుంచి వన్యప్రాణుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. దీంతోపాటు రాత్రి 9 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు నల్లమల అటవీ ప్రాంతం గుండా వెళ్లే జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలను నిషేధించాలని నిర్ణయించారు. అభయారణ్యంలో రోడ్డు ప్రమాదాల బారినుంచి వన్యప్రాణుల పరిరక్షణ కోసం హైదరాబాద్- శ్రీశైలం జాతీయ రహదారిపై వాహనాలు 40 కిలోమీటర్ల వేగం కంటే ఎక్కువగా నడపరాదని తెలంగాణ సర్కారు ఆదేశాలు జారీ చేసింది.

## వ్యవసాయరంగంపై ఆసక్తిని పెరగాలి

కరీంనగర్ : శాస్త్ర సాంకేతిక రంగం అభివృద్ధి చెందుతున్నా నేడు యువత పట్టణాల్లో ఉద్యోగాలు చేసేందుకే అధికంగా ఆసక్తిని చూపుతున్నారని కృషి విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు అన్నారు. పిల్లల తల్లిదండ్రులు అదే రీతిలో ఉన్నారని తెలిపారు. తరచూ వ్యవసాయ నైపుణ్యతపై శిక్షణ నిర్వహిస్తు న్నారు. గ్రామీణ ప్రాంతంలో రైతాంగానికి సరైన అవగాహన లేక, సేద్యంలో పలురకాలుగా ఇబ్బందులు పడుతున్నా రన్నారు. గ్రామీణ యువతకు సేద్యంలో మెలకువలు, తక్కువ వ్యయంతో అధిక దిగుబడి, మార్కెటింగ్, సేంద్రియ సేద్యం, తెగుళ్ల గుర్తింపుతో పాటు అంశాలపై కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు శిక్షణను ఇస్తారన్నారు.

## వివేకం ఉంటే రాణించవచ్చు !

తిరుమల : మనిషి ధనవంతుడే కావచ్చు, విద్యావంతుడే కావచ్చు, సర్వాంగ సుందరుడే కావచ్చు కాని బుద్ధిమంతుడు కాకపోతే ఆ ధనం, విద్య, సౌందర్యం ఎందుకూ కొరగావు. బుద్ధిమంతుడు అంటే ఏకసంథాగ్రాహి, మహామేధావి అని కాదు- సద్బుద్ధి కలవాడని అర్థం. సద్బుద్ధి అంటే వివేకంతో కూడిన బుద్ధిశక్తి. మంచీచెడుల మధ్య తేడా తెలియడమే వివేకం. మనిషికి బుద్ధిశక్తి ఉన్నా వివేకం లేకపోతే అది వక్రమార్గం పడుతుంది. మనిషికి గొప్ప తెలివితేటలు లేకపోయినా పెద్దగా ఇబ్బంది లేదు కాని దుర్బుద్ధి ఉంటే చాలా ప్రమాదకరం. మనిషి ఎదిగినా, దిగజారినా, పేరు ప్రఖ్యాతులు గడించినా, అపఖ్యాతి మూటకట్టుకున్నా- అదంతా బుద్ధి మహిమే. ఇహపరాలు రెండూ బుద్ధి చేతుల్లోనే ఉంటాయి. సద్బుద్ధి ఉంటే మంచి స్నేహితులు, శీల సంపద, గౌరవ మర్యాదలు, సత్సంబంధాలు, మనోనిర్మలత, ఆత్మవివేచన కలిగి ఉంటారు. దుర్బుద్ధి ఉంటే కపటత్వం, అసూయాద్వేషం, అసహనాలు ఆవరిస్తాయి. మనిషి దేహాంగాలన్నీ దివ్యంగా పనిచేస్తున్నా, బుద్ధి ఒక్కటి వక్రంగా పనిచేస్తే చాలు- జీవితం పతనమవుతుంది.



ఆధ్యాత్మికం

# పోలీస్ సిబ్బంది ఆరోగ్యంగా ఉంటేనే శాంతి భద్రతలు పరిరక్షణ

◆ రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ◆ రామగుండం పోలీస్ కమీషనరేట్‌లో మెగా హెల్త్ క్యాంప్








**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** పోలీస్ సిబ్బంది ఆరోగ్యంగా ఉంటే శాంతి భద్రతలు పరిరక్షణతోపాటు, ప్రజలకు మరింత మెరుగైన సేవలందించగలమని, నిరంతరం విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారులు, సిబ్బంది, హెూంగార్డ్స్‌తోపాటు వారి కుటుంబ సభ్యులు, విశ్రాంతి పోలీస్ ఉద్యోగుల కోసం ప్రత్యేక ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రామగుండం కమిషనరేట్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన ఈ మెగా వైద్య శిబిరానికి పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. రేని హాస్పిటల్ కరీంనగర్, కేర్ హాస్పిటల్ హైదరాబాద్, శ్రీకాంత్ డెంటల్ హాస్పిటల్ గోదావరిఖని, మాక్స్ విజన్ వరంగల్, మంచిర్యాల ప్రభుత్వం హాస్పిటల్ డాక్టర్ సునీల్, సైకియాట్రిస్ట్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ ఉచిత మెగా హెల్త్ క్యాంపులో జనరల్ ఫిజిషియన్, కార్డియాలజీ, గైనకాలజీ, ఆర్థోపెడిక్, న్యూరాలజీ, గైనకాలజిస్ట్, సిపిఆర్ స్పెషలిస్ట్, ఆప్తాల్మాలజిస్ట్, కంటి విభాగాలకు చెందిన వైద్య నిపుణులు పోలీస్ సిబ్బందితోపాటు వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలను నిర్వహించారు. డాక్టర్ల సూచన మేరకు షుగర్, ఈసిజి, 2డిఇకో, సిఎఫ్‌టి, కంటి, దంతాలకు సంబంధించిన పరీక్షలు నిర్వహించారు. అత్యవసర పరిస్థితులలో ప్రథమ చికిత్స అయిన సిపిఆర్ విధానాన్ని ఎలా చేయాలనే విషయంపై స్పెషలిస్ట్ డాక్టర్లు సిబ్బందికి వివరించారు. సిపి కూడా స్వయంగా సిపిఆర్ చేసే విధానాన్ని చేశారు. ఈ వైద్య శిబిరంలో పోలీస్ కమిషనర్ సైతం కంటి పరీక్షలను నిర్వహించుకున్నారు. ఈ శిబిరానికి వచ్చిన పోలీస్ సిబ్బంది ఎలాంటి వ్యాధులతో భాధపడుతున్నారు... వారు ఎలాంటి జాగ్రత్తలను తీసుకోవాల్సి ఉంటుందని పోలీస్ కమిషనర్ వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించుకున్న పోలీస్ సిబ్బంది కేవలం పరీక్షలతో సరిపెట్టుకోకుండా డాక్టర్లు సూచించిన సలహాలను పాటిస్తూ సమయానికి మందులను తీసుకుంటూ సిబ్బంది ఆరోగ్యంగా ఉండాలని, ముఖ్యంగా సిబ్బంది విధి నిర్వహణలో ఎన్ని ఒత్తిళ్ళు ఉన్న ఆరోగ్యం కోసం నిరంతరం వ్యాయామం, యోగ చేయడంతోపాటు రోజు వారి జీవితంలో ఆహరపు అలవాట్లలో మార్పు అవరసమని తెలిపారు. ఈ వైద్య శిబిరంకు ఆసుపత్రుల యాజమాన్యాలకు, వైద్యులకు, సిబ్బందికి పోలీస్ కమిషనర్ అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ డిసిపిలు అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్, ట్రాఫిక్ ఎసిపి నరసింహులు, ఎసిపి మల్లారెడ్డి, ఎఆర్ ఎసిపి ప్రతాప్‌తోపాటు ఎసిపిలు, ఆర్ఐలు, ఇన్‌స్పెక్టర్లు, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచలింగం, ఆర్ఎస్ఐలు, ఎస్ఐలు, ఆసుపత్రుల వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు పర్యవేక్షణకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**- కోనుగోలు అంశంలో సమస్యల పై రైతులు 08728-224045 నెంబర్‌కు ఫోన్ చేయాలి: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లాలో యాసంగి పంట ధాన్యం కొనుగోలు పర్యవేక్షణకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో షెడ్యూల్ విడుదల చేశారు.పెద్దపల్లి జిల్లాలో యాసంగి పంట ధాన్యం కొనుగోలు పక్కాగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని, నాణ్యమైన పంటను మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తున్నామని, సన్న రకం ధాన్యానికి క్వింటాల్ 500 రూపాయల బోనస్ సైతం అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. జిల్లాలో ఐకెపి, ఫ్యాక్స్ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు గోన సంచులు, లారీల ట్రాన్స్పోర్ట్ విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా 7995050780 ఫోన్ నెంబర్ కు కాల్ చేయాలని కలెక్టర్ తెలిపారు.ధాన్యం కొనుగోలు కోసం ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ కొనుగోలు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తుందని రైతులకు ధాన్యం కొనుగోలు అంశంలో ఎటువంటి ఫిర్యాదులు సమస్యలు ఉన్న వెంటనే కంట్రోల్ రూమ్ నెంబర్ 08728-224045 కు ఫోన్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.




## ఎర్రబెల్లి రాజకీయ సన్యాసం వట్టి బూటకం

**- 100 పడకల ఆసుపత్రిపై దయాకర్ రావు వ్యాఖ్యలు సిగ్గుచేటు**



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** రాజకీయ సన్యాసం తీసుకుంటానని పదేపదే ప్రకటించడం.. మాట మార్చడం మాజీ మంత్రి దయాకర్ రావుకు అలవాటుగా మారిందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యా నాయక్ అన్నారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ తో కలిసి హామ్యా నాయక్ మాట్లాడారు. 100 పడకల ఆసుపత్రి, మినీ ట్యాంక్ బండ్ పై దయాకర్ రావు వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి మంత్రిగా పనిచేసి మినీ ట్యాంక్ బండ్,ఆస్పత్రిని నిర్మించకుండా నిర్లక్ష్యం చేశాడని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుస్తుందని ఎర్రబెల్లి పగటి కలలు కంటున్నాడని, ఆయన కలలు కల్లలు గానే మిగిలిపోతాయన్నారు. తొర్రూరు మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ ఒక్క కౌన్సిలర్ స్థానం కూడా గెలవదని, చైర్మన్, వైస్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయం అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపును ఏ శక్తి ఆపలేదన్నారు.తొర్రూరు ఎంపీపీ, జడ్పిటిసి స్థానాలతో పాటు సర్పంచ్ ఎంపీటీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందన్నారు. ఎర్రబెల్లిని పాలకుర్తి ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించారని, దయాకర్ రావు ఓటమి నుంచి ఇంకా తేరుకోలేదని, అభద్రతాభావంతో అధికార పార్టీపై విమర్శలు చేస్తున్నాడన్నారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచాయన్నారు. సన్న బియ్యం పంపిణీ, మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, రూ.500 లకు సబ్సిడీ గ్యాస్, ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, యువ వికాసం పథకం ద్వారా పేదలకు లబ్ధి అందే విధంగా కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి ప్రదాత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని, ఝాన్సీ రెడ్డి లను విమర్శించే నైతిక హక్కు ఎర్రబెల్లి దయాకర్ రావు లేదని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం పై చేస్తున్న విమర్శలను మానుకోకపోతే పాలకుర్తి ప్రజలు తగ్గిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఏఎంసీ డైరెక్టర్లు కాందాడి అచ్చిరెడ్డి,కంచర్ల వెంకటాచారి,కాంగ్రెస్ నాయకులు మంగళపల్లి రామచంద్రయ్య, జీనుగా సురేందర్ రెడ్డి,దొంగరి శంకర్, రాజేష్ నాయక్, ముద్దం మహబూబ్ రెడ్డి,మిత్తింటి హరీష్, లాక్య నాయక్,సహదేవ్, చిదిరాల రవి, చిన్న కోటయ్య, ప్రవీణ్ నాయక్,హపావత్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## భగవతి, ఆర్వీన్ ట్రీ పాఠశాలలో అబాకస్ ప్రతిభా పరీక్ష...







**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 16(ది క్రైమ్ న్యూస్):** భగవతి, ఆర్విన్ ట్రీ పాఠశాలలలో ప్రైమరీ స్థాయిలోని విద్యార్థులకు నిర్వహించబడిన అబాకస్ ప్రతిభా పరీక్షలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులందరికీ పాఠశాల చైర్మన్ రమణరావు బంగారు పతకాలను బహూకరించి వారిని అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులలో ప్రాథమిక స్థాయిలోనే గణిత నైపుణ్యాలను పెంపొందించే ప్రయత్నంలో భాగమే అబాకస్ శిక్షణ అని, ఇది వారిలో పరిజ్ఞానాన్ని పెంపొందించే దిశగా తోడ్పడుతుందని తెలియజేశారు. ఇదేవిధంగా విద్యార్థులు ఎంతో కృషి చేయాలని తెలియజేస్తూ అబాకస్ ప్రతిభ పరీక్షలు పాల్గొన్న ప్రతి విద్యార్థిని అభినందించారు.

## బయోమెడికల్ రీసర్చ్ అంశంలో పెద్దపల్లివాసికి డాక్టరేట్



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఇన్వెస్టిగేటింగ్ ది ఇంపాక్ట్ అఫ్ మెషన్ లర్నింగ్ ఇన్ ఆక్సిలిరేటింగ్ డ్రగ్ డిస్కవరీ అండ్ బయోమెడికల్ రీసర్చ్ అంశంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పెద్దపల్లివాసికి డాక్టరేట్ లభించింది. వివరాలిలా ఉన్నాయి పెద్దపల్లిలోని మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో అసోసియేట్ ప్రొఫేసరుగా పనిచేస్తున్న అడిచర్ల రమేష్ పై అంశంపై గతకొంతకాలంగా ప్రయోగాలు చేస్తున్నాడు. రమేష్ ప్రయోగాలను గుర్తించిన హర్యానా రాష్ట్రం కైతల్ జిల్లాలోని నీలం యూనివర్సిటి అధికారులు ఆయనకు డాక్టరేటు ప్రకటించి అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, తన ప్రయోగాలకు తగిన గుర్తింపు లభించడం ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా రమేష్ డాక్టరేటు అందుకోవడం పట్ల పట్టణానికి చెందిన ప్రముఖులు అభినందనలు తెలిపారు.

## రంగపేట గ్రామ అంగన్వాడి కేంద్రంలో పోషణ అభియాన్ కార్యక్రమం...



**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 16(ది క్రైమ్ న్యూస్):** మానకొండూర్ మండలం చెంజర్ల సెక్టరు పరిధి లోని రంగపేట గ్రామం యొక్క అంగన్వాడి కేంద్రం లో పోషణ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బాలింతలు, చిన్న పిల్లలకు ప్రీ స్కూల్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం ఎల్ హెచ్ పి వైద్యురాలు స్వప్న బాలికలు, బాలింతలు, గర్భిణీలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వారి ఆరోగ్య స్థితి గురించి తెలుసుకొని ఆరోగ్య సూచనలు చేశారు, పిల్లల పెరుగుదల, గర్భిణీలు బాలింతల ఎదుగుదలకు పౌష్టిక ఆహారం, పోషణలో తీసుకోవాల్సిన జాగ్రతలు వివరించారు. పిల్లల చేత ప్రీ స్కూల్ యాక్టివిటీస్ చేయించారు. గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతం నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి తిరుపతి అమూల్యమైన సూచనలు ఇచ్చారు. అలాగే పిల్లలతో కలిసి మంచి పాట తో పోషణ అభియాన్ కార్యక్రమం చాలా సంతోషకరంగా జరిగింది. ఈ కార్యక్రమం లో స్కూల్ టీచర్స్, అంగన్వాడీ టీచర్ గోపు మంజుల, కెల్లడ, పోచంపల్లి, మద్దికుంట అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎమ్ లు, ఆశా వర్కర్లు, పిల్లలు, పిల్లల తల్లితండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంతటి వారైనా సహించేది లేదు

**- ప్రభుత్వ భూమి ఆక్రమిస్తే కఠిన చర్యలు - ధర్మారం తహశీల్దార్ ఎం.డి వకీల్**

**ధర్మారం,ఏప్రిల్,16 (ది క్రైమ్ న్యూస్ ):** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ధర్మారం మండల కేంద్రం లోని ప్రభుత్వ భూమి సర్వే నెం.476 లో భూ అక్రమ దారులను గుర్తించి నాలుగు ప్రదేశములలో వారియొక్క తాత్కాలిక నిర్మాణాలను జెసిబి ద్వారా తొలగించటం జరిగిందని ధర్మారం తహసిల్దార్ ఎం.డి వకీల్ తెలిపారు. 0.24 గుంటలు భూమి ప్రభుత్వ స్వాధీనం లోనికి తీసుకోనీ ఆక్రమణ భూమిలో రక్షణ నిమిత్తం కంచే ఏర్పాటు చెయ్యడం జరుగుతుందనీ తెలిపారు ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న ఎంతటి వారినైనా సహించేది లేదని చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమములో మండల గిర్దవార్ వరలక్ష్మి, నవీన్ మరియు రెవెన్యూ సిబ్బంది సాగర్, రాజయ్య, కర్ణకార్, తిరుపతి పాల్గొన్నారు.



# భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమాలను విజయవంతం చేయాలి

- ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 28 వరకు భూ భారతి పై అవగాహన కార్యక్రమాల నిర్వహణ
- భూ భారతి అవగాహన కార్యక్రమాల నిర్వహణ షెడ్యూల్ విడుదల చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ప్రజలకు ఉన్న భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ చట్టం భూ భారతి పై అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో షెడ్యూల్ విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 28 వరకు పెద్దపల్లి జిల్లాల్లో మండల స్థాయిలో భూ భారతి చట్టం పై ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని, ఈ అవగాహన కార్యక్రమాలకు రెవెన్యూ డివిజన్ అధికారులు, అదనపు కలెక్టర్ ( రెవెన్యూ) , జిల్లా కలెక్టర్ హాజరై ప్రజలకు చట్టంలోని అంశాలను వివరిస్తారని కలెక్టర్ తెలిపారు. ఏప్రిల్ 17 న ఉదయం 10 గంటలకు అంతర్గాం మండలంలోని బ్రాహ్మణపల్లి రైతు వేదిక వద్ద,మధ్యాహ్నం 2 గంటలకు రామగుండం మండలంలోని ఎన్టిపిసి మిల్లినియం హాల్ వద్ద, ఏప్రిల్ 19న ఉదయం 10 గంటలకు ధర్మారం మండలంలోని నందిమేడారం రైతు వేదిక వద్ద, ఏప్రిల్ 21 న ఉదయం 10 గంటలకు ఎలిగేడు మండలంలోని ఎలిగేడు రైతు వేదిక వద్ద, మధ్యాహ్నం 2 గంటలకు జూలపల్లి మండలంలోని గోల్డెన్ ఫంక్షన్ హాల్ హాల్ వద్ద, ఏప్రిల్ 22న ఉదయం 10 గంటలకు రామగిరి లోని సెంటినరీ కాలనీ సింగరేణి కమ్యూనిటీ హాల్ వద్ద, మధ్యాహ్నం 2 గంటలకు కమాన్ పూర్ మండలంలోని నాగారం రైతు వేదిక వద్ద , ఏప్రిల్ 23న ఉదయం 10 గంటలకు మంథని మండలంలోని నాగారం రైతు వేదిక వద్ద, ఏప్రిల్ 24న ఉదయం 10 గంటలకు ఓదెల మండలం లోని ఓదెల రైతు వేదిక వద్ద, మధ్యాహ్నం 2 గంటలకు ముత్తారం మండలంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద, ఏప్రిల్ 25న ఉదయం 10 గంటలకు పాలకుర్తి మండలం లోని పాలకుర్తి రైతు వేదిక వద్ద, మధ్యాహ్నం 2 గంటలకు శ్రీరాం పూర్ మండలంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ వద్ద, ఏప్రిల్ 26న ఉదయం 10 గంటలకు సుల్తానాబాద్ మండలం లోని సుద్దాల రైతు వేదిక వద్ద, ఏప్రిల్ 28న ఉదయం 10 గంటలకు పెద్దపల్లి మండలంలోని బ్రాహ్మణపల్లి రైతు వేదిక వద్ద




, భూ భారతి చట్టం పై అవగాహన కార్యక్రమాలు జరుగుతాయని, జిల్లాలోని రైతులు, భూ యజమాన్యులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు తమ మండలాల పరిధిలో జరిగే అవగాహన కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

# పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

## - ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ

**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 16(ది క్రైమ్ న్యూస్):** పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ అన్నారు.కరీంనగర్ అర్బన్ ప్రాజెక్టు కోతిరాంపూర్, కట్టరాంపూర్ సెక్టార్ లోని త్రివేణి గోదావరి , ఆదర్శ ధరణి ఐసిడిఎస్ , మెప్మా ల ఆధ్వర్యంలో పోషన్ పక్వాడా ప్రోగ్రాం లో భాగంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ మాట్లాడుతూ పోషన్ పక్వాడా కార్యక్రమాలు ప్రతి అంగన్వాడి సెంటర్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆధునిక కాలంలో రసాయనిక ఎరువుల వినియోగంతో పండించిన పంటల వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయన్నారు . అందువల్ల ఊర్లో ఇంటి వద్ద పండించిన కూరగాయలను తల్లులు , గర్భిణీలకు అందించాలని సూచించారు. ఆహారపు అలవాట్ల గురించి ఇంటింటికి వెళ్లి అవగాహన పెంచాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల ఎత్తులు బరువులు పరీక్షించి అవసరమైన పౌష్టికాహారాన్ని అందించాలని కోరారు. పిల్లల వయసుకు తగినబరువు,ఎత్తు లేకపోవడం వలన కలిగే నష్టాల గురించి ఆమె ఈ సందర్భంగా తెలియజేశారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని గర్భిణీలు బాలింతలు పిల్లలకు పోషణ విలువలతో కూడిన ఆహారం , బాలామృతం ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేశారు.



అలాగే గర్భిణీలు నార్మల్ డెలివరీ కోసం ప్రయత్నం చేయాలని , పుట్టిన గంటలోపు మురుపాలు పిల్లలకు తాగించాలన్నారు. నిత్యజీవితంలో మిల్లెట్స్ యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. పిల్లల్ని వీలైనంతవరకు ఫోన్లకు, సోషల్ మీడియాకు దూరంగా ఉంచాలని, వాటి వల్ల లాభం కన్నా నష్టమే ఎక్కువ ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్, బిసి సతీష్ ,మెప్మా సీఈవో అంజలి, బిజెపి ఈస్ట్ జోన్ జనరల్ సెక్రెటరీ మాసం గణేష్ , ఆర్ పి రమాదేవి అంగన్వాడి టీచర్లు, మహిళా సమాఖ్య సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి





**హుజురాబాద్ ఏప్రిల్ 16 (ది క్రైమ్ న్యూస్):** హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో, తుమ్మనపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. తూకం యంత్రాలు, తేమ యంత్రాలు పనితీరును పరిశీలించారు. కల్లాల వద్ద సన్నాలు, దొడ్డు రకం ధాన్యాలను వేరువేరుగా ఏర్పాటు చేయాలని సూచించారు. సేకరించిన వివరాలను, మిల్లింగ్ కు పంపే ధాన్యం వివరాలకు సంబంధించిన రిజిస్టర్లు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు.నిర్దిష్ట తేమ శాతానికి రాగానే ధాన్యం కొనుగోలు చేయాలని, సేకరించిన ధాన్యాన్ని వెనువెంటనే మిల్లులకు తరలించాలని ఆదేశించారు. కట్టింగు, కోతలు లేకుండా కొనుగోళ్లు జరపాలని అన్నారు. అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా తార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. 48 గంటల్లోగా రైతులకు ధాన్యం వచ్చేలా ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు.కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి కొనుగోలు కేంద్రాలకు వచ్చే మహిళలకు, ఉపాధి హామీ కూలీలకు 'ఆరోగ్య మహిళ' ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని మెడికల్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, తహసీల్దార్ కనకయ్య, ఎంపిడిఓ సునీత, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ఏఈఓ సౌమ్య ఉన్నారు.

# ఘనంగా పూజలందుకున్న గణనాథుడు

## - సంకటాలు తొలగించే సంకట హర చతుర్థి

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఏప్రిల్ 16:** శ్రీ విశ్వావసు నామ సంవత్సరము చైత్ర మాసం కృష్ణ పక్షం బుధవారం రోజున సంకష్ట హర చతుర్థి వేడుకలు భక్తులు ఘనంగా నిర్వహించుకున్నారు. దేవతలలో ప్రథమంగా పూజలందుకునే గణనాథుని పూజిస్తే అంతా శుభం జరుగుతుంది. అలాంటి గణపతి ని సంకష్ట హర చతుర్థి రోజున దర్శించుకుంటే దైనందిన జీవితంలో ఎదుర్కొంటున్న సమస్యలన్నీ తొలగిపోతాయని శాస్త్రాల్లో చెప్పబడింది. జీవితంలో ఎదుర్కొంటున్న సమస్యలను అధికమించడానికి సంకష్టహర చతుర్థి రోజున ఉపవాస దీక్ష చేపట్టడం ఎంతో శుభదాయకం. సంకష్టహర చతుర్థి రోజున శ్రీ విఘ్నేశ్వరుని పూజిస్తే అన్ని సంకటాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. మంథని పట్టణంలోని శ్రీ మహా గణపతి దేవాలయంలో సిద్ధి – బుద్ధి సమేతంగా కొలువుతీరిన మహా గణనాథున్ని సంకష్టహర చతుర్థిని పురస్కరించుకొని భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ప్రతి నెలలో పౌర్ణమి తర్వాత వచ్చే చవితి తిథి రోజున సంకష్టహర చతుర్థి వస్తుంది. చంద్రోదయం అనంతరం స్వామివారి పూజ చేసి భోజనం చేయడం చతుర్థి యొక్క ప్రత్యేకత. ఈ రోజున ఉపవాస దీక్ష స్వీకరిస్తే జీవితంలో ఎదుర్కొంటున్న విఘ్నాలన్ని తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ సందర్భంగా శ్రీ మహాగణత దేవాలయాన్ని ఎంతో అందంగా అలంకరించారు. దేవతలలో మొట్టమొదట పూజించబడే ఎంతో విశిష్టత కలిగిన శ్రీ విఘ్నేశ్వరున్ని పూజించడం వల్ల అన్ని కష్టాలు తొలగిపోయి అంతా శుభం జరుగుతుందనే విశ్వాసంతో సంకష్టహర చతుర్థి దీక్షను స్వీకరిస్తారు. ఈ రోజున విఘ్నేశ్వరునికి ఇష్టమైన గరిక ( దూర్వాలు ) సమర్పించడం అలాగే 21 ఉండ్రాళ్ళుగాని, ఫలములు గాని నైవేద్యంగా సమర్పిస్తే విఘ్నేశ్వరునికి ప్రీతిపాత్రలవుతారు. ఈ రోజున రాత్రి 9.24 నిమిషములకు చంద్రోదయం అనంతరం భోజనం చేయడం ఈ దీక్ష ప్రాధాన్యత. ఆలయ పూజారి పల్లి రాము భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల ఏర్పాట్లు చేశారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ల పెంపు కై ప్రత్యేక కార్యాచరణ ఏర్పాటు చేసుకోవాలి

## - ఎంఇఓ సీతాలక్ష్మి



**ధర్మపురి, ఏప్రిల్ 16, (ది క్రైమ్ న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అడ్మిషన్ల పెంపు కై ప్రత్యేక కార్యాచరణను ఏర్పాటు చేసుకోవాలని ఉపాధ్యాయులతో ఎంఇఓ సీతాలక్ష్మి అన్నారు. బుధవారం ధర్మపురి మండల ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో 2025-26 విద్యాసంవత్సరంలో అత్యధిక సంఖ్యలో విద్యార్థుల అడ్మిషన్లు నమోదే లక్ష్యంగా పనిచేయాలని నేడు స్థానిక ధర్మపురి జెడ్పి హెచ్ ఎస్ గర్ల్స్ హైస్కూల్ లో మండల విద్యాధికారిణి ఎస్. సీతాలక్ష్మి కాంప్లెక్స్ హై స్కూల్స్, ఎం ఎం ఓ లతో మరియు సమస్త ప్రధానోపాధ్యాయుల సమన్వయ సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీతాలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే ప్రైవేట్ పాఠశాలలకు ధీటైన విద్యాబోధన జరుగుతుందని నిరూపించాలని సీతాలక్ష్మి పేర్కొన్నారు. ఆధునిక సాంకేతిక బోధనోపకరణాల పరికల్పన వినియోగం, ప్రతి తరగతిలో స్మార్ట్ టీవీ ల ద్వారా కృత్రిమ మేధాశక్తి సమన్వయంతో విద్యాబోధన, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉపకారవేతనాలు, మధ్యాహ్న భోజనం, చక్కటి క్రీడా మైదానాలు, సైన్స్ ల్యాబ్ లు, గ్రంథాలయం, అన్ని వసతులతో పక్కా భవనాలు ఇంకెన్నో వసతులతో స్వచంద వాతావరణంలో ఉత్తమ విద్యాబోధన జరుగుతుందని విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఎంఇఓ ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తోడ్పడే మొదలగు అంశాలకు ప్రభుత్వ పాఠశాలను అనుకూలమైనవని పోషకులు అందరికీ ముందస్తుగా వచ్చే విద్యా సంవత్సరానికి వారి పిల్లల్ని చేర్చే విధంగా ప్రతి ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు కృషిచేసి ధర్మపురి మండల స్థాయిలో అత్యధిక సంఖ్య లో విద్యార్థుల నమోదు చేయించే ప్రక్రియ చేపట్టాలని ఎంఇఓ ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి మండల ఎం ఎం ఓ శంకరయ్య, కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు కే. శ్రీనివాస్, కే. ప్రభాకర్, మురళి పాల్గొన్నారు.

# నేల రాలిన పంటలను పరిశీలించిన ఏవో



**ముత్తారం.ఏప్రిల్.16.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలోని అడవిశ్రీరాంపూర్, ఓడేడు, ముత్తారం గ్రామాల్లో మంగళవారం రాత్రి కురిసిన వడగండ్ల వానతో నేలకొరిగిన వరి, మామిడి పంటలను మండల వ్యవసాయ అధికారి అనూష సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సుమారు 2000 ఎకరాల్లో వరి, 40 ఎకరాల్లో మామిడి తోటలకు నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా అంచనా వేయడం జరిగిందని అన్నారు. మైదంబండలోని రాజు అనే రైతుకు చెందిన అరటి తోట కూడా నేలమట్టం అయినట్లు మా దృష్టికి వచ్చిందని,త్వరలోనే మండలంలోని అన్ని గ్రామాల్లో పర్యటించి నేలమట్టం అయినా పంట వివరాలను సేకరించి ఉన్నత అధికారులకు నివేదిక పంపనున్నట్లు ఏవో అనూష తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు శ్రీలేఖ, మనీషా, రైతులు ఉన్నారు.

## ఆర్జీ-త్రీ టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడుకి మాతృ వియోగం

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఏప్రిల్ 16:** సెంటినరీ కాలనీకి చెందిన టీబీజీకేఎస్ యూనియన్ అర్జీ-త్రీ ఉపాధ్యక్షులు నాగేల్లి సాంబయ్య మాతృమూర్తి గట్టమ్మ బుధవారం సాయంత్రం పరమపదించారు.హన్మకొండ జిల్లా వేలేరు మండలంలోని ఎర్రబెల్లి లో ఆమె మరణించారు. ఆమె మృతి పట్ల సెంటినరీ కాలనీ చెందిన టీబీజీకే యూనియన్, ఇతర యూనియన్ నాయకులు, ప్రజా ప్రతినిధులు సంతాపం వెలబుచ్చారు.



# చెరువుల ఏర్పాటుకై సింగరేణి స్థలాల పరిశీలన



**యైటింక్లయిన్ కాలని. (ది క్రైమ్ న్యూస్):** సింగరేణి కార్పొరేట్ అధికారులు బుధవారం రామగుండం రెండవ ఏరియాలో చెరువుల ఏర్పాటుకై స్థలాలు పరిశీలించారు. పర్యావరణహిత మైనింగ్ ను పాటిస్తూ, కోట్ల సంఖ్యలో మొక్కలు నాటి దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న సింగరేణి సంస్థ, తాజాగా సింగరేణి సంస్థ సింగరేణి ఛైర్మెన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ఇచ్చిన ఆదేశాల మేరకు "సింగరేణి నీటి బిందువు జల సింధువు" అనే కార్యక్రమంలో భాగంగా, ఇక్కడికి వచ్చిన కార్పొరేట్ జీఎం ఎన్విరాన్మెంట్ ఫారెస్ట్ కార్పొరేట్ సైదులు, జీఎం సివిల్ కార్పొరేట్ సూర్యనారాయణ, ఏరియా అధికారులను వెంట తీసుకుని ఏరియాలోని స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేట్ జీఎం లు మాట్లాడుతూ.. చెరువులను, కుంటలను అభివృద్ది చేయడం వల్ల, భూగర్భ జలాలు, నీటి నిలువ పెరిగి సకల జీవరాసులకు, జలచరాలకు, పంటలకు, సింగరేణి ఉద్యోగులకు, పరిసర ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన త్రాగు నీరు, సాగునీరు పుష్కలంగా అందుతుందన్నారు. తద్వారా జల వనరుల పెరుగుదలతో ఈ ప్రాంత జీవా వరణ పరిరక్షణ కూడా సాధ్యమవుతుందని వారు పేర్కొన్నారు. వారి వెంట ఏరియా డిజిఎం సివిల్ ధనుంజయ, ఏరియా పర్యావరణ అధికారి సురేష్ బాబు, సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, ఇఇ సివిల్ వినయ్ సాగర్, ఫారెస్ట్ అధికారి నవిన్ కుమార్ పాల్గొన్నారు.


## స్కిల్ డెవలప్మెంట్ పై ఎంఓయూ చేసుకున్న హెచ్ఆర్డీ జీఎం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఏప్రిల్ 16:** సింగరేణిలో స్కిల్ డెవలప్మెంట్ పై ఎంఓయూ హెచ్ఆర్డీ జీఎం గుంజపడుగు రఘుపతి హైదరాబాదుకు చెందిన ఆర్.డి. ఎస్.డి.ఈ రీజినల్ డైరెక్టర్ కె. శ్రీనివాసరావు తో బుధవారం ఎం ఓ యు చేసుకున్నారు. సీంఎండీ నునవాత్ బలరాం, డైరెక్టర్లు డీ.సత్యనారాయణరావు, కొప్పుల.వెంకటేశ్వర్లు, ఎల్.వి.సూర్యనారాయణ ఆదేశాలతో రీజినల్ డైరెక్టరేట్ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్ప్రెన్యూర్షిప్ తో ఎం.ఓ.యూ కుదుర్చుకున్నామని జీఎం రఘుపతి తెలిపారు.. పట్టణాలు, గ్రామాల చుట్టూ కోల్బెల్ట్ ప్రాంతంలో ఇప్పటికే మందమర్రి, రామగుండంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణా కేంద్రాలను ప్రారంభించమని తెలిపారు. త్వరలో భూపాలపల్లిలో ప్రారంభించాలని యోచిస్తోన్నామన్నారు. రీజినల్ డైరెక్టర్ కె.శ్రీనివాసరావు, జీఎం జి.రఘుపతి ఎంఓయు ఫైళ్లను మార్చుకున్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం నారాయణరావు, ఆర్.డి.ఎస్.డి ప్రిన్సిపాల్ డి సుధాకర్ వైస్ ప్రిన్సిపాల్ వృషరుది ఉన్నారు.

## అకాల వర్షం.. రైతులు ఆగమాగం..





**ముత్తారం.ఏప్రిల్.16.(ది క్రైమ్ న్యూస్):** మంగళవారం రాత్రి కురిసిన ఆకాల వర్గానికి ముత్తారం మండల రైతులు కన్నీరు మున్నీరయ్యారు. గ్రామాల్లోని కల్లాల వద్ద రైతులు ఆరబోసిన ధాన్యం పూర్తిగా తడిసింది. అంతేకాకుండా దశకు వచ్చిన వరిపంట ధాన్యం రాలి నేలమట్టమయింది. ఓడేడులో ఓ రైతుకు చెందిన మామిడి కాయలు గాలులకు పూర్తిగా రాలిపోయాయి.పలు చోట్ల చెట్లు విరిగి పోవడంతో విద్యుత్తు స్తంభాలు విరిగి ముత్తారంలో విద్యుత్తు సరఫరా మంగళవారం రాత్రి పూర్తిగా నిలిచిపోయింది.దీంతో ముత్తారం గ్రామస్తులు రాత్రంత చీకట్లోనే గడిపారు. విద్యుత్తు అధికారులు ఉదయం నుండి సాయంత్రం వరకు శ్రమించి విద్యుత్తు సరఫరాను పునరుద్ధరించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం..



**ముత్తారం.ఏప్రిల్.16.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండల కేంద్రం, అడవి శ్రీరాంపూర్లో ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్యాక్స్ చైర్మన్ అల్లాడి యాదగిరిరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించాలని అన్నారు. ధాన్యం కటింగ్ లేకుండా వడ్లు కొంటున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు రమణారెడ్డి, మల్లయ్య, గోపాల్ రావు, పార్వతి, సిఓ ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఎం ఎల్ సి కొమురయ్యకు ఘణ సన్మానం

**- వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ సోమారపు లావణ్య**



**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లికి మొదటి సారిగా విచ్చేసిన టీచర్స్ ఎం ఎల్ సి కొమరయ్య ని నిన్న సాయంత్రం నందన గార్డెనర్స్ లో రామగుండం బీజేపీ నాయకుల తో కలిసి వారిని శాల్వాతో సత్కరించిన వన్ నేషన వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ సోమారపు లావణ్య వారి గెలుపు విద్యార్థుల కు, మరియు ఉపాధ్యాయులకు ఎంతో మనోబలం మరియు అభివృద్ధికి దోహద పడుతుందని తెలియచేసారు. పెద్దపల్లి జిల్లాలోఉన్న ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక వసతులు కలిపించడానికి ఎన్ టి పి సి, సింగరేణి సి ఎస్ ఆర్ నిధులు సమకూరిస్తె ఆ నిధులు సద్వినియోగం అవుతుందని వారికి విన్నవించడం జరిగిందని తెలియచేసారు. దానికి వారు సానుకూలంగా స్పందించారని తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబెర్ సుల్వ లక్ష్మినర్సయ్య, మహావాది రామన్నా, అడ్వకేట్ చంద్ర శేఖర్, మండల్ అధ్యక్షుడు నవీన్, చుక్కల రాములు, బూడిద రమేష్, కొమ్మాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి చరిత్రలో సువర్ణధ్యాయం

### • ఒడిశాలో బొగ్గు గని ప్రారంభం








**యైటింక్లయిన్ కాలని. (ది క్రైమ్ న్యూస్):** ఒడిశా రాష్ట్రంలో సింగరేణి బొగ్గు గని ఏర్పాటు. తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణం. 13 దశాబ్దాల సింగరేణి చరిత్రలో నైనీ గని ప్రారంభం ఒక సువర్ణాధ్యాయం. నైనీ గనిని వర్చువల్ గా ప్రారంభించిన రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, ఆర్థిక, ఇంధన శాఖామంత్రి భట్టి విక్రమార్కమల్లు. సింగరేణి సంస్థ 136 సంవత్సరాల సుదీర్ఘ చరిత్రలో తొలిసారిగా ఇతర రాష్ట్రంలో బొగ్గు గని ప్రారంభించు కోవడం సువర్ణ అధ్యాయమని, ఇందుకు ఒడిశా రాష్ట్రంలో నైనీ గని ప్రారంభంతో సింగరేణి తన విశ్వవ్యాప్త విస్తరణకు శ్రీకారం చుట్టిందని, రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, ఆర్థిక, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్కమల్లు అభిప్రాయ పడినట్లు, సింగరేణి రామగుండం కార్పొరేట్ భవన్ అధికార ప్రతినిధి బుధవారం ఒక సుదీర్ఘ ప్రకటన విడుదల చేశారు. మహాత్మా జ్యోతి రావు పూలే ప్రజా భవన్ నుంచి ఆయన ఒడిశా రాష్ట్రంలో సింగరేణి చేపట్టిన నైనీ బొగ్గు బ్లాక్ ను వర్చువల్ గా ప్రారంభినట్లు ఆయన ఆ ప్రకటనలో తెలిపారు. ఈ బొగ్గు బ్లాక్ను సింగరేణి కి కేటాయించి తొమ్మిది ఏళ్ళు అయినప్పటికీ వివిధ రకాల అనుమతులు అందడంలో జరిగిన జాప్యం వల్ల ప్రారంభానికి నోచుకోలేదని, ఏడాది క్రితం ప్రజా ప్రభుత్వం కొలువు దీరిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, తాను కేంద్ర బొగ్గు శాఖ మంత్రిని పలుమార్లు కలిసి పూర్తి అనుమతులకు సానుకూలత సాధించినట్లు తెలిపారు. ప్రభుత్వం చూపిన ప్రత్యేక చొరవ వల్లే, ఏడాదిలోనే గనిని ప్రారంభించుకోవడం ప్రజా ప్రభుత్వానికి సింగరేణి అభివృద్ధిపై ఉన్న నిబద్ధతను తెలియ జేస్తుందని వెల్లడించారు. నేడు ఒడిశాలో ప్రారంభించిన నైనీ బొగ్గు బ్లాకు సింగరేణి విస్తరణలో ఒక తొలి అడుగు గా ఆయన అభివర్ణించారు. ఇక్కడి నుండి ఇతర రాష్ట్రాలకు ఇతర దేశాలకు కూడా సింగరేణి విస్తరిస్తుందనీ, త్వరలో సింగరేణి గ్లోబల్ కంపెనీగా రూపుదిద్దుకోనుందని ఆయన పేర్కొన్నారు. నైనీ గని ప్రారంభానికి సహకరించిన కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డికి, ఒడిశా ప్రాంతానికి చెందిన కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ఒడిశా రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ, స్థానిక ఎమ్మెల్యే అగస్తీ బెహరా, ఇతర ప్రజాప్రతినిధులకు ఆయన ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. గత ఏడాది జులైలో తన ఒడిశా పర్యటన సందర్భంగా అంగూల్ ప్రాంత అభివృద్ధికి తాను ఇచ్చిన ప్రతీ హామీని త్వరలోనే సింగరేణి సంస్థ అమలు చేస్తుందని, ఆ ప్రాంత సర్వతో ముఖాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, సింగరేణి ప్రభుత్వ రంగ సంస్థ అని, కేవలం వాణిజ్యం కోసం పనిచేసే కంపెనీ కాదని, సామాజిక స్పృహతో స్థానికంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని భరోసా ఇచ్చారు. అంగూల్ ప్రాంత ప్రజల ఉపాధి అవకాశాలు మరింతగా మెరుగుపరచడం కోరకు 1600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని కూడా నైనీ కి సమీపంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించ డం జరిగిందని ఆయన పేర్కొన్నారు, దీనికి సంబంధించిన స్థల సేకరణకు ఒడిశా ప్రభుత్వం సహకరించాల్సిందిగా ఆయన కోరారు. తెలంగాణ ప్రజలందరి తరఫున, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తరఫున ఒడిశా రాష్ట్ర యావత్ ప్రజానీకానికి ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలియ జేసినట్లు ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రికి, సింగరేణి సీఎండీ కృత్షతలు తెలియజేశారు. నైనీ ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహించిన సింగరేణి సంస్థ సీఎండీ ఎన్. బలరామ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు చూపిన చొరవకు కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ప్రజా భవన్ నుంచి ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, ఓఎస్డీ సురేందర్ రెడ్డి, సింగరేణి ఈడీ (కోల్ మూమెంట్) ఎస్ది.ఎం.సుభానీ, నైనీ బొగ్గు బ్లాకు నుండి సంస్థ డైరెక్టర్లు ఎల్వీ. సూర్యనారాయణ, కె. వెంకటేశ్వర్లు, నైనీ బ్లాకు జనరల్ మేనేజర్ టి. శ్రీనివాసరావు లు పాల్గొన్నట్లు ఆ ప్రకటనలో అధికార ప్రతినిధి వివరించారు.

# ఉచిత ఆర్మీ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

### • గోదావరిఖని ఎసిపి మడత రమేష్





**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** అగ్ని వీర్ రిక్రూట్ మెంట్ టెస్టులో ఉత్తీర్ణతను సాధించేందుకు అందిస్తున్న ఉచిత శిక్షణను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని గోదావరిఖని ఎసిపి మడత రమేష్ సూచించారు. గోదావరిఖని సిఇఆర్ క్లబ్లో అగ్ని వీర్ ఆర్మీ రిక్యూమెంట్ ఫిజికల్, రాత పరీక్షకు సన్నదం అయ్యే అభ్యర్థులకు ఉచిత శిక్షణలో భాగంగా స్టడీ మెటీరియల్ను బుధవారం గోదావరిఖని ఎసిపి మడత రమేష్, వన్టౌన్ సిఐ ఇంద్రసేనా రెడ్డిల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎసిపి మాట్లాడుతూ అగ్నివీర్ ద్వారా ఇండియన్ ఆర్మీ వింగ్లోకి రిక్రూట్మెంట్ కోసం జిల్లాలో అర్హత, ఆసక్తి గల అభ్యర్థులకు రాత పరీక్ష, దేహదారుఢ్య శిక్షణను అందించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, స్టేడియంలో రిట్కెర్డ్ ఆర్మీ జవాన్ల పర్యవేక్షణలో రన్నింగ్, మెడికల్, ఇతర ఫిజికల్ టెస్టులు అర్హత సాధించడానికి అన్ని రకాల శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా రాత పరీక్షల కోసం శిక్షణ ఇస్తామన్నారు. దీన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగ సాధనకై పట్టుదలతో నిరంతర శ్రమతో కష్టపడి అందరు ఉద్యోగాలు సాధించి దేశ భద్రత, ప్రజా రక్షణలో భాగస్వాములు కావాలని, తమ పిల్లలు ఉన్నత స్థాయిలో ఉండాలని, ఉద్యోగాలు సాధించాలనే తల్లిదండ్రుల కోరికను నెరవేర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిపాల్రెడ్డి, టీచింగ్ ఫాకల్టీ పాల్గొన్నారు.

# రజతోత్సవ సభ రాష్ట్రానికి వెలుగునిస్తుంది...

- గొప్ప ఆశయం కోసం ఆవిర్భవించిన బీఆర్ఎస్
- సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించిన ఏకైక పార్టీ
- 27న గ్రామ గ్రామాన గులాబీ జెండా ఎగరాలి
- కెసిఆర్ సభకు భారీగా తరలి రావాలి
- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్







**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఏప్రిల్ 16:** ఈనెల 27న వరంగల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ రాష్ట్రానికి వెలుగునిస్తుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ధీమ వ్యక్తం చేశారు. బుధవారం మంథని పట్టణంలోని రాజగృహాలో ముత్తారం, రామగిరి, కమాన్పూర్, మంథని మండలాల ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించి , అనంతరం రజతోత్సవ బహిరంగ సభ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఒక గొప్ప ఆశయం కోసం ఆవిర్భవించి ఆ ఆశయాన్ని సాధించిన ఏకైక పార్టీ అని ఆయన అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ గా పుట్టి 24 సంవత్సరాలు పూర్తి చేసుకొని ప్రస్తుతం 25 సంవత్సరం లో విజయవంతంగా అడుగు పెడుతున్న సందర్భంగా అధినేత కేసీఆర్ పిలుపు మేరకు ఏప్రిల్ 27 న నిర్వహించబోయే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, ఏప్రిల్ 27 గులాబీ పార్టీ పండుగ రోజని, ఆ రోజు గ్రామ గ్రామాన గులాబీ జెండాలు రెపరెపలాడాలని అన్నారు.మంథని నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో భీఆర్ఎస్ కార్యకర్తలు గులాబీ జెండా ను ఆవిష్కరించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని అంశాల్లో విఫలమవుతోందని హామీల అమలు దగ్గర నుంచి, పాలనా పరమైన నిర్ణయాల వరకు అభాసు పాలవుతోందని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తే సహించేది లేదని.. కార్యకర్తలకు అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. కేసీఆర్ స్పీచ్ కోసం ప్రజలంతా ఉత్కంఠంగా ఎదురు చూస్తున్నారన్నారు. ఎప్పటికైనా తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని అన్నారు. ఈనెల 27న వరంగల్ లో జరగనున్న భీఆర్ఎస్ రజతోత్సవ సభకు సకాలంలో చేరుకునేలా బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు అంతా సిద్ధం కావాలన్నారు.

# గ్రామాల్లో ఐకెపి కొనుగోలు సెంటర్లు ప్రారంభం

- ఐకేపీ కేంద్రాల్లో మద్దతు ధర పొందాలి - రామగిరి మండలంలోని పలు ఐకెపి సెంటర్లను ప్రారంభించారు
- కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన కమాన్పూర్ పిఏసిఎస్ చైర్మన్ ఇనుగంటి భాస్కరరావు

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఏప్రిల్ 16:** రైతులు తాము పండించిన పంటను ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించి మద్దతు ధరను పొందాలని కమాన్పూర్ పిఏసిఎస్ చైర్మన్ ఇనుగంటి భాస్కరరావు అన్నారు. బుధవారం ఆయన రామగిరి మండలం లోని పన్నూరు, కల్వచర్ల, గొల్లపల్లి, నాగేపెల్లి గ్రామాలలో పిఏసిఎస్ సెంటర్లను కమాన్పూర్ పిఏసిఎస్ చైర్మన్ ఇనుగంటి భాస్కరరావు, రామగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి రామగిరి మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులు ధాన్యాన్ని తగిన నాణ్యతా ప్రమాణాలతో కొనుగోలు కేంద్రాలకు తరలించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. రైతులు దళారీల చెంతకు వెళ్లకుండా మహిళా సంఘాల ద్వారా వడ్లు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఇంతకు ముందు పిఏసిఎస్ ద్వారా కొనుగోలు జరిగేవని చెప్పారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఈ ప్రభుత్వం ఐకేపీ కేంద్రాలను మహిళలకి ఇచ్చిందని తెలిపారు. అదే విధంగా రైతులు ఐకేపీ సెంటర్ వారికి సహకరించాలని వడ్లను 14 నుండి 17 మధ్య మ్యాచర్ వచ్చే విధంగా ఎండబెట్టాలని సూచించారు.ప్రభుత్వం కొనుగోలు చేసిన వడ్లకి మద్దతు ధర ఉంటుందని తెలిపారు. అదే దళారులకి అమ్మినట్లయితే తక్కువ రూపాయలకి కొనుగోలు జరుగుతుందని రైతులు వారిని నమ్మి మోసపోవద్దని సూచించారు. కొనుగోలు జరిగిన తరువాత 72 గంటలలో





డబ్బులు రైతుల బ్యాంకు ఖాతాల్లో వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో కమాన్పూర్ పిఏసిఎస్ చైర్మన్ ఇనుగంటి భాస్కరరావు, కాంగ్రెస్ పార్టీపార్టీ అధ్యక్షులు రోడ్డ బాపన్న, తాజా మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క-కొమురయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి ఎల్లే రామ్మూర్తి, గంట రమణారెడ్డి, ఎంపీటీసీలు కొట్టే సందీప్, ముత్యాల శ్రీనివాస్, తీగల సమ్మయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు కండే పోశం, సర్పంచులు గంట పద్మ, ఏండి.మంజూర్, టౌన్ అధ్యక్షులు కాటన్ సత్యం, గ్రామ శాఖ అధ్యక్షులు కల్వచర్ల సారయ్య, హమాలి సంఘం రైతులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మిక సంఘం పోరాట ఫలితంగానే వడదెబ్బ బాధితులకు నాలుగు లక్షల పరిహారం

**- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్**





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఏప్రిల్ 16:** మంథని మండలం కాకలపల్లి గ్రామంలో ఉపాధి కూలీలతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడదెబ్బతో చనిపోయిన వ్యవసాయ కార్మికులకు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని అనేక సంవత్సరాలుగా చేసిన పోరాటాల ఫలితంగానే కాంగ్రెస్ ప్రభుత్వం వడదెబ్బతో చనిపోయిన కుటుంబాలకు నాలుగు లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించి జీవో జారీ చేసిందని నాలుగు లక్షలు కాకుండా పదిలక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం కూడా ఎక్స్గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు.అలాగే ఉపాధి హామీ ప్రారంభమైన నాటి నుండి ఇప్పటివరకు కూలీల డబ్బులు ఇవ్వలేదని వెంటనే విడుదల చేసి పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ అడ్లూరి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**ధర్మపురి, ఏప్రిల్ 16, (ది క్రైమ్ న్యూస్):** ధర్మపురి మండలం ధమ్మన్నపేట గ్రామానికి చెందిన శ్రీనివాస్ ఉపాధి నిమిత్తం దుబాయ్ వెళ్ళి అక్కడ ఇటీవల హత్యకు గురికాగ విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లు బుధవారం శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వివరాలు అడిగి తెలుసుకోనీ 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని శ్రీనివాస్ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధి నిమిత్తం దుబాయ్ వెళ్ళిన శ్రీనివాస్ అక్కడ హత్యకు గురికావడం చాలా బాధాకరమని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామని, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇండియన్ ఎంబెస్సీ అధికారులతో మాట్లాడి శ్రీనివాస్ మృతదేహాన్ని వీలైనంత త్వరగా స్వదేశానికి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటుందని, శ్రీనివాస్ కొడుకుకి అవుట్సోర్సింగ్ జాబ్ తో పాటు ఇందిరమ్మ ఇళ్లు, ఎం ఆర్ ఐ పాలసీ కింద ప్రభుత్వం తరపున 5 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియాను కూడా అందించే విధంగా చూస్తామని తెలిపారు. ఈ పరామర్శలో వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జీతాల కోసం మూడు నెలలుగా ఎదురుచూపులు

**- ఫీల్డ్ అసిస్టెంట్లదే కీలక బాధ్యత**

**- ఉపాధి ఫీల్డ్ హామీ అసిస్టెంట్ల ఆవేదన**



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఏప్రిల్ 16:** గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు అత్యంత ముఖ్యమైన గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, ఉద్యోగ భద్రత కల్పించి, కనీస వేతనాలు అమలు చేయాలని రామగిరి మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శైలజ రాణి కి ఐఎన్టీయూసీ యూనియన్ ఫీల్డ్ అసిస్టెంట్ లు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఐఎన్టీయూసీ ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బుధవారం రోజు నిరసన కార్యక్రమాలలో భాగంగా రామగిరి మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ కి మూడు నెలల పెండింగ్ వేతనాలు, మేని పేస్టో లో పెట్టిన ప్రకారంగా ఎఫ్టీఈ, పే స్కేల్, ఉద్యోగ భద్రత, హెల్త్ కార్డులు, ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను పరిష్కరించాలని ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న సిబ్బందికి సకాలంలో వేతనాలు అందక తీవ్ర అవస్థలు పడుతున్నామని మూడు నెలలుగా జీతాలు రాకపోవడంతో పస్తులతో కాలం వెళ్లదీస్తున్నామని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఉపాధి హామీ పథకంలో కూలీలతో పనులు చేయించడం, సకాలంలో వేతనాలు అందించడంలో సాంకేతిక, క్షేత్రస్థాయి సిబ్బంది విధులు నిర్వహిస్తారు. క్రమం తప్పకుండా కూలీలతో పనులు చేయిస్తూ కేంద్రం నుంచి వీలైనంత మేరకు నిధులు రప్పించడంలో ప్రధాన పాత్ర పోషిస్తారు.కానీవేతనాలుఅందక ఇబ్బందులు పడుతున్నామని చెప్తున్నారు.ఉపాధి కూలీలకు ఎంత ఎక్కువగా పనులు కల్పిస్తే అంత భారీ మొత్తంలో నిధులు విడుదలవుతాయి. కూలీలకు ఎక్కువ పనిదినాలు కల్పించే బాధ్యతలో ఫీల్డ్ అసిస్టెంట్లు కీలక భాగస్వాములు. వారికి నెలకు వేల వేతనం.ఉపాధి పనుల్లో హరితహారం, డంపింగ్ యార్డులు, నీటినిల్వ పనులు, పండ్లతోటల పెంపకం, నర్సరీల నిర్వహణ, చెరువుల్లో పూడికతీత వంటి పనులను పర్యవేక్షిస్తుంటారు. ఇంత చేస్తున్నా సకాలంలో వేతనాలు అందడం లేదని వారు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల ఫీల్డ్ అసిస్టెంట్లు, పెరవేణి కొమరయ్య, ముప్పిడి నాగేష్, ఎంజాల సతీష్, కన్నూరి రాజయ్య, ఎడ్లపల్లి సంపత్, సందవేన జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## వెల్లుల్లి తింటే మగవారికి సూపర్ బెనిఫిట్స్

వెల్లుల్లి అందరి వంటిళ్లలో ఎప్పుడూ కనిపించేదే. అది లేకుండా ఏ కర్రీ చేయరు. వెల్లుల్లిలో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయని మనం తరచుగా వింటూ ఉంటాం. శరీరంలో కొలెస్ట్రాల్ క్లియర్ చేయడంలో వెల్లుల్లి బెస్ట్ అని చెబుతుంటారు. పచ్చి వెల్లుల్లిలో అల్లిసిన్ మన బాడీకి చాలా మేలు చేస్తుంది. మన పేగులో ఉండే మంచి బ్యాక్టీరియా పోషణకు ఇది చాలా అవసరమైనది. ఫాస్ఫరస్, జింక్, పొటాషియం, సల్ఫర్ కూడా వెల్లుల్లిలో లభిస్తాయి. అలానే వెల్లుల్లిలో యాంటీమైక్రోబయల్, యాంటీవైరల్, యాంటీఫంగల్ లక్షణాలు ఉంటాయి. పురీషనాళం, రొమ్ము, పెద్దపేగు, ప్రొస్టేట్ వంటి క్యాన్సర్లకు చెక్ పెట్టడంతో ఇది సాయపడుతుంది. అందుకే మీ ఆహారంలో వెల్లుల్లి ఉండేలా చూసుకోవడం కీలకం. వెల్లుల్లి జలుబుని నివారిస్తుందని చాలా అధ్యయనాల్లో స్పష్టమైంది. ఇన్ఫెక్షన్ల నివారణకు వెల్లుల్లి ఉపయోగపడుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో పచ్చి వెల్లుల్లి తిని, నీళుతాగితే హైబీపీ లక్షణాలు తగ్గుతాయట వెల్లుల్లిలోని సమ్మేళనాలు కాలేయంలోని చెడు పదార్థాలను బయటకు పంపుతాయి. వెల్లుల్లి మీ ఒత్తిడి స్థాయిలను తగ్గించడంలో ఉపయోగపడుతుంది. రక్తంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో వెల్లుల్లి సాయపడుతుంది. ఇమ్యూనిటీ పెరగడాలంటే ఉదయాన్నే పచ్చి వెల్లుల్లిని నమలడం మంచిది వెల్లుల్లి పురుషులలో శక్తిని పెంచుతుంది. వీర్యంలోని నాణ్యతను కూడా రక్షిస్తుంది. వెల్లుల్లిలోని అల్లిసిన్ లైంగిక అవయవాలకు రక్త ప్రవాహాన్ని మెరుగుపరచడంలో ఉపకరిస్తుంది.

## ఉరివేసుకొని యువతి ఆత్మహత్య



**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పవర్‌హౌస్ కాలనీకి చెందిన చుంచు ప్రత్యూష (26) అనే యువతి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందని వన్‌టౌన్ ఎస్ఐ ఎల్.భూమేష్ తెలిపారు. ఎంకామ్ చదివిన ప్రత్యేష ప్రభుత్వ ఉద్యోగాలకు పరీక్షలు వ్రాసిన జాబ్ రాకపోవడంతో మనస్థాపం చెంది మంగళవారం రాత్రి 8గంటలకు ఇంట్లో ఎవరూ లేని సమయంలో రేకుల షెడ్ పైపుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందని, ఆమె తండ్రి తండ్రి చుంచు విఠల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## సంకష్టహర చతుర్ధి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు



**ధర్మపురి, ఏప్రిల్ 16, (ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీ నృసింహా స్వామి వారి దేవాలయం లో సంకష్టహర చతుర్థి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం ఆలయంలో సంకష్టహర చతుర్థి సందర్భంగా అనుభంద దేవాలయం అయిన శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో గల గణపతికి గణపతి ఉపనిషత్ లతో అభిషేకం హారతి మంత్రపుష్పం కార్యక్రమములు అత్యంత వైభవంగా నిర్వహించబడినదని ఇఓ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమములో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, ట్రస్ట్ బోర్డు సభ్యులు, సూపరింటెండెంట్ కిరణ్, వేదపండితులు పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ, స్థానిక వేదపండితులు మధు రామ శర్మ, అర్చకులు విశ్వనాథ శర్మ బొజ్జ సంతోష్ కుమార్, ద్యావళ్ల సాయికుమార్ సంఖ్యలో భక్తులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## బీసీలకు రాజ్యాధికారం రావాలంటే గ్రామాల నుంచే మొదలవ్వాలి

**- బీసీ రాజ్యాధికార సమితి జిల్లా కన్వీనర్ ఇన్చార్జి కన్వీనర్లుగా పసెడ్ల శ్రీనివాస్ కోమటిపల్లి సదానందం**

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి పట్టణంలోని స్థానిక అమరచంద్ కళ్యాణ మండపంలోని రిక్రియేషన్ క్లబ్ ఆవరణంలో బుధవారం బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ సమావేశం జిల్లా కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి జిల్లాలోని పలువురు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలు రాజ్యాధికారం సాధించాలంటే గ్రామ పట్టణ ప్రాంతాల్లో అధికారం దక్కించుకోవాలన్నారు. బీసీ సర్వే జరిపిన ప్రభుత్వం వెంటనే దామాషా ప్రకారం బీసీలకు రావాల్సిన వాటాను వెంటనే అమలు పరచాలన్నారు. ఆయా రాజకీయ పార్టీలు రానున్న ఎన్నికల్లో బీసీల వాటా ప్రకారం సీట్లు కేటాయించాలన్నారుఅధికారఅనధికారరాజకీయపార్టీలుఇప్పటికైనాతమవైఖరిని మార్చుకోవాలని వారు సూచించారు. గత కాలవ నుంచి పీసులు ఈ విధంగానే అన్ని పార్టీలను అడుక్కునే విధానం ఉన్నందున బీసీలను అణగదొక్కుతున్నాయి. బీసీ లందరూ ఐక్యమై అడుక్కునే విధానాన్ని మారి ఇచ్చే విధానానికి రావాలని ఆయన కోరారు రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీ సామాజిక వర్గానికి చెందిన అన్ని కులస్తులు ఒకే ట్రాటి పైకి వచ్చి బీసీల సత్తా ఏమిటో చూపించాలని కోరారు సమావేశానంతరం జిల్లా కన్వీనర్ గా పసెడ్ల శ్రీనివాస్ ముదిరాజ్ ఇంచార్జి కన్వీనర్గాకోమటిపల్లి సదానందంను నియమించారు.ఈ సందర్భంగా పసెడ్ల శ్రీనివాస్ కోమటిపల్లి సదానందంలు మాట్లాడుతూ మాపై నమ్మకంతో మాకు అవకాశం కల్పించిన బీసీ రాజ్యాధికార వ్యవస్థాప అధ్యక్షుడు దాసు సురేష్ కు కృతజ్ఞతలు తెలుపుతూ ఎంతో నమ్మకంతో మాకు బాధ్యత ఇచ్చినందుకు బిసిల రాజ్యాధికారం కోసం కృషి చేస్తామని అన్నారు.

## వేసవిలో మధుమేహ వ్యాధిగ్రస్తులకు బెస్ట్ డ్రిక్స్ ఇవే.. ఆరోగ్యంతోపాటు హైడ్రేటెడ్‌గా ఉంచుతాయ్

ఏప్రిల్ నెల ప్రారంభం నుంచే ఎండ వేడిమి ప్రారంభమైంది. ఎండ వేడి నుంచి ఉపశమనం పొందడానికి వేసవిలో చల్లని పానియాల వైపు అందరూ మొగ్గు చూపుతారు. అందుకే శీతల పానీయాలు, పండ్ల రసాలను దుకాణాల్లో కొని తాగుతుంటారు. అయితే మధుమేహం వ్యాధి గ్రస్తులు మాత్రం వీటి విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. వేసవిలో ద్రవపదార్థాలు ఎంత ఎక్కువగా తీసుకుంటే ఆరోగ్యానికి అంత మంచిది. కానీ మధుమేహ వ్యాధిగ్రస్తులు అన్ని రకాల పానీయాలు తీసుకోలేరు. ప్యాక్ చేసిన పండ్ల రసాలు, శీతల పానీయాలలో కృత్రిమ చక్కెర అధికంగా ఉంటుంది. ఇది చాలా హానికరం. మధుమేహ వ్యాధిగ్రస్తులు రక్తంలో చక్కెర స్థాయిలను పెంచని పానీయాలు తీసుకోవాలి. వేడి రోజులలో శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచేందుకు మధుమేహ వ్యాధిగ్రస్తులు చక్కెర రహిత పానీయాలు తీసుకోవాలి. వేసవిలో శరీరాన్ని హైడ్రేట్ చేయడానికి, రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడానికి తగినంత నీరు తాగాలి. మధుమేహ వ్యాధిగ్రస్తులు నిమ్మరసం తాగవచ్చు. నిమ్మరసంలో విటమిన్ సి ఉంటుంది. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులలో ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అయితే నిమ్మరసం మర్చిపోయి కూడా పంచదార కలపకూడదు. వేసవిలో క్యాన్ వాటర్ తాగాలి. డబ్ వాటర్‌లో ఎలక్ట్రోలైట్స్ ఉంటాయి. ఇవి శరీరంలో మినరల్ బ్యాలెన్స్‌ను నిర్వహించడానికి సహాయపడతాయి. బాటిల్ వాటర్ తాగడం వల్ల షుగర్ పెరిగే అవకాశం తక్కువ. మధుమేహ వ్యాధిగ్రస్తులు పుల్లని పెరుగు తినవచ్చు. ప్రోబయోటిక్స్‌తో లోడ్ చేయబడిన ఈ పానీయం ప్రేగుల సంరక్షణను ఉపయోగపడుతుంది. అలాగే షుగర్, ప్రెజర్, కొలెస్ట్రాల్‌ని అదుపులో ఉంచుతుంది. వేసవిలో ఉదయాన్నే కాకరకాయ రసాన్ని తాగాలి. ఈ కూరగాయల రసాలు రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడమే కాకుండా, బరువు తగ్గడానికి సహాయపడతాయి. అంతేకాకుండా ఈ డ్రింక్ శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచుతుంది.



# వ్యవసాయరంగంలో ఏఐ వినియోగం

## చీడపీడులు,ప్రకృతి వైపరీత్యాల్లో రైతులకు హెచ్చరిక

## అధికారులతో సమీక్షలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



హైదరాబాద్ : వ్యవసాయ రంగంలో ఎఐ వినియోగం చాలా అవసరమని, ఈ దిఘా ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదని వ్యవసాయశాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. వ్యవసాయ శాఖ సెక్రటరీ రఘునందన్ రావు , డైరెక్టర్ గోపి తదితరులతో సచివాలయంలో మంత్రి సమీక్షించారు. ఈ సంవత్సరం చేపట్టబోయే వివిధ పథకాలలో సాంకేతికత వినియోగించే దిశగా వివిధ సాంకేతిక కంపెనీ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గౌరవ మంత్రివర్యులు మాట్లాడుతూ పంటలలో చీడపీడలను ముందుగానే గుర్తించి, రైతులను ముందుగానే అలర్ట్ ఇవ్వడం, ప్రకృతి వైపరిత్యాలు సంభవించినప్పుడు జరిగే పంటనష్టంపై త్వరితగతిన అంచనావేయడం, పంటల కొనుగోళ్లకు సంబంధించి ముందుగానే దిగుబడులు అంచనా వేయడం అదేవిధంగా నమోదైన సాగువిస్తీర్ణాలను ఉపగ్రహ ఛాయాచిత్రాల ద్వారా సరిపోల్చడం, ఇలా ప్రతీ అంశములోను ఏ.ఐ ని వాడుకొనే దిశలో తమ ప్రభుత్వం ఆలోచిస్తుందని, ఆ దిశగా సాంకేతికతను జోడించి రైతులకు మేలు చేసే సాంకేతిక కంపెనీలతో తమ ప్రభుత్వం కలిసి పనిచేస్తుందని తెలియజేశారు. అదేవిధంగా ఉపగ్రహ ఛాయాచిత్రాల డాటాను వివిధ అవసరాలకు వాడుకొనే విధంగా వ్యవసాయ మరియు ఉద్యాన విశ్వవిద్యాలయాలను కూడా భాగస్వాములను చేస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా ఈ సమావేశానికి హాజరైన ఇక్రిశాట్ మరియు అగ్రివాస్ కంపెనీ ప్రతినిధులు వివిధ రాష్ట్రాలలో సాంకేతికతను వినియోగించి వారు అమలు చేస్తున్న పథకాలను తెలియజేశారు. ముఖ్యంగా చీడ పీడ లను ముందే గుర్తించి ।శస ÷ఔశసగ ÷ాషుప ద్వారా రైతులను అప్రమత్తం చేయడం, దిగుబడుల అంచనా, సర్వేనెంబర్ వారీగా సాగైన విస్తీర్ణం, మున్నగునవి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించడం జరిగింది. ??వ్యవసాయకార్యదర్శి గారు మాట్లాడుతూ, ఆయా కంపెనీలు సాంకేతిక సామార్థం, అమలు తీరు మరియు అవసరమయ్యే నిధులు, రైతులకు కలిగే ప్రయోజనం గురించి ।షశ ÷ఔసి।-ష స।÷ఎసష సమర్పించాల్సిందిగా ఆదేశించారు. గౌరవ వ్యవసాయశాఖ మంత్రి వర్యులు మాట్లాడుతూ అన్నింటిని పరిశీలించి గౌరవ ముఖ్యమంత్రి గారి ఆమోదం మేరకు సదరు కంపెనీలతో కల్సి పనిచేసే దిశలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని తెలియజేశారు.

# వరుసగా రెండోరోజూ ఈడి విచారణకు వాద్రా

## భర్త వెంట వచ్చిన ప్రియాంక గాంధీ

న్యూఢిల్లీ : హరియాణా భూ ఒప్పందానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసు విచారణలో భాగంగా రాబర్ట్ వాద్రా వరుసగా రెండోరోజు ఇడి ముందు హాజరయ్యారు. ఇది కక్షపూరిత కేసని అన్నారు. ఎప్పుడో పాత కేసులో మళ్లీ ఇప్పుడు విచారణ ఏమిటని ప్రశ్నించారు. రాబర్ట్ వాద్రా బుధవారం మరోసారి ఈడీ కార్యాలయానికి వచ్చారు. ఈసందర్భంగా ఆయన వెంట ప్రియాంక కూడా ఉన్నారు. ఈ కేసుకు సంబంధించి వాద్రాకు ఈడీ మంగళవారం నోటీసులు జారీ చేసి తమముందు హాజరుకావాలని ఆదేశించిన సంగతి తెలిసిందే. నోటీసులు అందిన అనంతరం ఆయన నడుచుకుంటూ కార్యాలయానికి వెళ్లారు. దాదాపు ఐదు గంటల పాటు- ఆయన వాంగ్మూలాన్ని రికార్డు చేయగా.. బుధవారం కూడా హాజరుకావాలని ఆదేశించారు. ఈక్రమంలోనే ఆయన తాజాగా ఈడీ కార్యాలయానికి వచ్చారు. ఆయన వెంట ప్రియాంక కూడా ఉన్నారు. ఈసందర్భంగా వాద్రా లోపలికి వెళ్తుండగా ప్రియాంక ఆలింగనం చేసుకున్నారు. దీనికి సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. ప్రస్తుతం వాద్రాను అధికారులు విచారిస్తున్నారు. ప్రియాంక కార్యాలయంలోని వెయిటింగ్ రూమ్‌లో ఉన్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఇదిలాఉండగా.. విచారణకు హాజరయ్యే సమయంలో వాద్రా ఓ వార్తాసంస్థతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. 'ఇది చాలా దురదృష్టకరం. ప్రభుత్వ తప్పిదాలను బయటకు చెప్పేవారిపై ఈడీతో సహా ఇతర ఏజెన్సీలు దాడులు చేస్తున్నాయి. దీన్ని దేశంలోని ప్రతిఒక్కరూ గమనిస్తున్నారు. ఈ ఏజెన్సీలపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతోంది. అసలు సమస్యల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే ఇలా చేస్తున్నారు. నాపై చేస్తున్న తప్పుడు ఆరోపణలకు వ్యతిరేకంగా నేను పోరాటం చేస్తున్నా. అందుకే ఇది జరిగింది. ప్రజలు నాతో ఉన్నారు. వారు నన్ను రాజకీయాల్లో చూడాలను కుంటున్నారని వాద్రా పేర్కొన్నారు. ఈడీ ప్రకారం.. వాద్రా కంపెనీ 2008 ఫిబ్రవరిలో గుర్గావ్‌లోని షికోపూర్‌లో 3.5 ఎకరాల స్థలాన్ని ఓంకారేశ్వర్ ప్రాపర్టీ నుంచి కొనుగోలు చేసింది. దీని విలువ రూ.7.5 కోట్లు-. ఆ తర్వాత వాద్రా కంపెనీ ఆ భూమిని రియల్ ఎస్టేట్ కంపెనీ అయిన డీఎల్ఎఫ్‌కు రూ.58 కోట్లకు విక్రయించింది. డీఎల్ఎఫ్‌కు రూ.58 కోట్ల భారీ లాభంతో విక్రయించడంతో మనీలాండరింగ్ ఆరోపణలు వచ్చాయి. ఈనేపథ్యంలో ఈడీ విచారణ జరుపుతోంది.

# చంద్రబాబు వైస్రాయ్ హోటల్ రాజకీయం కట్టిపెట్టాలి

## బలం లేకున్నా జివిఎంసిలో అవిశ్వాస తీర్మానం

## మండిపడ్డ గుడివాడ అమర్‌నాథ్

విశాఖపట్టణం : జీవీఎంసీలో బలం లేకపోయినా అవిశ్వాస తీర్మానాన్ని కూటమి నేతలు పెట్టారని మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. బీసీ మహిళను మేయర్ పీఠం నుంచి దించే ప్రయత్నం చేస్తున్నారు అని మండిపడ్డారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లపై గత నెల రోజుల నుంచి బెదిరింపులు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. వైసీపీ కార్పొరేటర్లకు విప్ జారీ చేస్తున్నాం.. ఈ నెల 19వ తేదీన జరిగే అవిశ్వాస తీర్మానంలో ఎవరు పాల్గొనకూడదని వెల్లడించారు. అవిశ్వాస తీర్మానం వీగిపోయిదుకు సరిపడ బలం మాకు ఉంది.. వైస్రాయ్ హోటల్ రాజకీయాలకు చంద్రబాబు స్వస్తి పలకాలి అని వైసీపీ నేత గుడివాడ అమర్‌నాథ్ చెప్పుకొచ్చారు. విశాఖ మేయర్ హరి వెంకట కుమారి మాట్లాడుతూ.. మహిళల మీద గౌరవంతో వైఎస్ జగన్ మేయర్ గా నాకు అవకాశం కల్పించారు.. బీసీ జనరల్ అయినా సరే యాదవ మహిళకు మేయర్ గా అవకాశం ఇచ్చారు.. యాదవులకు వైఎస్ జగన్ పెద్దపీట వేశారని పేర్కొన్నారు. యాదవుల కోరిక మేరకు భవన నిర్మాణం కోసం 50 సెంట్లు- స్థలాన్ని కేటాయించారు.. కీలకమైన పదవులు యాదవులకు కట్టబెట్టారు.. కుట్ర కుతంత్రాలతో యాదవ వర్గానికి చెందిన మహిళను పదవి నుంచి దించేయాలని చూడడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించింది. యాదవుల కన్నీరు మంచిది కాదంటూ గతంలో ఎమ్మెల్యే వంశీ చెప్పారు.. ఇప్పుడు యాదవుల కన్నీరు వంశీకి కనిపించడం లేదా అని క్వశ్చన్ చేసింది. సోదర సమానులైన పల్లా శ్రీనివాస్, వంశీ అవిశ్వాసాన్ని ప్రోత్సహించడం ఎంత వరకు సమంజసం అపి హరి వెంకట కుమారి పేర్కొన్నారు.

# సొరంగంలో కొనసాగుతున్న సహాయకచర్యలు

## 55 రోజులు దాటినా జాడలేని మృతుల ఆనవాళ్లు

## రాష్ట్ర ప్రభుత్వం సాంకేతిక కమిటీ ఏర్పాటు

హైదరాబాద్ : ఎస్ఎల్‌బీసీ సొరంగంలో చిక్కుకున్న వారి కోసం 55 రోజులుగా సహాయక చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. చివరి 50 మీటర్ల ప్రాంతం వరకు 800 టన్నుల ఇనుము, 1200 క్యూబిక్ మెట్రిక్ టన్నులకు పైగా వ్యర్థాలను తొలగించారు. మిగిలిన ప్రాంతం చాలా ప్రమాదకరంగా ఉందని, మిగిలిన వ్యర్థాలను తొలగిస్తే ప్రతికూల పరిణామాలు ఎదుర్కోవాల్సి రావొచ్చని జీఎస్ఐ హెచ్చరించింది. సహాయక చర్యలు కొనసాగిస్తే సహాయక చర్యల్లో పాల్గొనే వారికి ప్రమాదం ఎదురుకావచ్చని ఆందోళన వ్యక్తం చేసింది. వీటన్నింటి నేపథ్యంలో అవసరమైన అనుమతులు తీసుకొని సహాయక చర్యలు చేపట్టాలని కమిటీకి ప్రభుత్వం సూచించింది. ఈ క్రమంలో ఎస్ఎల్‌బీసీ సొరంగంలో సహాయక చర్యల పూర్తి కోసం రాష్ట్ర ప్రభుత్వం సాంకేతిక కమిటీని ఏర్పాటు చేసింది. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన సమీక్షలో తీసుకున్న నిర్ణయం మేరకు కమిటీ ఏర్పాటు చేశారు. ఈ మేరకు కమిటీ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్డీఆర్ఎఫ్ పదో బెటాలియన్ కమాండెంట్, ఎన్జీఆర్ఐ డైరెక్టర్, జీఎస్ఐ డిప్యూటీ- డైరెక్టర్ జనరల్, ఎన్సీఎస్ డైరెక్టర్, బీఆర్వో కల్నల్ పరీక్షిత్ మెహ్రా, తెలంగాణ పీసీసీఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ అదనపు డీజీ, సీడీవో సీఈ, నాగర్‌కర్నూల్ కలెక్టర్, ఎస్పీ, ఎస్ఎల్‌బీసీ చీఫ్ ఇంజినీర్, నిపుణులు సాంకేతిక కమిటీలో సభ్యులుగా ఉండనున్నారు. ఎస్ఎల్‌బీసీ సొరంగంలోని చివరి 30 నుంచి 50 మీటర్ల క్రిటికల్ జోన్‌లో ఉన్న రాతి పొరల స్థితి కారణంగా ఆ ప్రాంతంలో ఎలాంటి సహాయక చర్యలు చేపట్టవద్దని జీఎస్ఐ సూచించింది. ఈ నేపథ్యంలో ఆ క్రిటికల్ జోన్‌లో అనుసరించాల్సిన కార్యాచరణ, వ్యూహాల రూపకల్పనకు ప్రభుత్వం ఈ కమిటీని ఏర్పాటు చేసింది. నిర్దిష్ట గడువులోగా ఆరుగురు కార్మికుల మృతదేహాలను వెలికితీసి కుటు-బసభ్యులకు అప్పగించేలా కమిటీ చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. సహాయక చర్యల్లో అపాయం కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపైనా కమిటీ- సూచనలు చేయాల్సి ఉంటుంది.

# సుప్రీం తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు

## కాంగ్రెస్ పర్యావరణ విధ్వంసాన్ని గుర్తించిన ధర్మాసనం

## మాజీమంత్రి హరీష్ రావు వెల్లడి



హైదరాబాద్ : కంచ గచ్చిబౌలి భూముల విషయంలో సుప్రీంకోర్టు తీర్పును మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు స్వాగతించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన, చేయబోతున్న పర్యావరణ విధ్వంసం ఎంత భయంకరమైందో సుప్రీం కోర్టులో జరిగిన వాదనల వల్ల ప్రపంచానికి తేటతెల్లమైంది అని హరీశ్‌రావు పేర్కొన్నారు. బాధ్యత గల ప్రభుత్వం, కావాలనే సెలవు దినాల్లో బుల్‌డోజర్లతో విధ్వంసానికి పాల్పడటంపై సుప్రీం కోర్టు చేసిన వ్యాఖ్యలు ఈ ప్రభుత్వానికి చెంపపెట్టు-. విధ్వంసం చేసిన వంద ఎకరాలను ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలని నిలదీయడం ఆహ్వానించదగ్గ పరిణామం. కంచె గచ్చిబౌలి భూములను, పర్యావరణాన్ని కబళించాలని చూసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ- తన రిపోర్టుతో కళ్లు తెరిపించింది అని హరీశ్‌రావు తెలిపారు. అధికారం ఉంది కదా అని ఇష్టారీతిగా వ్యవహరిస్తే సభ్య సమాజం, న్యాయ వ్యవస్థ చూస్తూ ఊరుకోవని.. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి ముందుకు వస్తాయని గతంలోనూ అనేక సార్లు నిరూపనైంది. ఈరోజు కూడా అదే జరిగింది. విధ్వంసమే విధానంగా సాగుతున్నది రేవంత్ రెడ్డి నిరంకుశ పాలన.. నాడు హైడ్రా పేరుతో ఇండ్లు కూల్చి అరాచకం. నేడు బుల్‌డోజర్లతో పర్యావరణ హననం. మాకు న్యాయస్థానాల మీద ఎంతో గౌరవం ఉంది. అందుకే బాధ్యతగా బిఆర్ఎస్ పార్టీ తరుపున సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ-కి నివేదిక ఇచ్చాం. ఆధారాలతో సహా వాస్తవాలు వివరించాం. వృక్షో రక్షతి రక్షిత అని పెద్దలంటే, వృక్షో భక్షతి అన్నట్లు-గా తయారైన రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పేందుకు రాష్ట్ర ప్రజలందరూ ఏకం కావాలి అని హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

# భారీ లాభాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు

న్యూఢిల్లీ : భారత స్టాక్ మార్కెట్ సూచీలు లాభాలతో ముగిశాయి. బుధవారం ఉదయం గ్యాప్ డౌన్ తో స్టార్ట్ అయిన మార్కెట్లు-.. నిమిషాల వ్యవధిలోనే కోలుకొని బుల్ ర్యాలీ తీశాయి. మార్కెట్లు ముగిసే సమయానికి సెన్సెక్స్ 309.40 పాయింట్లు (0.40 శాతం) లాభంతో.. 77,044.29 వద్ద, నిఫ్టీ 108.65 పాయిం(0.47శాతం) లాభంతో.. 23,437.20 పాయింట్ల వద్ద నిలిచాయి. నిఫ్టీ రెండు వారాల గరిష్ట స్థాయిని తాకడం మరో విశేషం. నిఫ్టీ బ్యాంక్ ఇండెక్స్ 738.25 పాయింట్లు-(1.41 శాతం) పెరిగి 53,117.75 వద్ద, నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 371 పాయింట్లు- పెరిగి 52,345 వద్ద స్థిరపడటంతో మార్కెట్ సెంటిమెంట్ ఉత్సాహంగా ఉంది. ఈక్విటీ- బెంచ్‌మార్క్‌లు ఇవాళ్టి సెషన్‌ను రోజు గరిష్ట స్థాయిలో ముగించడం మరో ఆసక్తికర అంశం. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ రంగం షేర్లలో బలమైన కొనుగోళ్ల కారణంగా వరుసగా మూడవ రోజు లాభాలను నమోదు చేశాయి. దలాల్ స్ట్రీట్‌లో బ్యాంకులు ముందంజలో ఉన్నాయి. యాక్సిస్ బ్యాంక్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ నిఫ్టీ లాభాల్లో కీలక పాత్ర పోషించాయి. ప్రభుత్వ రంగ బ్యాంకులు ఇండియన్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ 4-5శాతం ర్యాలీ తీసి మిడ్‌క్యాప్ సూచీలను ముందుకు తీసుకెళ్లాయి. నిన్న భారత స్టాక్ మార్కెట్లు భారీ స్థాయిలో పెరిగిన సంగతి తెలిసిందే. అదే ఊపును మార్కెట్లు- వరుసగా మూడో రోజు కొనసాగించడం విశేషం. నిన్న మంగళవారం సెన్సెక్స్ 1,671.65 పాయింట్లు- లేదా 2.22 శాతం లాభంతో.. నిఫ్టీ 513.45 పాయింట్లు- లేదా 2.25 శాతం లాభంతో ముగిసిన సంగతి తెలిసిందే.

# బెంగగాల్ అల్లర్లలో ముగ్గురు మృతి

## పదిలక్షల చొప్పన సిఎం ఎక్స్‌గ్రేషియా ప్రకటన

కోల్‌కతా : వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా అల్లర్లతో గత కొద్ది రోజులుగా బెంగాల్ అట్టుడుకుతోంది. వక్ఫ్ చట్టాన్ని నిరసిస్తూ పెద్ద ఎత్తున ముస్లింలు రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలుపుతున్నారు. పలు చోట్ల హింస చెలరేగడంతో ముగ్గరు ప్రాణాలు కోల్పోయారు. వందలాది మంది గాయాలయ్యాయి. ఇక పోలీస్ బలగాలు రంగంలోకి దిగి లాఠీఛార్జ్ చేసి చెదరగొట్టారు. అయినా కూడా అక్కడక్కడ అల్లర్లు కొనసాగుతూనే ఉన్నాయి. ఇక నిరసనకారులు వాహనాలను తగలబెట్టారు. ఇదిలా ఉంటే ముర్షిదాబాద్ హింసలో మరణించిన ముగ్గురు వ్యక్తుల కుటుంబానికి పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సాయం ప్రకటించారు. రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియాను మమత ప్రకటించారు. ఇక అల్లర్లు కారణంగా వందలాది హిందూ కుటుంబాలు ఇళ్లను వదిలి వేరే చోట ఆశ్రయం పొందుతున్నారు. ఇక హింసకు పాల్పడిన 150 మందికి పైగా ఆందోళనకారులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇదిలా ఉంటే వక్ఫ్ చట్టాన్ని బెంగాల్‌లో అమలు చేయబోమని ఇప్పటికే సీఎం మమతా బెనర్జీ ప్రకటించారు. కానీ అల్లర్లు ఆగలేదు. తాజాగా బుధవారం నేతాజీ ఇండోర్ స్టేడియంలో ముస్లిం మతాధికారులు, ఇమామ్‌లు, ముజ్జిన్‌లు, ముస్లిం మేధావులతో మమతా బెనర్జీ అత్యవసర సమావేశం నిర్వహిస్తున్నారు. ఈ సమావేశాల బాధ్యతను కోల్‌కతా మేయర్, ముస్లిం సమాజానికి చెందిన సీనియర్ టీఎంసీ నేత ఫిర్హాద్ హకీమ్‌కు అప్పగించారు. శాంతిని నెలకొల్పేందుకు ముస్లిం పెద్దలతో మమత చర్చించనున్నారు.

# తిరుపతి గోశాలను సందర్శించిన నారాయణ

## రాజకీయం చేయడం తగదని హితవు

తిరుపతి : టీటీడీకి చెందిన ఎస్వీ గోశాలలలో వందలాది గోవులు మృతిచెందాయంటూ వైసీపీ నేతలు చేసిన ఆరోపణలపై దుమారం రేగింది.. అలాంటి ఏమీ లేదంటూ.. అదంతా తప్పుడు ప్రచారమేనంటూ టీటీడీ కొట్టిపారేసింది.. అయితే, క్షేత్రస్థాయిలో సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ పరిశీలనకు వెళ్లారు.. తిరుపతిలోని ఎస్వీ గోశాలను పరిశీలించిన ఆయన.. గోవుల ఆరోగ్య పరిస్థితులు, గోవులకు అందుతున్న దాణాపై ఆరా తీశారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు.. టిటిడి గోశాలలో సిబ్బంది నిర్లక్ష్యం ఎక్కడా లేదు, గోవులకు కావాల్సినంత దాణా ఉందని వెల్లడించారు.. ప్రతినిత్యం గోవుల ఆరోగ్యాన్ని వైద్యులు పర్యవేక్షిస్తున్నారు.. గోవులు పుష్టిగా ఆరోగ్యంగా ఉన్నాయని తెలిపారు. గోశాల మాజీ డైరెక్టర్ హరినాథరెడ్డిపై ఎన్నో ఆరోపణలు ఉన్నాయి.. హరినాథరెడ్డిని సస్పెండ్ చేయడం కాదు విధుల నుంచి తొలగించాలని సీపీఐ నారాయణ డిమాండ్ చేశారు.. గతంలో గోవులకు పురుగుల దాణా పెట్టడం దారుణం అన్నారు.. కమీషన్ల కోసం హరినాథరెడ్డి గోవులను విక్రయించారు.. టైం స్కేల్, కాంట్రాక్ట్ ఉద్యోగుల నుంచి హరినాథరెడ్డి కమిషన్లు తీసుకునేవారు అంటూ ఆరోపణలు గుప్పించారు.. మరోవైపు.. తిరుపతి విమానాశ్రయంలో శ్రీవాణి టిక్కెట్లను అందిస్తుండడం శుభపరిణామంగా పేర్కొన్నారు. మూడు నెలలుగా శ్రీవాణి టిక్కెట్ల సంఖ్యను పెంచడాన్ని స్వాగతిస్తున్నాను అన్నారు.. అయితే, గోశాలను వైసీపీ రాజకీయలబ్ధి కోసం వాడుకోవడం కరెక్ట్ కాదు, టీటీడీని అప్రతిష్టపాలు చేయవద్దు అని నారాయణ విజ్ఞప్తి చేశారు .

# నీటి కరువుకు కాంగ్రెస్‌దే బాధ్యత

## మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్ : వేసవి నేపథ్యంలో రాష్ట్రంలోని పలుచోట్ల భూగర్భజలాలు తగ్గడం, నీటి ఎద్దడి పెరగడంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. ఇన్నాళ్లు సాగు నీళ్ల కోసం రైతుల గోస పడితే.. ఇప్పుడు తాగు నీళ్ల కోసం ప్రజల ఘోష పడాల్సి వస్తుందని అన్నారు. కాంగ్రెస్ పాలనలో పొలాలు తడారిపోతున్నాయని.. ప్రజల బతుకులు ఎడారి అయిపోతున్నాయని ఆవేదన చెందారు. కాంగ్రెస్ నాయకులు ముందుచూపు లేమి, నిర్లక్ష్యంతో ప్రాజెక్టులో నీళ్లు ఒడిసిపట్టలేదని.. చెరువులు నింపలేదని, భూగర్భ జలాలు పెంచలేదని హరీశ్‌రావు తెలిపారు. ఇప్పుడు మిషన్ భగీరథ ద్వారా నీళు ్ళ సరఫరా చేయడం లేదని అన్నారు. కేసీఆర్ ఇంటింటికీ నల్లాలు ఏర్పాటు- చేసి తాగు నీళ్లిస్తే, రేవంత్ రెడ్డి కనీసం ఆ పథకాన్ని కొనసాగించలేక పోతున్నాడని విమర్శించారు. ఉమ్మడి పాలన నాటి బిందెలు, డ్రమ్ములు మళ్లీ రోడ్లపై కనిపిస్తున్నాయని తెలిపారు. తెలంగాణ ఆత్మగల్ల పాలకుడికి, తెలంగాణ ప్రయోజనాలు పట్టని పాపాత్ముడికి ఉన్న తేడా ఇది అని వివరించారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు, ఇది కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కృత్రిమ కరువు అని హరీశ్‌రావు విమర్శించారు. రేవంత్ రెడ్డి పాలనావైఫల్యం తెచ్చిన ప్రజల క'న్నీటి' కరువు అని అన్నారు. ఇకనైనా, ముఖ్యమంత్రి, మంత్రులు అబద్దాల ప్రవాహాన్ని పారించడం మానేసి, ప్రజల ఇళ్లకు తాగు నీటిని పారించాలని ఎక్స్ వేదికగా సూచించారు.

# ఎపి ఫైబర్ నెట్ ప్రక్షాళన

## తిష్టవేసుకున్న 500 మందిఉద్యోగుల తొలగింపు

అమరావతి : ఏపీ ఫైబర్ నెట్‌కు సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దీనిని ప్రక్షాళనేసే దిశగా చర్యలకు దిగింది. ఫైబర్ నెట్‌లో దాదాపు 500 మంది ఉద్యోగులను తొలగించింది. సూర్య ఎంటర్‌ప్రైజెస్ ద్వారా నియమించిన వారందరు కూడా ఈ నెలాఖరుకు ఫైబర్ నెట్ నుంచి బయటకు వెళ్లనున్నారు. ఇక ముందు ఎటువంటి పొడిగింపు ఉండబోదని కూడా సంస్థ యాజమాన్యం స్పష్టం చేసింది. వైసీపీ నేతలు చెప్పిన వారినందరినీ గతంలో అప్పటి యాజమాన్యం ఫైబర్ నెట్‌లో చేర్చుకుంది. పులివెందుల, కడప జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన వారిని ఉద్యోగులుగా చేర్చిన అంశంపై తీవ్రవిమర్శలు వచ్చాయి. అప్పనంగా ఇందులో సేదదీరుతున్న వారిపై దృష్టిసారించిన కూటమి ప్రభుత్వం దాదాపు 500 మందిని ఫైబర్ నెట్ నుంచి తొలగించింది. గత టీడీపీ హయాంలో అతి తక్కువ ధరకు కేబుల్, నెట్, ఫోన్ సేవలను ప్రభుత్వం అందించింది. తక్కువ ధరకే నెట్ రావడంతో ఏపీలో పెద్ద సంఖ్యలో కనెక్షన్లు తీసుకున్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏపీ ఫైబర్ నెట్‌ను అన్ని విధాలుగా నిర్వీర్యం చేశారని ఆరోపణలు వచ్చాయి. వైసీపీ హయాంలో పెద్దల అండదండలతో అనేక మంది ఫైబర్ నెట్‌లో చోటు పొందారు. ఇష్టారాజ్యంగా అవినీతికి పాల్పడడంతో పాటు,పీకల్లోతు అప్పులో కూరుకుపోవడంతో పాటు- కనెక్షన్లు కూడా గణనీయంగా తగ్గిపోయాయి.దీంతో ఇందులో జరిగిన అక్రమాలను బయటపెట్టేందుకు విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. గత ప్రభుత్వ హయాంలో దాదాపు రూ.5400 కోట్ల ఆర్థిక లావాదేవీలు జరుగగా.. దాదాపు రూ.500 కోట్లు- అక్రమాలు జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధారణ అయ్యింది. వైసీపీ హయాంలో నియమితులైన ఉద్యోగులు కార్యాలయానికి రాకున్నా, వారికి జీతాలు మాత్రం చెల్లించేవారు. ఈ విషయం కూడా విచారణలో బయటపడింది. ఈ క్రమంలో గత ప్రభుత్వంలో నియమితులైన వారందరినీ పూర్తిగా ఉద్యోగాల నుంచి తొలగించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# విశ్వేజి



## బరువు త్వరగా తగ్గాలంటే నిద్రకు ముందు ఈ పనులు తప్పక చేయండి!

ఇప్పుడు సమాజంలో అతిపెద్ద సమస్యగా మారింది. జీవనశైలి, ఆహారపు అలవాట్లు, ఒత్తిడి కారణంగా చాలామంది విపరీతంగా బరువు పెరుగుతున్నారు. శారీరక వ్యాయామం లేకపోవడం ఒబేసిటీకి ఒక కారణంగా మారింది. అయితే విపరీతంగా బరువు పెరిగినవారు బరువు తగ్గాలంటే నిద్రపోయే ముందు కొన్ని పనులు చేస్తే మంచిదని చెబుతున్నారు వైద్యనిపుణులు. బరువు తగ్గాలంటే నిద్రపోయే ముందు కొన్ని పనులు చేయండి బరువు తగ్గాలని ప్రయత్నించేవారు సహజంగా ఉదయం పూట వ్యాయామం చేయడాన్ని ఇష్టపడతారు. అయితే రాత్రి వేళల్లో కూడా బరువు తగ్గాలంటే నిద్రపోయే ముందు కొన్ని పనులు చేస్తే మంచిదని, నిద్రపోయేటప్పుడు క్యాలరీలను బర్న్ చేయడంలో ఈ పనులు ఎంతో సహాయపడతాయని చెబుతున్నారు. ఇక రాత్రివేళ నిద్రపోయే ముందు ఉదయం ఏ విధంగా అయితే వ్యాయామం చేస్తామో అదే విధంగా వ్యాయామం చేయడం మంచిదని సూచిస్తున్నారు. ప్యాకేజీలో శ్రీశైలం రాత్రి డిన్నర్ ఇలా చేస్తే బరువు తగ్గుతారు రాత్రిపూట నిద్రపోయే ముందు వ్యాయామం చేయడం వల్ల ఇది శరీరానికి విశ్రాంతిని, మంచి నిద్రను ఇస్తుందని చెబుతున్నారు. ఇక బరువు తగ్గాలని భావించేవారు రాత్రి నిద్రపోయే ముందు డిన్నర్ త్వరగా తినాలి. ఆలస్యంగా డిన్నర్ చేస్తే అది బరువును పెంచుతుందని, పడుకోవడానికి రెండు మూడు గంటల ముందు డిన్నర్ పూర్తి చేస్తే మంచిదని చెబుతున్నారు. డిన్నర్ సమయం ప్రకారం చేస్తే శరీరం క్యాలరీలను బర్న్ చేయడం ఈజీ అవుతుందని చెబుతున్నారు. నిద్రకు ముందు ఈ పని చేస్తే మంచి ఫలితం చాలామంది రాత్రి భోజనం తర్వాత వెంటనే పడుకుంటూ ఉంటారు. ఇది ఏమాత్రం మంచిది కాదు. తిన్న తర్వాత కాసేపు నడవడం మంచిది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడానికి, కడుపు ఉబ్బరాన్ని నివారించడానికి సహాయపడుతుంది. ఇది మీ శరీరం అదనపు కేలరీలను బర్న్ చేయడానికి సహాయపడుతుంది. ఇక బరువు తగ్గాలనుకునేవారు మీ స్క్రీన్ సమయాన్ని కూడా తగ్గించాలి. నిద్రకు ఉపక్రమించే ముందు ఫోన్లు, కంప్యూటర్లు చూడడం, టీవీ చూడడం మానుకోవాలి. నిద్రపోయే ముందు ఇవి మానుకోవడం బరువు తగ్గాలన్నా, శరీరానికి కావలసిన విశ్రాంతి పొందాలన్నా ఈ అలవాట్లు నుండి దూరంగా ఉండాలి. ఇక బరువు తగ్గాలనుకునే వారు నిద్రపోయే ముందు స్నాక్స్ తినడం మానుకోవాలి. బరువు తగ్గాలంటే ప్రతి రోజూ ఏడు నుంచి ఎనిమిది గంటల ప్రశాంతమైన నిద్రపోవాలి. నిద్రపోయినప్పుడే శరీరంలోని హార్మోన్ల సమతుల్యం అవుతుంది. మన శరీరంలోని ఫ్యాట్ బర్న్ అవుతుంది. జుట్టు రాలడానికి అసలు కారణం ఇదే? వారంలో ఎన్ని సార్లు తలస్నానం చేయాలో తెలుసా?" నిద్రకు ముందు ధ్యానం .. బరువుకు చెక్ ఇక నిద్రపోయే ముందు ధ్యానం చేస్తే కూడా మంచి ఫలితం ఉంటుంది. ధ్యానం మన శరీరాన్ని, మనసుని కంట్రోల్లో ఉంచి మనకు డీప్ స్లీప్ ను ఇస్తుంది. దీనివల్ల బరువు తగ్గే అవకాశం ఉంటుంది. కాబట్టి నిద్రపోయే ముందు ఈ పనులు చేసి ఈజీగా బరువు తగ్గండి.

## ఈ బ్లడ్ గ్రూప్స్ ఉన్నవారికి మధుమేహం
# వచ్చే ప్రమాదం ఎక్కువ... జాగ్రత్త!

ఇప్పుడు ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న దీర్ఘకాలిక వ్యాధి డయాబెటిస్. ప్రపంచంలోనే ఎక్కువ జనాభా ఉన్న భారతదేశంలో కూడా డయాబెటిస్ కేసులు రోజురోజుకీ పెరుగుతున్నాయి. సరైన జీవన శైలి లేకపోవడం, మంచి ఆహారపు అలవాట్లు లేకపోవడం, ఒత్తిడి వంటి అనేక కారణాలు చాలా మందిని డయాబెటిస్ బాధితులుగా మారుస్తున్నాయి. మన దేశంలో దాదాపు ఏడు కోట్ల మంది డయాబెటిస్ బాధితులు ఉన్నట్టు ఒక అంచనా. డయాబెటిస్‌కు బ్లడ్ గ్రూప్స్ కు సంబంధం.. అధ్యయనం డయాబెటిస్ ఎందుకు వస్తుంది? ముఖ్యంగా ఏ బ్లడ్ గ్రూప్స్ వారికి ఎక్కువగా వస్తుంది? అంటే..డయాబెటిస్ రావడానికి క్రమబద్ధమైన జీవన శైలి లేకపోవడం కారణమని ఇంతకుముందే చెప్పుకున్నాం. అయితే యూరోపియన్ అసోసియేషన్ ఫర్ ది స్టడీ ఆఫ్ డయాబెటిస్ కు చెందిన డయాబెటాలోజియా అనే జర్నల్లో దీనిపైన నిర్వహించిన ఒక అధ్యయనం వెలుగులోకి వచ్చింది. ఈ బ్లడ్ గ్రూప్స్ వారికే డయాబెటిస్ ఎక్కువ వచ్చే అవకాశం కొన్ని రకాల బ్లడ్ గ్రూప్స్ కు టైప్ టు డయాబెటిస్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని ఈ అధ్యయనంలో తేలింది. బ్లడ్ గ్రూప్ కు టైప్ టు డయాబెటిస్ కు మధ్య ఉన్న సంబంధాన్ని నిశితంగా వెల్లడించారు. మొత్తం 80వేల మంది మహిళలను పరిశీలించిన తర్వాత ఈ విషయాన్ని వెల్లడించారు. బ్లడ్ గ్రూపులలో ఏ, బి, ఏబి బ్లడ్ గ్రూప్స్ ఉన్నవారికి డయాబెటిస్ వచ్చే ముప్పు ఎక్కువగా ఉంటుందని తేల్చారు. ఇతర బ్లడ్ గ్రూపులకు డయాబెటిస్ చాన్స్ ఎంతంటే అయితే మిగతా బ్లడ్ గ్రూప్స్ ఉన్నవారికి డయాబెటిస్ రాదని మాత్రం చెప్పలేదు. ఇతర బ్లడ్ గ్రూప్స్ వారికి కూడా డయాబెటిస్ వచ్చే అవకాశం ఉందని కానీ ఎక్కువగా డయాబెటిస్ ముప్పు పైన పేర్కొన్న బ్లడ్ గ్రూప్స్ వారికి మాత్రమే ఉందని అధ్యయనంలో



వెల్లడించారు. ముఖ్యంగా బి బ్లడ్ గ్రూప్ ఉన్నవారికి మరీ ఎక్కువగా డయాబెటిస్ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. మహిళలలకు డయాబెటిస్ రిస్క్ ఎంత ఎక్కువంటే ఈ రీసెర్చ్ రిపోర్టు ప్రకారం ఈ రిస్క్ మహిళలకు 21 శాతం ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. అలాగే 'బ్లడ్ గ్రూప్ తో కంపేర్ చేస్తే ఏ గ్రూప్ వారికి టైప్ టు డయాబెటిస్ వచ్చే ప్రమాదం 10% ఎక్కువ అని, ఇక నెగటివ్ బ్లడ్ గ్రూప్ తో పోలిస్తే బి పాజిటివ్ బ్లడ్ గ్రూప్ ఉన్నవారికి రిస్క్ ఎక్కువగా ఉందని అధ్యయనం ద్వారా తెలిపారు. వృద్ధాప్యాన్ని కూడా దరికి చేరనివ్వని చిట్కా.. ఈ రెండు తీసుకుంటే మార్పు పక్కా!" నాన్ %శీ% బ్లడ్ గ్రూప్ వ్యక్తుల్లో డయాబెటిస్ రిస్క్ ఇక బ్లడ్ గ్రూప్ కు డయాబెటిస్ కు మధ్య ఉన్న సంబంధం ఇప్పటివరకు పూర్తిస్థాయిలో అధ్యయనం చేయలేదు. నాన్ విల్లే బ్రాండ్ ఫ్యాక్టర్ అనే ప్రోటీన్ నాన్ బ్లడ్ గ్రూప్ వ్యక్తుల్లో ఎక్కువగా ఉన్నట్టు గుర్తించారు. ఇక ఇదే డయాబెటిస్ కు దారి తీసే బ్లడ్ షుగర్ లెవెల్స్ ను పెంచుతుందని అంచనా వేస్తున్నారు. అయితే బ్లడ్ గ్రూపు కూడా డయాబెటిస్ కు మధ్య ఉన్న సంబంధాన్ని కనుగొనేందుకు అధ్యయనం జరుగుతుంది.

# వృద్ధాప్యాన్ని కూడా దరికి చేరనివ్వని చిట్కా..



## ఈ రెండు తీసుకుంటే మార్పు పక్కా!


ప్రకృతి మనకు అత్యంత శక్తివంతమైన ఔషధ గుణాలున్న ఆహార పదార్థాలను అందించింది. అందులో తేనె , వెల్లుల్లి అనేవి అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్నాయి. వీటిని రోజువారి వంటల్లో ఉపయోగిస్తాం. వీటిని కలిపి తింటే శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ఆయుర్వేదం , నేచరోపతి ప్రకారం, ఈ రెండు పదార్థాల శరీరాన్ని డిటాక్స్ చేయడంతో పాటు రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తాయి. రక్తంలో కొలెస్ట్రాల్ తగ్గుతుంది: తేనె - వెల్లుల్లి రెండు కూడా నేచరల్ యాంటీబయాటిక్స్. వెల్లుల్లిలో అలిసిన్ (%శాశ్రీశీఱఅ%) అనే రసాయనం ఉంటుంది, ఇది బ్యాక్టీరియా, వైరస్‌లను నాశనం చేయగలదు తేనెలో ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని ఇన్ఫెక్షన్ నుంచి కాపాడతాయి. నిత్యం ఖాళీ కడుపుతో తేనె-వెల్లుల్లి తీసుకుంటే రోగనిరోధక వ్యవస్థ మరింత బలపడుతుంది. వెల్లుల్లి రక్తాన్ని పలుచన చేయడంతో పాటు, హృదయ సంబంధిత వ్యాధుల ముప్పును తగ్గిస్తుంది. తేనె హెచ్చిన గుండె జబ్బులను నివారించేందుకు సహాయపడుతుంది. రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంతో పాటు, బీపీని కంట్రోల్ చేస్తుంది. నిత్యం తీసుకుంటే గుండె సంబంధిత సమస్యలు రాకుండా ఉండటానికి సహాయపడుతుంది. వృద్ధాప్యం ఆలస్యమయ్యేలా చేస్తుంది: వెల్లుల్లి పేగులలో ఉన్న హానికరమైన బ్యాక్టీరియాను నాశనం చేసి, మంచి బ్యాక్టీరియా పెరిగేలా చేస్తుంది. తేనె కూడా జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరిచి, గ్యాస్, అజీర్ణం, మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. పేగుల్లో గల హెలికోబాక్టర్ పైలోరి వంటి హానికరమైన బ్యాక్టీరియాను తగ్గించే శక్తి వెల్లుల్లికి ఉంది. తేనెలో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండటంతో ముడతలు తగ్గించి తొలుచూపులు, ముడతలు ఆలస్యంగా రావడానికి సహాయపడుతుంది. వెల్లుల్లి శరీర కణాల్లో జరిగే ఆక్సిడేటివ్ డ్యామేజీని తగ్గిస్తుంది. కొవ్వును కరిగిస్తుంది: వెల్లుల్లి కొవ్వు కణాల శక్తిని పెంచి, వాటిని వేగంగా కరిగించేలా చేస్తుంది. తేనెలో ఉండే నేచురల్ ఎంజైములు శరీరంలోని మెటబాలిజాన్ని పెంచి, కొవ్వును కరిగించడానికి సహాయపడతాయి. తేనె, వెల్లుల్లి కలిపిన మిశ్రమాన్ని గోరువెచ్చని నీటితో తీసుకుంటే బరువు త్వరగా తగ్గుతుంది. వెల్లుల్లిలోని సల్ఫర్ సమ్మేళనాలు శరీరంలోని హానికరమైన టాక్సిన్లను బయటకు పంపడానికి సహాయపడతాయి. లివర్ పనితీరును మెరుగుపరచే శక్తి తేనెకు ఉంది. రోజుకు ఒక వెల్లుల్లి రెబ్బను తేనెతో కలిపి తింటే, శరీరంలోని హానికరమైన రసాయనాలు త్వరగా బయటకు పోతాయి. చర్మ ఆరోగ్యం మెరుగుపరిచే గుణం: తేనె మాయిశ్చరైజర్ లా పని చేస్తుంది, చర్మాన్ని మృదువుగా, కాంతివంతంగా మారుస్తుంది. వెల్లుల్లి లోని యాంటీబ్యాక్టీరియల్ గుణాలు మొటిమలు, చర్మ సంబంధిత సమస్యలను తగ్గిస్తాయి. ఈ మిశ్రమాన్ని చర్మంపై ప్యాక్‌లా వేసుకుంటే కూడా మంచి ఫలితాలు కనిపిస్తాయి. తేనె ప్రాణాయామం, ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే గుణాన్ని కలిగి ఉంటుంది. వెల్లుల్లి గొంతు ఇన్ఫెక్షన్, దగ్గు, గుండెపోటు సమస్యలను తగ్గిస్తుంది. గోరువెచ్చని నీటితో తేనె, వెల్లుల్లి తీసుకుంటే ఆస్తమా, బ్రాంకైటిస్ వంటి సమస్యలు తగ్గుతాయి. %=వఱశీఎఎఅఅఎం ళీశీశ్రీఱ% "మహిళలకు వైట్ డిశ్చార్జ్ ఎందుకు అవుతుంది? ఇది ప్రమాదమా ?" డయాబెటిస్ నియంత్రణ: తేనె రక్తంలో చక్కెర స్థాయిని సమతుల్యం చేస్తుంది. వెల్లుల్లి ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రేరేపించి రక్తంలో షుగర్ లెవెల్స్‌ను నియంత్రించగలదు. అయితే, తక్కువ మోతాదులో మాత్రమే తీసుకోవడం మంచిది. వెల్లుల్లి మెదడుకు ఆక్సిజన్ సరఫరాను మెరుగుపరిచి, మతిమరుపును తగ్గించడానికి సహాయపడుతుంది. తేనె మెదడు నరాలను శక్తివంతం చేసి ఊహాశక్తి పెంచుతుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గించి మెదడును ప్రశాంతంగా ఉంచుతుంది. తీసుకునే విధానం: ఉదయం ఖాళీ కడుపుతో ఒక వెల్లుల్లి రెబ్బను బాగా ముద్ద చేసి, ఒక చెంచా తేనెతో కలిపి తినాలి. దీన్ని తీసుకున్న 30 నిమిషాల తర్వాత మాత్రమే అల్పాహారం చేయాలి. మంచి ఫలితాల కోసం కనీసం 30 రోజులు కొనసాగించాలి. అయితే, ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉంటే ముందుగా వైద్యుల సలహా తీసుకోవడం మంచిది.

# మార్కెట్

## క్వాలిటీ పవర్ ఐపిఓ ఓపెన్: షేరు ధర రూ.400 పైనే.. కొనేసేయండి బాస్..

హై వోల్టేజ్ ఎలక్ట్రిక్ డివైజెస్ అండ్ పవర్ సొల్యూషన్స్ సంబంధిత ఉత్పత్తులను తయారు చేసే క్వాలిటీ పవర్ ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంట్స్ ఐపీఓ ఈరోజు సబ్‌స్క్రిప్షన్ కోసం ప్రారంభమైంది, వచ్చే వారం ఫిబ్రవరి 18న మూసివేయబడుతుంది. ఈ రూ.858.70 కోట్ల ఐపీఓలో రూ.225 కోట్ల విలువైన కొత్త షేర్లు జారీ చేస్తుంది. అదనంగా ఇప్పటికే ఉన్న 1.49 కోట్ల షేర్లు కూడా అమ్మకానికి అందుబాటులో ఉంటాయి డబ్బు ఎక్కడ ఉపయోగిస్తుంది ? ఐపీఓ ద్వారా సేకరించిన డబ్బును వివిధ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తామని క్వాలిటీ పవర్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ భరణీధరన్ పాండియన్ తెలిపారు. కొంత డబ్బు మెర్జిక్ ఎలక్ట్రికల్ %ఆ% మెకానికల్ ఇంజినీర్స్ కంపెనీని కొనుగోలు చేయడానికి ఉపయోగించనుంది. కొంత మొత్తాన్ని కొత్త ప్లాంట్ అలాగే మెషినరీ కొనుగోలు చేయడానికి ఉపయోగిస్తారు. ఆ కంపెనీ మరికొన్ని కంపెనీలను కొనుగోలు చేసి కొత్త వర్క్ ప్రారంభించాలని కూడా యోచిస్తోందని, అయితే ఈ డబ్బును అందులో కూడా పెట్టుబడి పెట్టడం గమనార్హం. కంపెనీ షేరు ధరను రూ.401 నుండి రూ.425 వరకు నిర్ణయించింది. పెట్టుబడిదారులు కనీసం 26 షేర్లకు బిడ్ చేయవచ్చు. గ్రే మార్కెట్ ప్రీమియం ఎంత? ఈ క్రమంలో ఐపిఓ ప్రారంభానికి ముందు క్వాలిటీ పవర్ %GMP% గ్రే మార్కెట్ ప్రీమియం ఐపిఓ దాదాపు రూ. 14 కోట్ చేసింది. ఇది ఐపిఓ ధర కంటే 3.29% ఎక్కువ. ఈ ఐపిఓలో పెట్టుబడి పెట్టడం దీర్ఘకాలికంగా ప్రయోజనకరంగా ఉంటుందని విశ్లేషకులు అంటున్నారు. కంపెనీ గురించి క్వాలిటీ పవర్ ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంట్స్ 2001లో స్థాపించబడింది. ఈ కంపెనీ అధిక-వోల్టేజ్ విద్యుత్ ఉత్పత్తులు, విద్యుత్ నాణ్యత వ్యవస్థలను తయారు చేస్తుంది. దీనికి ప్రపంచవ్యాప్తంగా కస్టమర్లు ఉన్నారు. ప్రస్తుతం కంపెనీ ప్రపంచంలోని 100కి పైగా దేశాలకు ఎగుమతి చేస్తుందని పాండియన్ చెప్పారు. వీటిలో అమెరికా, చైనా వంటి దేశాలు కూడా ఉన్నాయి. నిజానికి ఈ కంపెనీ ప్రపంచవ్యాప్తంగా ఉన్న కస్టమర్లకు ఇంధన రంగంలో కీలకమైన పరికరాలు, సాంకేతికతను అందించే భారతీయ కంపెనీ. ఈ కంపెనీ విద్యుత్ గ్రిడ్ కనెక్టివిటీ అండ్ ఎనర్జీ ట్రాన్సిషన్ కోసం అధిక వోల్టేజ్ విద్యుత్ పరికరాలు ఇంకా పరిష్కారాలను అందిస్తుంది.

# రూ.లక్షకు చేరువైన తులం బంగారం..
## ఈసారికొత్త గరిష్ఠాలకు పసిడి, వెండి ధరలు..!



పుత్తడి ధర బెంబేలెత్తిస్తున్నది. రోజు రోజుకు పసిడి ధర సరికొత్త గరిష్ఠాలను తాకుతున్నది. ఈ క్రమంలోనే బుధవారం మరోసారి ఆల్‌టైమ్ గరిష్ఠానికి చేరి.. తులానికి రూ.లక్షకు చేరువైంది. అమెరికా-చైనా వాణిజ్య యుద్ధం రోజు రోజుకు ముదురుతున్నది. ప్రపంచవ్యాప్తంగా బంగారానికి డిమాండ్ పెరుగుతున్నది. ఈ క్రమంలో ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. బుధవారం దేశ రాజధాని ఢిల్లీలో 99.9 ప్యూరిటీ బంగారం ధర ఒకే రూ.1,650 పెరిగి తులానికి రూ.98,100 చేరింది. పుత్తడి ధర రూ.96,450 వద్ద ఉండేదని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ తెలిపింది. మరో వైపు 99.5 ప్యూరిటీ గోల్డ్ ధర సైతం రూ.1,650 పెరిగి తులానికి రూ.97,650కి పెరిగి గరిష్ఠానికి చేరుకుంది. అదే సమయంలో వెండి ధర సైతం రూ.1,900 పెరగడంతో కిలో రూ.99,400కి పెరిగింది. ప్రపంచ మార్కెట్లో స్పాట్ గోల్డ్ ఔన్స్‌కు రికార్డు స్థాయిలో 3,318 డాలర్లు చేరింది. ఆ తర్వాత స్వల్పంగా తగ్గి 3,299.99 డాలర్లకు పతనమైంది. అమెరికా, చైనా మధ్య సుంకాల యుద్ధం నడుస్తున్నది. ఈ క్రమంలో బంగారం ధర పెరుగుతోందని కొటక్ సెక్యూరిటీస్లో ఏవీపీ కమోడిటీ రీసెర్చ్ కైనత్ చైన్వాలా తెలిపారు. బుధవారం అమెరికా చైనా నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై సుంకాలను 254 శాతానికి పెంచింది. ఈ క్రమంలో మార్కెట్లపై మరింత ఒత్తిడి పడింది. అబాన్స్ ఫైనాన్షియల్ సర్వీసెస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ చింతన్ మెహతా మాట్లాడుతూ.. అమెరికా డాలర్ ఇండెక్స్ 100 మార్కు కంటే దిగువకు పడిపోవడంతో, మూడేళ్ల కనిష్ఠానికి చేరుకోవడంతో బంగారం ధరలు రికార్డు స్థాయిలో గరిష్ఠాలను తాకుతున్నాయన్నారు. వడ్డీ రేట్లు తగ్గింపు అంచనాలు పెరగడం, యూఎస్ ఫెడరల్ రిజర్వ్ చైర్మన్ జెరోమ్ పావెల్ ప్రసంగాన్ని పెట్టుబడిదారులు నిశితంగా గమనిస్తున్నారని.. ఈ క్రమంలో బంగారం ధర పెరుగుతోందని పేర్కొన్నారు. మరో వైపు ఆసియా మార్కెట్లో స్పాట్ సిల్వర్ దాదాపు 2శాతం పెరిగి 32.86 డాలర్లకు చేరుకుంది.

## లాభాల్లో ముగిసిన మార్కెట్లు.. 309 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్..!

దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిశాయి. పొద్దంతా ఒడిదుడుకులను ఎదుర్కొన్న సూచీలు.. చివరి సెషన్‌లో పుంజుకోవడంతో లాభాల్లోకి వచ్చాయి. గ్లోబల్ మార్కెట్లో ప్రతికూల ప్రభావంతో దేశీయ మార్కెట్లు స్వల్ప లాభాల్లో మొదలయ్యాయి. బ్యాంకింగ్ స్టాక్స్ రాణించడంతో లాభాలను ఆర్జించాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే.. ఉదయం సెన్సెక్స్ 76,996.78 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 76,543.77 పాయింట్ల కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. ఒక దశలో 77,110.23 పాయింట్ల గరిష్ఠానికి పెరిగింది. చివరకు 309.40 లాభంతో 77,044.29 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 108.65 పాయింట్లు పెరిగి.. 23,437.20 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,561 షేర్లు లాభపడ్డాయి. 1,244 షేర్లు నష్టపోయాయి. ఇండస్‌ఇండ్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, ట్రెంట్, ఓఎన్‌జీసీ, ఏషియన్ పెయింట్స్ లాభపడ్డాయి. మారుతి సుజుకీ, హిందాల్కో, బజాజ్ ఫైనాన్స్, ఎల్అండ్‌టీ, టాటా మోటార్స్ నష్టపోయాయి. ఆటో, ఐటీ, ఫార్మా మినహా మిగతా అన్ని సూచీలు మీడియా, పీఎస్‌యు బ్యాంక్, ఆయిల్ అండ్ గ్యాస్ ఒకటి నుంచి రెండుశాతం పెరిగాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.5 శాతం పెరిగింది. స్మాల్ క్యాప్ ఇండెక్స్ దాదాపు ఒకశాతం వృద్ధిని నమోదు చేసింది.

# జగన్ హెలి కాప్టర్ వ్యవహారం

## పైలెట్, కో పైలట్ల విచారణ



అనంతపురం : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పర్యటనలో హెలికాప్టర్ వివాదంలో ఏపీ పోలీసులు చాలా సీరియస్‌గా ముందుకెళ్తున్నారు. జగన్.. పాపిరెడ్డిపల్లి పర్యటనలో జనం పెద్దఎత్తున దూసుకురావడంతో హెలికాప్టర్ దెబ్బతింది. దీంతో వీఐపీని అందులో తీసుకెళ్లలేమని పైలట్లు చెప్పారు. దీంతో జగన్ రోడ్డు మార్గాన బెంగళూరుకు వెళ్లారు. అయితే, ఇందులో నిజానిజాలెంత అనే దానిపై విచారణ చేపట్టారు. ఈ అంశంపై విచారణకు రావాలని పైలట్ అనిల్ కుమార్, కో పైలట్ శ్రేయస్ జైన్ కు నోటీసులు ఇచ్చారు. పోలీసుల నోటీసుల మేరకు బుధవారం చెన్నేకొత్తపల్లి పోలీసుల ఎదుట కోపైలట్ శ్రేయస్ జైన్ హాజరయ్యారు. కో పైలట్ ని డీఎస్పీ , సీఐలు సుదీర్ఘంగా విచారించారు. సుమారు 3 గంటల పాటు-.. 100 ప్రశ్నలు అడిగినట్టు తెలుస్తోంది. కుట్ర కోణం గురించి లోతుగా ఆరాతీశారు. టూవే బుకింగ్ చేసుకున్న సమయంలో హెలికాప్టర్ కు అర్థాంతరంగా ఎందుకు ఫ్లై చేశారన్న కోణంలో ప్రశ్నలు అడిగినట్టు- తెలుస్తోంది. అయితే మెయిన్ పైలట్ ను విచారణకు పిలిచే యోచనలో ఉన్నట్టు- సమాచారం. రేపు పైలట్ అనిల్ కుమార్ కు నోటీ-సులు ఇచ్చే అవకాశం కనిపిస్తోంది. పైలట్ అనిల్ కుమార్ తో పాటు థర్డ్ పార్టీ టికెటింగ్ ఏజెన్సీ చిప్పన్ ఏవియేషన్ కంపెనీ కి కూడా నోటీ-సులు ఇస్తారని పోలీసు వర్గాల ద్వారా తెలుస్తోంది. ప్రజల వల్ల హెలికాప్టర్ దెబ్బతిందా? లేకపోతే ఇక వేరే కారణమని ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు ఆరా తీసినట్టు- సమాచారం. చాపర్ అర్థాంతరంగా వెనక్కి వెళ్లడంపై కో పైలట్ చెప్పిన అంశాలను రికార్డ్ చేశారు. ఏ నిబంధన ప్రకారం అలా వెళ్లాల్సి వచ్చిందో వివరణ కోరారు. ఃఊర లిస్ట్ ప్రకారం వెళ్లినట్లు- పోలీసులకు సమాధానం ఇచ్చిన కో పైలట్.. ప్యాసింజర్ సైడ్ విండో క్రాక్ ఇవ్వడంపై కూడా వివరాలు తెలుసుకున్నారు. విచారణ మొత్తం వీడియో రికార్డింగ్ చేశారు. అయితే ఈ వ్యవహారం ఇంకా ఎంత దూరం వెళ్తుందన్నది చూడాలి.. మరోవైపు.. దీనిపై రాజకీయ ఆరోపణలు, విమర్శలు కొనసాగుతూనే ఉన్నాయి..

# పోర్న్‌సైట్లకు అశ్లీల వీడియోల సరఫరా

### అమ్మాయిలను ట్రాప్ చేసి వీడియోల చిత్రీకరణ
### గుంతకల్లు కేంద్రంగా ముగ్గురు వ్యాపారం
### గుట్టురట్టు చేసిన ఎస్‌వోటి పోలీసులు

గుంటూరు : అశ్లీల వెబ్‌సైట్లకు వీడియోలు సరఫరా చేస్తున్న ముఠాను అరెస్ట్ చేసినట్లు- 'ఈగల్' చీఫ్ ఆకే రవికృష్ణ తెలిపారు. ముగ్గురు నిందితులను గుంటూరులో పోలీసులు మీడియా ముందు ప్రవేశపెట్టారు. అశ్లీల వెబ్‌సైట్లకు నిందితులు వీడియోలను అందిస్తున్నారు. క్రిప్టో కరెన్సీ ద్వారా చెల్లింపులు చేస్తున్నారు. గుంతకల్లుకు చెందిన లూయిస్ కాల్ సెంటర్ నడుపుతూ అక్కడ పనిచేస్తున్న వారితో బలవంతంగా అశ్లీల వీడియోలు చిత్రీకరిస్తున్నాడు. వాటిని నిషేధిత వెబ్‌సైట్లకు విక్రయిస్తున్నాడు. సైప్రస్ దేశానికి చెందిన సైట్ నిర్వాహకులు ఆన్‌లైన్ చెల్లింపులు చేస్తున్నారు. లూయిస్‌తో పాటు- శ్రీకాకుళానికి చెందిన గణేశ్, జ్యోత్స్నలను అరెస్ట్ చేశాంఅని రవికృష్ణ తెలిపారు. అమ్మాయిలను ట్రాప్ చేసి ముగ్గులోకి దింపేవారు... అమ్మాయిల న్యూడ్ వీడియోలను బ్యాన్ చేసిన పోర్న్ వెబ్ సైట్లకు అమ్ముకుంటూ లక్షలకు లక్షలు సంపాదించేవారు... ఇలాంటి ఓ దుర్మార్గపు గ్యాంగ్ ఆట కట్టించారు సైబర్ సెక్యూరిటీ పోలీసులు. పల్లె గణేష్, తులగపు జ్యోత్నది శ్రీకాకుళం జిల్లా పాతపట్నం. ఉద్యోగం కోసం బెగళూరు వెళ్లారు. వీరికి అనంతపురం జిల్లా గుంతకల్లుకు చెందిన లూయిస్ తో పరిచయం ఏర్పడింది. లూయిస్ గుంతకల్లులో కాల్ సెంటర్ నిర్వహిస్తున్నాడు. ముగ్గురూ కలిసి ఈజీగా డబ్బు సంపాదించడంపై దృష్టిపెట్టారు. పోర్న్ వెబ్ సైట్లకు అమ్మాయిల వీడియోలు అమ్మితే భారీగా డబ్బులు వస్తాయని భావించారు. అంతే అప్పటినుంచి అమాయక అమ్మాయిలను ట్రాప్ చేయడం మొదలుపెట్టారు. కాల్ సెంటర్ కు వచ్చే అమ్మాయిలను మాయమాటలు చెప్పి ట్రాప్ చేసేవాడు. గణేష్, జ్యోత్నలు కూడా బెంగళూరులో అమ్మాయిలను ట్రాప్ చేసేవారు. వీళ్లు ఒక స్టూడియో సెటప్ కూడా ఏర్పాటు చేసుకున్నారు. తమ ట్రాప్ లో పడిన అమ్మాయిలతో న్యూడ్ వీడియోలు తీసేవారు. సైప్రస్ కు చెందిన ఎక్స్ యాంపస్టర్ అనే పోర్న్ వెబ్ సైట్ తో లింక్ పెట్టుకున్నారు. ఈ పోర్న్ సైట్ ఇండియాలో బ్యాన్ చేశారు. అయితే వీరు మాత్రం యూఆర్ఎల్ లింక్ ద్వారా పోర్న్ వెబ్ సైట్ లోకి అమ్మాయిల న్యూడ్ వీడియోలను పంపించేవారు. ఈ వెబ్ సైట్ లో లైవ్ వీడియోలను కూడా పెట్టేవారు. ఇలా అమ్మాయిల న్యూడ్ వీడియోలు, లైవ్ లో న్యూడ్ వీడియోలు పెట్టడం ద్వారా భారీగా సంపాదించేవారు. అయితే సైబర్ సెక్యూరిటీ- పోలీసులకు వచ్చిన సమాచారంతో అలర్ట్ అయ్యారు. ఈ వ్యవహారంపై దర్యాప్తు ప్రారంభించారు. పోలీసుల దర్యాప్తులో భయంకరమైన నిజాలు బయటపడ్డాయి. డబ్బులకోసం అమ్మాయిలను ట్రాప్ చేస్తున్నారని, వారి న్యూడ్ వీడియోలను లైవ్ లో పెట్టేందుకు ఏకంగా స్టూడియో ఏర్పాటు చేశారని దర్యాప్తులో తేలింది. ఇప్పటికే ఎక్స్ యాంపస్టర్ పోర్న్ వెబ్ సైట్‌లో అనేక వీడియోలు, అమ్మాయిలతో లైవ్ లు కూడా ఇచ్చినట్లు- పోలీసులు చెబుతున్నారు. అమ్మాయిల అశ్లీల వీడియోలు పెట్టడం ద్వారా నిందితులు గణేష్, జ్యోత్న, లూయిస్ లు లక్షల్లో సంపాదించారని పోలీసుల విచారణలో తేలింది. గణేష్, జ్యోత్నలు 16 లక్షలు, లూయిస్ 11 లక్షలు పోర్న్ వీడియోలు సంపాదించినట్లు సైబర్ సెక్యూరిటీ- పోలీసులు గుర్తించారు. ఈ డర్టీ గ్యాంగ్ ఎంతమంది అమ్మాయిలను ట్రాప్ చేసి న్యూడ్ వీడియోలను పోర్న్ వెబ్ సైట్లలో అప్ లోడ్ చేశారో గుర్తించే పనిలో పడ్డారు. సైబర్ మోసాలకు గురైనవారు వెంటనే 1930ను సంప్రదించాలని సూచిస్తున్నారు..

# ఎపి కృష్ణాజలాల దోపిడీ

### చేష్టలుడిగిన రాష్ట్ర ప్రభుత్వం
### మండిపడ్డ మాజీమంత్రి జగదీశ్ రెడ్డి

సూర్యాపేట : తెలంగాణ మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి కృష్ణా నదీ జలాల వ్యవహారంపై కీలక వ్యాఖ్యలు చేశారు. నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వ నిర్లక్ష్యం, చేతకానితనాన్ని తీవ్రంగా విమర్శించారు. గత రెండు నెలలుగా తమ పార్టీ చెబుతోన్న వాదనల్ని ఇప్పుడు కృష్ణా బోర్డు కూడా సమర్థించిందని తెలిపారు. అంతేకాకుండా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటి వరకు అక్రమంగా 65 టీ-ఎంసీల నీటిని తీసుకెళ్లిందని ఆరోపించారు. ఏపీ ప్రభుత్వం నీళ్లను అక్రమంగా తరలిస్తుందన్న విషయం మేము ఎప్పటి నుంచో చెబుతున్నాం. కానీ, ఇప్పుడే కృష్ణా బోర్డు చెప్పడంతో మా మాటకు న్యాయం జరిగినట్లయ్యిందని అన్నారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం ఏదో చంద్రబాబుతో లోపాయికీ ఒప్పందం చేసుకున్నట్లుగా అనుమానం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి పైరవీలు నమోదు చేయకుండా మౌనంగా ఉండటం వెనుక కారణం ఇదే కావచ్చని మండిపడ్డారు. ఈ పరిస్థితుల వల్ల రాష్ట్రంలోని ఐదు జిల్లాల్లో తీవ్ర నీటి ఎద్దడి తలెత్తే ప్రమాదముందని హెచ్చరించారు. కూడా ఇబ్బందులు వస్తాయని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి, మంత్రులు ఈ అంశంపై ఒక్క రివ్యూకూడా చేయకపోవడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. ప్రజలు మళ్లీ పాత రోజులకు, దరిద్రాలకు వస్తున్నాయని మండిపడ్డారు. ప్రజలు మరో ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని.. ఆయన ప్రజలను ఉద్యమానికి పిలుపునిచ్చారు. ఈ అంశంపై త్వరలోనే మాజీ సీఎం కేసీఆర్ కార్యచరణ ప్రకటిస్తారని, రాష్ట్ర ప్రభుత్వం జలవనరుల పరిరక్షణలో పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు.

## రైతుల ఉచ్చుకు చిక్కుకున్న చిరుత

మదనపల్లె : అన్నమయ్య జిల్లా మదనపల్లె మండలం పొన్నేటిపాళ్యం గ్రామం సమీపంలోని అడవిలో ఓ చిరుత ఉచ్చులో చిక్కుకుంది. రైతులు తమ పంట పొలాలను అడవి జంతువుల నుంచి కాపాడుకోవడానికి ఏర్పాటు చేసిన ఉచ్చులో ఈ చిరుత చిక్కుకొని గంటల తరబడి నరకయాతన అనుభవించింది. బుధవారం ఉదయం పొలాలకు వచ్చిన రైతులు చిరుతను కనుక్కొని ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో సమీప గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున గుమికూడారు. రాత్రి నుంచి ఉచ్చులో చిక్కుకున్న చిరుతను బయటకు తీసేందుకు ఫారెస్ట్ ప్రయత్నాలు చేసారు. ఎఫ్ ఆర్ వో జయ ప్రసాద్ రావు, సబ్ డి ఎఫ్ ఓ శ్రీనివాసులు, ఫారెస్ట్ ఆఫీసర్లు సుమిత, జయరాం, ఉమాదేవిలు సంఘటన స్థలానికి చేరుకున్నారు. తరవాత దానిని సురక్షితంగా అడవిలోకి వదిలారు.

# మార్క్ శంకర్‌పై అసభ్యకర పోస్టులు

### వ్యక్తిని అరెస్ట్ చేసిన పోలీసులు

గుంటూరు : డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్‌పై సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టి.. అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని అరెస్ట్ చేశామని గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ వెల్లడించారు. బుధవారం గుంటూరులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ.. మార్క్ శంకర్ లక్ష్యంగా పెట్టిన పోస్టలపై ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి.. దర్యాప్తు ప్రారంభించామన్నారు. అందులోభాగంగా దర్యాప్తు చేపట్టామని... దీంతో ఈ పోస్టులు పెట్టిన వ్యక్తి..కర్నూలు జిల్లాకు చెందిన పొట్టపాశం రఘు అలియాస్ పుష్పరాజ్‌గా గుర్తించామని చెప్పారు. అనంతరం అతడిని అరెస్ట్ చేసినట్లు- తెలిపారు. అల్లు అర్జున్, పవన్ కల్యాణ్ మధ్య జరిగిన సోషల్ మీడియా వార్‌లో భాగంగా అతడు ఈ పోస్ట్ చేశారని పేర్కొన్నారు. అల్లు అర్జున్‌కు మద్దతుగా మెగా కుటు-ంబంపై రఘు అలియాస్ పుష్పరాజ్ ద్వేషం పెంచుకున్నాడని తెలిపారు. గతంలో మహిళలపై సైతం ఇతడు అసభ్యకరమైన పోస్టింగ్స్ పెట్టాడని గుర్తు చేశారు. సింగపూర్‌లోని ఓ పాఠశాలలో అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్‌కు గాయాలయ్యాయి. ఈ ప్రమాదంపై సమాచారం తెలియగానే.. పవన్ కల్యాణ్‌తోపాటు- ఆయన సోదరుడు చిరంజీవి దంపతులు సింగపూర్ వెళ్లారు. అక్కడి ఆసుపత్రిలో చికిత్స పొందిన మార్క్ శంకర్ ఆరోగ్యం ప్రస్తుతం కుదుట పడినట్లు- తెలుస్తోంది. మరోవైపు కుమారుడు ప్రాణాలతో సురక్షితంగా బయటపడడంతో.. మార్క్ శంకర్ తల్లి అన్నా.. తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి తలనీలాలు సమర్పించుకొన్నారు. అలాగే వెంగమాంబ సన్నిధిలో ఒక పూట భోజనానికి విరాళం సైతం అందజేశారు. అలాంటి వేళ.. మార్క్ శంకర్ గాయపడ డంతో.. అతడినే లక్ష్యంగా చేసుకొని సోషల్ మీడియాలో పోస్టులు వెల్లువెత్తాయి. దీంతో పోలీసులు రంగంలోకి దిగి.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆ క్రమంలో నిందితుడిని అరెస్ట్ చేశారు

# కాకానికి వరుస షాక్

### ప్రధాన అనుచరులు టిడిపిలో చేరిక

నెల్లూరు : ఉమ్మడి నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గంలో వైసీపీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. మాజీమంత్రి కాకాణికి వరుసగా షాక్ మీద షాక్‌లు తగులుతున్నాయి. ఆయన కేసుల్లో ఇరుక్కుని పరారీలో ఉండడంతో ఆయన అనుచరులు టిడిపిలో చేరుతున్నారు. ఈ నియోజకవర్గంలో మొత్తానికి మొత్తంగా ఖాళీ అవుతోంది. ఈ నియోజకవర్గం నుంచి గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచిన కాకాణి గోవర్ధన్ రెడ్డి.. దగ్గర దగ్గర నెలరోజులుగా పరారీలో ఉన్నారు. అతడి కోసం జిల్లా పోలీసులు గాలిస్తున్నారు. ఆ క్రమంలో హైదరాబాద్,బెంగళురు, చెన్నై తదితర ప్రాంతాల్లో మాజీ మంత్రి కాకాణి కోసం జల్లెడ పడుతున్నారు. అందులోభాగంగా అతడి బంధువులు, స్నేహితుల నివాసాలపై నిఘాను సైతం పెంచారు. ఇక అతడు దేశం విడిచి వెళ్లకొండ లూక్ అవుట్ నోటీసులు కూడా జారీ చేశారు.దీంతో కుటు-ంబ సభ్యులతో ఫోనులో కూడా అందుబాటు-లో లేకుండా కాకాణి తప్పించుకొని తిరుగుతూన్నార. ఈ నేపథ్యంలో సర్వేపల్లి నియోజకవర్గంలో మాజీ మంత్రి కాకాణిపై వైసీపీ లీడర్ నుంచి కేడర్ వరకు ప్రతి ఒక్కరిలో నమ్మకం సన్నగల్లితొంది. దాంతో ఆ పార్టీకి చెందిన వారంతా వైసీపీకి గుడ్ బై చెప్పేసి.. టీడీపీలో చేరేందుకు క్యూ కడుతున్నారు. ఆ క్రమంలో వైసీపీ సీనియర్ నేత అక్కెం సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 40 కుటుంబాల వారు.. టీడీపీలో బుధవారం చేరారు. వారిలో ముఖ్య నేతలు.. పెదమల్లు శ్రీనివాసులు రెడ్డి,శేషారెడ్డి,రమణారెడ్డి, వెంకటేశ్వర్లు రెడ్డి, శేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు. వారిందరికి స్థానిక ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.. పార్టీ కండువాలు కప్పి సాధరంగా టీ-డీపీలోకి ఆహ్వానించారు. దీంతో కాకాణికి దెబ్బ మీద దెబ్బ తగులుతోందనే ఓ చర్చ అయితే సర్వేపల్లి నియోజకవర్గంలో సాగుతోంది. ఎందుకంటే.. ఇప్పటికే ఆయనపై కేసులు నమోదయ్యాయి. దీంతో పోలీసులు ప్రత్యేక బృందాలగా ఏర్పాడి.. కాకాణిని గాలిస్తున్నారు. మరోవైపు నియోజకవర్గంలోని కేడరంతా గంపగుత్తగా టీడీపీలో చేరిపోతోంది.

# తిరుమల తులాభారం కానుకల గోల్‌మాల్

### టిటిడి సభ్యుడు భాను ప్రకావ్ రెడ్డి ఆరోపణ

తిరుమల : గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో తిరుమల శ్రీవారి ఆలయంలో భారీ స్కాం జరిగిందని, కోట్లాది రూపాయల తులాభారం కానుకలను ఇంటి దొంగలు కాజేసారని టీటీడీ పాలకమండలి సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి ఆరోపించారు. ఈ వ్యవహారంపై నిగ్గు తేల్చాల్సి ఉందన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన ఇక్కడ మీడియాతో మీడియాతో మాట్లాడుతూ.. స్వామి వారికి మొక్కులు చెల్లింపులో భాగంగా భక్తులు వివిధ రూపంలో తులాభారం సమర్పిస్తారని, తులా భారం ద్వారా నిత్యం 10 లక్షల రూపాయలు.. కానుకలను భక్తులు సమర్పిస్తున్నారన్నారు. గత ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో కోట్లాది రూపాయల తులా భారం కానుకలను స్వాహా చేశారన్నారు. తులా భారంలో అక్రమాలు జరిగినట్లు విజిలేన్స్ నివేదిక ఇస్తే.. అధికారులు తాత్కాలిక ఉద్యోగులను తొలగించి మిన్నకుండిపోయారని భానుప్రకాష్ రెడ్డి విమర్శించారు. తులా భారంలో అక్రమాలపై విజిలేన్స్ విచారణకు డిమాండ్ చేస్తున్నామన్నారు. శ్రీవారి ఆలయం వద్ద డ్రోన్ ఎగరడం.. నిఘా వైఫల్యంగా భావిస్తున్నామన్నారు. భద్రతా సిబ్బంది కొరత వుందని.. సిబ్బందిని కూడా పెంచుతామని ఆయన తెలిపారు. త్వరలోనే యాంటీ డ్రోన్ టెక్నాలజీని తీసుకొస్తామని భానుప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. కాగా తిరుమల శ్రీవారి ఆలయ పరిసర ప్రాంతంలో మంగళవారం డ్రోన్ ఎగరడం కలకలం రేపింది. అత్యంత పవిత్రమైన, భద్రతాపరంగా కీలకమైన ఈ ప్రాంతంలో డ్రోన్ కెమెరాను అధికారులు గుర్తించారు. దీనికి సంబంధించి రాజస్థాన్‌కు చెందిన ఓ యూట్యూబర్‌ను తిరుమల విజిలెన్స్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. రాజస్థాన్‌కు చెందిన యూట్యూబర్ మంగళవారం దాదాపు పది నిమిషాల పాటు- శ్రీవారి ఆలయ పరిసర ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాను వినియోగించినట్లు- తెలిసింది. అంతకుముందు, ఉదయం నుంచే ఆ వ్యక్తి తిరుమలలోని వివిధ ప్రదేశాలలో వీడియోలు చిత్రీకరిస్తున్నట్లు విజిలెన్స్ సిబ్బంది గుర్తించారు. డ్రోన్ గగనతలంలో ఎగురుతున్న విషయాన్ని గమనించిన విజిలెన్స్ సిబ్బంది తక్షణమే స్పందించారు. ప్రస్తుతం యూట్యూబర్ ను విచారిస్తున్నామని, డ్రోన్ కెమెరా మెమరీ కార్డును స్వాధీనం చేసుకొని అందులోని దృశ్యాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని అధికారులు వెల్లడించారు.

# నగరంలో భారీగా డ్రగ్స్ పట్టివేత

హైదరాబాద్ : భాగ్యనగరాన్ని డ్రగ్స్ మహమ్మారి వదిలిపెట్టడం లేదు. పోలీసులు ఎన్ని కఠిన చర్యలు తీసుకున్నా డ్రగ్స్ సరఫరా కొత్తదారులు వెతుక్కుంటున్నారు. మత్తుపదార్థాలు సరఫరా చేస్తూ నమోదవుతున్న కేసులు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. తాజాగా మరోసారి డ్రగ్స్ పట్టుపడడం తీవ్ర కలకలం సృష్టించింది. డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఇద్దరిని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకున్నారు. నిందితుల నుంచి రూ.40 లక్షల విలువైన అరకేజీ ఓజి కుష్ డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. కేసుకు సంబంధించిన వివరాలను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ జాయింట్ కమిషనర్ ఖురేషి వెల్లడించారు. డ్రగ్స్ విక్రయిస్తున్న ప్రతీక్ బట్‌తోపాటు చంద్రపాలక జయసూర్య అనే మరో వ్యక్తిని అరెస్టు చేసినట్లు- ఖురేషి తెలిపారు. నిందితుడు ప్రతీక్ బట్ ఓ సంస్థలో సూపర్ వైజర్‌గా పని చేస్తూ మత్తుపదార్థాలు అమ్ముతున్నట్లు కమిషనర్ వెల్లడించారు. గ్రాము ఓజి కుష్ డ్రగ్‌ను రూ.3వేలకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. బుధవారం మధ్యాహ్నం జయసూర్యకు ప్రతీక్ డ్రగ్స్ అమ్ముతుండగా పట్టుకున్నట్లు చెప్పారు. ప్రతీక్ నుంచి 500 గ్రాముల ఓజి కుష్ స్వాధీనం చేసుకున్నామని, దాని విలువ రూ.40 లక్షలు ఉంటుందని వెల్లడించారు. పక్కా సమాచారం మేరకు వారిద్దరినీ అరెస్టు చేసినట్లు- చెప్పారు. నిందితుల నుంచి ఆరు గ్రాముల చరసి, ఆరు విదేశం మద్యం బాటిళ్లు, స్కోడా కారు, ఎలక్ట్రిక్రల్ వేయింగ్ మిషన్ స్వాధీనం చేసుకున్నట్లు- కమిషనర్ ఖురేషి వెల్లడించారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు సైతం ప్రతీక్ బట్ మత్తుపదార్థాలు విక్రయిస్తున్నట్టు- కమిషనర్ ఖురేషి తెలిపారు. ఓజి కుష్ అనేది గంజాయి కంటే 25 శాతం ఎక్కువ మత్తు ఇస్తుందని పేర్కొన్నారు. ఇది విదేశాల్లో ఎక్కువగా వినియోగిస్తుంటారని, గంజాయి లాగా దీన్ని పండించడానికి భూమి అవసరం లేదని చెప్పారు. భారతదేశంలో హిమాలయ పర్వతాల్లో ఓజి ఖుష్ పండించేందుకు అనుకూల వాతావరణం ఉంటుందని ఆయన చెప్పారు. ఈ డ్రగ్ నీళ్లలోనే ఎక్కువగా పండుతుందని వెల్లడించారు. పట్టుకున్న ఇద్దరు నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు జాయింట్ కమిషనర్ ఖురేషి తెలిపారు. వీరినుంచి అమెరికాలోని ఫ్లోరిడా, కాలిఫోర్నియాలో పండించే ఓజీ కుష్ అనే డ్రగ్స్‌తో పాటు విదేశీ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. స్కోడా కారు, గంజాయి, సింథటిక్ డ్రగ్స్, చరస్ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు- తెలిపారు.

# అమరావతిలో సచివాలయ నిర్మాణం

### టెండర్లను ఖరారు చేసిన సిఆర్‌డిఎ

అమరావతి : రాజధాని అమరావతి నిర్మాణంలో అత్యంత కీలకమైన సచివాలయ టవర్ల నిర్మాణానికి సీఆర్డీఏ టెండర్లను పిలిచింది. సచివాలయానికి 4 టవర్లు, హెచ్‌వోడీ కార్యాలయానికి ఒక టవర్ నిర్మాణానికి టెండర్లు పిలిచింది సీఆర్డీఏ. హెచ్‌వోడీ టవర్ నిర్మాణానికి రూ.1,126 కోట్లకు టెండర్లను ఆహ్వానించింది. అలాగే సచివాలయం 1, 2 టవర్ల కోసం రూ.1,897 కోట్లకు, సచివాలయం 3, 4 టవర్ల కోసం రూ.1,664 కోట్లతో టెండర్లను జారీ చేసింది. మొత్తం 5 టవర్లను రూ.4,668 కోట్ల వ్యయంతో చేపట్టాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. మే 1న సచివాలయ, హెచ్‌వోడీ టవర్లకు -టెక్నికల్ బిడ్లను సీఆర్డీఏ తెరువనుంది. సచివాలయంలో ఉండే హెచ్‌వోడీలకు సంబంధించి 45 అంతస్థులతో ఒక టవర్ నిర్మాణం, మిగతా టవర్లు 40 అంతస్థులతో నిర్మాణం జరుగనుంది. ఈ సచివాలయం టవర్లన్నీ కూడా డయాగ్రిడ్ స్ట్రక్చర్‌తో నిర్మించాలని సీఆర్డీఏ టెండర్ల షెడ్యూల్‌లో పేర్కొంది.రాజధాని నిర్మాణంలో సచివాలయ టవర్ల నిర్మాణమే అత్యంత కీలకమని చెప్పుకోవచ్చు. ఈ సచివాలయ టవర్ల నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు రెండున్నర సంవత్సరాల గడువు విధించారు. ఈ రెండున్నర సంవత్సరాల్లో వీటి నిర్మాణాలు పూర్తి చేయాలని అందులో పేర్కొన్నారు. ఇప్పటికే ప్రపంచ బ్యాంకుతో పాటు-, ఏడీబీ, హడ్కో, జర్మనీకి సంబంధించిన కేఎఫ్‌డబ్ల్యూ బ్యాంక్ రాజధాని అమరావతిలో పలు నిర్మాణాల కోసం రూ.31వేల కోట్లు- రుణాలుగా సమకూర్చాయి. ప్రపంచ బ్యాంకుకు సంబంధించి ఇప్పటికే రూ.480 కోట్లు- మొదటి విడత రుణం కూడా మంజూరు అయ్యింది. ఈ మొదటి విడత రుణంతోనే సచివాలయ టవర్ల నిర్మాణానికి సీఆర్డీఏ టెండర్లను పిలిచింది.

# సుప్రీం తదుపరి సిజెగా జస్టిజ్ బిఆర్ గవాయ్


### సిఫారసు చేసిన కొలీజియం

న్యూఢిల్లీ : భారత సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తి గా జస్టిస్ బీఆర్ గవాయ్ నియమితులయ్యారు. కొలీజియం సిఫారసుల మేరకు ప్రస్తుత భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ గవాయ్ పేరును ప్రతిపాదించారు. వచ్చే నెల 13న జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవీ కాలం ముగియనుండటంతో ఆయన స్థానంలో కొత్త ప్రధాన న్యాయమూర్తిని ప్రకటించారు. జస్టిస్ గవాయ్ మే 14న సీజేఐగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. కాగా డీవై చంద్రచూడ్ పదవీ విరమణతో ప్రస్తుత సీజేఐ సంజీవ్ ఖన్నా 2024 నవంబర్‌లో ప్రమాణస్వీకారం చేశారు. గవాయ్ పూర్తిపేరు భూషణ్ రామకృష్ణ గవాయ్. ఆయన 1960 నవంబర్ 24న అమ్రావతిలో జన్మించారు. 1985 మార్చి 16న బార్‌లో సభ్యుడిగా చేరారు.

# అడవుల తరహాలోనే గచ్చీబౌలి భూములు

### నివేదిక ఇచ్చిన కేంద్ర సాధికారిక కమిటీ

న్యూఢిల్లీ : తెలంగాణలో గచ్చిబౌలి భూముల విషయంలో పర్యావరణ పరిరక్షణకు అనుకూలంగా కేంద్ర సాధికారిక కమిటీ ఒక కీలక నివేదికను సమర్పించింది. ఈ నివేదికలో పలు సూచనలు, సిఫార్సులతో పాటు పర్యావరణం, అడవుల పరిరక్షణపై గాఢమైన దృష్టిని వెల్లడించింది. గచ్చిబౌలి భూముల్లో అటవీ లక్షణాలు ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారణ చేసిన సీఈసీ, తుది నివేదిక కోసం అటవీ సర్వే అనంతరం నాలుగు వారాల గడువు కోరింది. సీఈసీ నివేదిక ప్రకారం, హైకోర్టు ఆదేశాలు ఇచ్చేవరకు గచ్చిబౌలి భూములపై ఎలాంటి కొత్త నిర్మాణాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టరాదు. ఇది పర్యావరణానికి గల ప్రమాదాన్ని తక్షణమే నివారించేందుకు తీసుకున్న ప్రాథమిక చర్యగా పేర్కొనవచ్చు. అటవీ లక్షణాలు ఉన్న ప్రాంతాలను గుర్తించడంలో అటవీ శాఖ, పర్యావరణ నిపుణులు, ఐటీ-, రిమోట్ సెన్సింగ్ నిపుణులతో కూడిన కమిటీని పునఃఆయోజించాలంటూ సిఫార్సు చేసింది. అలాగే, గ్రామీణ,పట్టణ భూగతుల మధ్య స్పష్టత తీసుకురావాల్సిన అవసరాన్ని సూచించింది. తెలంగాణ స్టేట్ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ పర్యావరణ అంచనా నివేదికను ఉద్దేశపూర్వకంగా నివారించిందని సీఈసీ ఆరోపించింది. ఇది గచ్చిబౌలి భూముల అభివృద్ధిపై సరైన సమాచారం లేకుండా నిర్ణయాలు తీసుకున్నట్లు- భావించవచ్చు. దీనిపై దావాలకు సంబంధించి పూర్తి స్థాయి ఆడిట్ అవసరం అని కమిటీ స్పష్టం చేసింది. గచ్చిబౌలిలో ఉన్న జంతువులు, పక్షులు, సరస్సులు వంటి పర్యావరణ అంశాలు పరిగణనలోకి తీసుకుని ఆ ప్రాంతాన్ని పర్యావరణ రక్షిత ప్రాంతంగా ప్రకటించాలంటూ సిఫార్సు చేసింది. అంతేకాకుండా, చెట్లు- తొలగించిన యంత్రాలను జప్తు చేసి, తప్పుదారి పట్టించే ప్రకటనలు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని సూచించింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల విషయంలో సరైన అంచనా లేకుండా అభివృద్ధి పనులు ప్రారంభించడం సరికాదని సీఈసీ పేర్కొంది. అందువల్ల, అభివృద్ధి కార్యక్రమాలను తాత్కాలికంగా నిలిపివేయాలని సూచించింది. భూమిపై హక్కు నిర్ణయించేవరకు టీ-జీఐఐసీ చేసే గుత్తేదారీ, లీజు, లావాదేవీలపై స్టే విధించాలని సిఫార్సు చేసిన సీఈసీ.. హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్, యూనివర్సిటీ-కి మురుగు కలుపుదల 12 నెలల్లో ఆపాలని సూచించింది. భూకబ్జా ఆరోపణల పై ప్రత్యేక విచారణ కమిటీ- నియమించాలని సీఈసీ కోరింది.




# హరిహరవీరమల్లు పవన్ యాక్షన్ సీన్స్

పవన్ కల్యాణ్ కథానాయకుడిగా రూపొందుతున్న చిత్రం 'హరి హర వీరమల్లు' క్రిష్, జ్యోతి కృష్ణ దర్శకత్వంలో పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచర్‌గా సిద్ధమవుతోంది. తాజాగా ఈ సినిమాపై జ్యోతికృష్ణ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. ఇందులో ఒక యాక్షన్ సీక్వెన్స్‌ను రూపొందించే బాధ్యత పవన్ కల్యాణ్ తీసుకున్నారు. ఈ సినిమాలో మొత్తం ఆరు యాక్షన్ సీక్వెన్స్‌లు ఉన్నాయి. 20 నిమిషాలపాటు- ఉండే ఒక దాన్ని పవన్ రూపొందించారు. ఇది ఎంతో ప్రత్యేకమైనది. ఈ సీక్వెన్స్‌లో 1100 మంది పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ స్టూడియోలో 61 రోజులు దీన్ని చిత్రీకరించాం. దీని కోసం ఆయన ఎంతో కష్టపడ్డారు. గ్రౌండ్ వర్క్ చేశారు. అంతర్జాతీయ స్టంట్ కొరియోగ్రాఫర్లతో చర్చించారు. సినిమా మొత్తంలో ఇదే హైలైట్ కానుందని తెలిపారు. ఇక ఈ సినిమా కోసం ఆయన ప్రత్యేకంగా గుర్రపు స్వారీలో శిక్షణ తీసుకున్నట్లు జ్యోతికృష్ణ తెలిపారు. ఇందులో పవన్ కల్యాణ్ సరసన నిధి అగర్వాల్ నటిస్తోన్న విషయం తెలిసిందే. ఆమె కూడా ఇటీ-వల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఈ సినిమాలోని ప్రతి అంశంలో పవన్ భాగమయ్యారని తెలిపారు. రెండు పార్ట్‌లుగా తెరకెక్కుతున్న ఈ చిత్రం తొలి భాగం 'హరి హర వీరమల్లు పార్ట్-1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో మే9న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# బంధం బలంగా ఉండాలంటే.. ఒంటరితనం రావద్దు

## రష్మిక హాట్ కామెంట్స్

ప్రజంట్ బాలీవుడ్, టాలీవుడ్, కోలీవుడ్ లో బాగా వినిపిస్తున్న పేరు రష్మిక మందన. సక్సెస్‌లతో దూసుకపోతున్న ఈ ముద్దుగుమ్మ క్షణం తీరిక లేకుంగా వరుస షూటింగ్‌లతో బిజీగా ఉంది. బాలీవుడ్‌లో క్రేజీ స్టార్‌గా మారిపోయిన రష్మిక.. ఆయుష్మాన్ ఖురానా తో 'థామా' అనే చిత్రంలో బిజీగా ఉంది. ఇది హారర్ మూవీ కావడంతో గత కొన్ని రోజుల నుంచి నైట్ షూట్ అంటూ తిరుగుతోంది. ఇక మూవీస్ విషయం కాస్త పక్కన పెడితే. రౌడి హీరో విజయ్, రష్మిక ఇద్దరు డేటింగ్‌లో ఉన్నారన్నే వార్తలు ఎప్పటి నుంచో వింటున్నాం. చాలా సార్లు వీరిద్దరు మేము జస్ట్ ఫ్రెండ్ అని చెప్పిన.. ఏ వెకేషన్‌లకు వెళ్లినా ఇద్దరు కలిసే వెళతారు. ఇద్దరూ ఒకే చోట ఉంటారు.. కానీ వేర్వేరు ఫొటోలను షేర్ చేస్తుంటారు. అయితే తాజాగా రష్మిక రిలేషన్ షిప్ గురించి ఓ పోస్ట్ పెట్టింది.. రష్మిక కెరీర్ పరంగా ఎంత బిజీగా ఉన్నప్పటికీ సోషల్ మీడియాలో మాత్రం చాలా యాక్టివ్ గా ఉంటుంది. ఎప్పటికప్పుడు ఆమెకు సంబంధించిన ప్రతి ఒక అప్ డేట్ అభిమానులతో పంచుకుంటూ ఉంటుంది. ఇందులో భాగంగా తాజాగా 'రిలేషన్ స్ట్రాంగ్‌గా ఉండాలంటే పాటించాల్సిన రూల్ ఏంటో తెలుసా? ఎప్పుడూ ఏ క్షణం అయినా సరే ఒంటరిగా బాధపడే రోజు రాకుండా చూసుకోవాలి.. కష్టసుఖాల్లో ఇద్దరూ ఒకరికి ఒకరు తోడుగా ఉంటూ.. ఎట్టి పరిస్థితుల్లోనూ చేయి విడవద్దు అనే రూల్ పెట్టుకుంటే చాలు' అని ఎక్కడో వచ్చిన ఓ పోస్ట్‌ను, తన ఇన్ స్టా స్టోరీలో షేర్ చేసింది. అంతే కాదు 'ఈ రూల్‌ని నేను కూడా నేను కూడా అంగీకరిస్తున్నా.. ఒప్పుకుంటున్నా' అని రష్మిక రాసుకొచ్చింది.






# డ్రగ్స్ అలవాటున్న వారితో నటించను

## మళయాల నటి విన్సీ సోనీ అలోషియస్

డ్రగ్స్ అలవాటున్న హీరోలతో ఇకముందు నటించకూడదని మళయాల నటి విన్సీ సోనీ అలోషియస్ నిర్ణయం తీసుకున్నారు. గతంలో తనకు ఎదురైన చేదు అనుభవాన్ని గుర్తుచేసుకున్న నటి విన్సీ ఈ విషయం చెప్పారు. ఒక సినిమా సెట్స్‌లో హీరో తనతో అసభ్యకరంగా ప్రవర్తించాడని తెలిపారు. అయితే అతడి పేరును మాత్రం విన్సీ వెల్లడించలేదు. సినిమా షూటింగ్ సమయంలో ఆ హీరో డ్రగ్స్ తీసుకున్నాడు. నాతో అనుచితంగా ప్రవర్తించాడు. ఆ షూటింగ్ జరిగినన్ని రోజులు ఎంతో ఇబ్బందిపడ్డా. తన ముందే దుస్తులు మార్చుకోమని ఇబ్బందిపెట్టాడు. అందరి ముందే ఇలాంటి మాటలు మాట్లాడేవాడు. నా జీవితంలో ఇది ఒక అసహ్యకరమైన సంఘటన. దీని తర్వాత ఇక డ్రగ్స్ అలవాటు ఉన్న నటులతో నటించకూడదని నిర్ణయించుకున్నాను. నేను తీసుకున్న ఈ నిర్ణయం వల్ల బహుశా భవిష్యత్తులో నాకు సినిమాల్లో ఎక్కువ అవకాశాలు రాకపోవచ్చు. కానీ, ఈ విషయాన్ని బహిరంగంగా చెబుతున్నాను. ఈ వ్యసనం ఉన్న వారితో నేను నటించను. నాతో అలా ప్రవర్తించిన నటుడి గురించి అందరికీ తెలుసు కానీ ఎవరూ స్పందించలేదు. డ్రగ్స్ తీసుకోవడం అతడి పూర్తి వ్యక్తిగత విషయం కావచ్చు.. కానీ, వృత్తిపరమైన వాతావరణంపై అది ప్రభావం చూపకూడదు. ఇది ఆమోదయోగ్యం కాదని విన్సీ అన్నారు. ప్రస్తుతం విన్సీ సోనీ ఆరోపణలు మలయాళ ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారాయి. ఇప్పటికే ఈ పరిశ్రమలో ఎంతోమంది మహిళలు కాస్టింగ్ కౌచ్, లైంగిక వేధింపులు ఎదుర్కొంటున్నారని జస్టిస్ హేమ కమిటీ- గతేడాది ఓ నివేదిక స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో నటి వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.




# ఏడాది చివరలో స్పిరిట్ సెట్స్‌లోకి ప్రభాస్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, అర్జున్ రెడ్డి, యానిమల్ చిత్రాల దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా కాంబోలో రాబోతున్న ప్రాజెక్ట్ 'స్పిరిట్' భారీ బడ్జెట్‌తో నిర్మించనుండగా.. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటుంది. అయితే ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి అప్‌డేట్స్ కోసం ప్రభాస్ అభిమానులంతా కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ మూవీకి సంబంధించి ఒక అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ఏడాది చివరిలో 'స్పిరిట్' సెట్స్ మీదకి వెళ్లనున్నట్లు టాక్ నడుస్తున్న విషయం తెలిసిందే. దీనికి సంబంధించి మరో అప్‌డేట్ వచ్చింది. ప్రభాస్ ప్రస్తుతం ఉన్న ప్రాజెక్ట్‌లను పూర్తి చేసిన తర్వాతే సందీప్ రెడ్డి స్పిరిట్‌లో జాయిన్ కాబోతున్నట్లు తెలుస్తుంది. స్పిరిట్ షూటింగ్ మొత్తం 120 రోజులకు పైగా జరగనుందని, అందులో 90 రోజులకు పైగా ప్రభాస్ పాల్గొననున్నారని సమాచారం. ఈ సినిమా కోసం ప్రభాస్ జిమ్‌లో తీవ్రంగా వర్కవుట్ చేస్తూ కొత్త లుక్‌ను సిద్ధం చేస్తున్నారట. ఇప్పటివరకూ చూడని ప్రత్యేకమైన లుక్‌లో ఆయన ఈ చిత్రంలో కనిపించనున్నట్లు- తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి తాజాగా అమెరికాలో జరిగిన ఓ కార్యక్రమంలో దర్శకుడు సందీప్ రెడ్డి వంగా మాట్లాడుతూ.. స్పిరిట్ సినిమా షూటింగ్‌ను మెక్సికోలో జరుపబోతున్నట్లు ప్రకటించాడు. ఇంతకంటే ఏం అప్‌డేట్ ఇవ్వలేమని తెలిపాడు. దీంతో ఈ సినిమాకు సంబంధించిన ఏ వార్త అయినా క్షణాల్లో వైరల్ అవుతోంది. తాజాగా దీనికి సంబంధించిన కొన్ని వార్తలు సోషల్ మీడియాలో షేర్ అవుతున్నాయి. ఈ షెడ్యూల్‌లో 90 రోజులకు పైగా ప్రభాస్ పాల్గొననున్నారని టాక్. తన లుక్ కోసం జిమ్‌లో వర్క్‌వుట్ చేయనున్నారట. ఇందులో ప్రభాస్ ఇప్పటివరకూ చూడని లుక్‌లో కనిపించనున్నట్లు- సమాచారం. తాజాగా యూఎస్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో సందీప్ వంగా మాట్లాడుతూ దీని షూటింగ్ అప్‌డేట్ పంచుకున్నారు. చిత్రీకరణ కోసం మెక్సికోలోని కొన్ని ప్రాంతాలు పరిశీలిస్తున్నట్లు- తెలిపారు. సందీప్ వంగాకు సంబంధించిన మరో వార్త కూడా నెట్టింట వైరల్‌గా మారింది. ఈ డైరెక్టర్ రామ్‌చరణ్‌తో ఓ సినిమా చేయనున్నట్లు- తెలుస్తోంది. రామ్ చరణ్ 'పెద్ది' పూర్తయిన తర్వాత ఈ సినిమా ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. దీనిపై అధికారిక ప్రకటన కోసం చరణ్ అభిమానులు ఎదురుచూస్తున్నారు.

# అరుంధతి,అమ్మోరు లాంటి సినిమా

## ఓదెల-2పై శర్వానంద్ ఆసక్తికర కామెంట్స్

'ఓదెల 2' టీ-జర్ చూడగానే 'అరుంధతి', 'అమ్మోరు' సినిమాలు చూసిన అనుభూతి కలిగింది. ఏదో మ్యాజిక్ జరగనుందనే నమ్మకం నాకుందని కథానాయకుడు శర్వానంద్ అన్నారు. ఆయన ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన 'ఓదెల 2' ప్రీరిలీజ్ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తమన్నా ప్రధాన పాత్రలో సంపత్ నంది సూపర్ విజన్‌లో రూపొందిన పాన్ ఇండియా చిత్రమిది. అశోక్ తేజ దర్శకత్వం వహించారు. హెబ్బా పటేల్, వశిష్ఠ ఎన్ సింహ తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈ నెల 17న విడుదల కానున్న నేపథ్యంలో ప్రీరిలీజ్ వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా శర్వానంద్ మాట్లాడుతూ.. 'సంపత్ నందితో ఏడాదిగా కలిసి ప్రయాణిస్తున్నా. ఆయనొక అడిక్షన్. తమన్నా ఆయనతో నాలుగు చిత్రాలు చేశారంటే మామూలు విషయం కాదు. నాకు ఆమెను హీరోయిన్ అని పిలవడం ఇష్టం లేదు. తనొక అద్భుతమైన ఆర్టిస్ట్. రెండు దశాబ్దాలుగా కథానాయికగా కొనసాగడం మామూలు విషయం కాదు. ఒక మాస్ సినిమా కోసం ప్రేక్షకులు ఎలా అయితే ఎదురు చూస్తారో.. 'ఓదెల 2' కోసం అంతే ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ చిత్ర ఓపెనింగ్స్ అదిరిపోతాయని నేను బలంగా నమ్ముతున్నా. టీజర్, -ట్రైలర్స్ నాకు బాగా నచ్చాయి. అందరూ కలిసి చాలా మంచి సినిమా చేశారు. ఈ వేసవికి ఇదే బ్లాక్‌బస్టర్ అవుతుందని నా నమ్మకం అన్నారు. ఈ సినిమా, శివశక్తి పాత్ర నా కెరీర్‌లో చాలా ప్రత్యేకం అని తమన్నా అన్నారు. ఈ చిత్రంలో భాగం కావడం అదృష్టంగా భావిస్తున్నా. తప్పకుండా ఇది అందరికీ నచ్చుతుంది. మీ స్పందన కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నా అంది.




Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com